


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 26 ఫిబ్రవరి 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 123

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం బ విదియ రా.9.26, ఉత్తర రా.2.58 వ్యర్థం ఉ.8.20 నుంచి 10.06 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం మ.12.30 నుంచి 1.23 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.41 వరకు

## సముద్ర గర్భాన ప్రధాని

# స్కూబా డైవింగ్


3 లో

● ద్వారకాను వీక్షించేందుకు ప్రధాని మోడీ సాహసం ● నీటి అడుగున పురాతన ద్వారకా వద్ద పూజలు ● పురాతన ఆధ్యాత్మిక నగరం సందర్శించిన ప్రధాని ● శ్రీకృష్ణుడు అందరినీ అనుగ్రహిస్తారు అని ఎక్స్‌లో పోస్టు

కొన్ని నెలల వ్యవధిలోనే అరేబియా సముద్రంలో ప్రధాని మోదీ మరోసారి డైవింగ్ చేశారు. ఆయన నేడు హిందువుల పురాతన ఆధ్యాత్మిక నగరమైన ద్వారకా వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ఇందుకోసం ఆయన స్కూబా డైవింగ్ ద్వారా సముద్రజలాల్లోకి వెళ్లారు. ఒకప్పుడు శ్రీకృాఎష్ణుడు ఈ నగరాన్ని పరిపాలించినట్లు హిందువులు బలంగా విశ్వసిస్తారు. బెట్ ద్వారకా ద్వీపం వద్ద ప్రధాని మోదీ స్కూబా డైవింగ్ చేశారు. ఇందుకు అవసరమైన పరికరాలను ధరించారు.

## అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో

# ట్రంప్ జోరు


6 లో

● ఇప్పటికే పలు రాష్ట్రాల ప్రైమరీల్లో గెలుపు ● తాజాగా దక్షిణ కరోలినాలోనూ విజయం ● సొంత రాష్ట్రంలోనూ నిక్కీ హేలీకి ఓటమి ● జో బైడెన్, ట్రంప్ మధ్య మరోసారి హోరాహోరీ తప్పదు

## మన్ కీ బాత్‌కు మూడు నెలల విరామం


6 లో

● త్వరలో సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లోకి రానుండటమే కారణం ● ఇంతకంటే గొప్ప విషయం ఉంటుందా? ● ప్రధాని మోదీ వెల్లడి

## ఉద్యోగులకు ఊరటనిచ్చేనా?


3 లో

● సర్కారు సంచలనం ● వివాదాస్పద జీవోపై ఫోకస్ ● రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం ● కెసిఆర్ సర్కారు నిర్ణయాలను తిరగతోడుతున్న ప్రభుత్వం

## రేవంత్ పాత బుద్ధులన్నీ బయటకు వస్తున్నాయి

● నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ● ముందే తెలిస్తే కాంగ్రెస్ పార్టీకి 30 సీట్లు కూడా వచ్చేవి కాదు ● హాజరైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


3 లో

# రైతుబంధుపై సీలింగ్

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. రైతుబంధు పథకం పైన పునఃసమీక్షించాలని ఇప్పటికే నిర్ణయించారు. సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చకచక అడుగులు వేస్తున్నారు. అనర్హులకు ఈ పథకం అమలవుతుందని..అర్హత ఉన్న రైతులకే వర్తించేలా అమలు చేయాలని నిర్ణ యించింది. ఇదే సమయంలో రైతుభరోసాకు సీలింగ్ పెట్టే ఆలోచన చేస్తోంది. ఎంత వరకు పరిమితం చేయాలనే దాని పైన కసరత్తు జరుగుతోంది. అధికారులు నివేదిక రూపకల్పనలో బిజీగా ఉన్నారు.


3 లో

● దుబారా తగ్గించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు ● సిద్ధమవుతున్న మార్గదర్శకాలు ● ఐదు లేదా పది ఎకరాలకే పరిమితం? ● పొలిటికల్ క్లియరెన్స్ రాగానే తుది నిర్ణయం

# ట్రోల్స్‌పై షర్మిల ఫిర్యాదు

● సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఏపీ కాంగ్రెస్ చీఫ్
● ఏపీ అధ్యక్షురాలుగా నియమవుతున్న తర్వాత అసత్య ప్రచారం
● చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులకు వినతి
● 8 మందిపై కేసు నమోదు


ఏపీ పీసీసీ అధ్యక్షు రాలు షర్మిల సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయిం చారు. సామాజిక మాధ్యమాల్లో తనపై దుష్ప్రచారం జరుగుతుందని ఫిర్యాదు చేశారు. తనను కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారని వాపో యారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీ సులను కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసు లకు ఫిర్యాదు చేశారు.


3 లో

## జగన్ అహంకారమే

# పతనానికి నాంది

● 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమే టీడీపీ - జనసేన పొత్తు ● విస్తృత కసరత్తు చేసి, ప్రజల ఆమోదం ఉన్నవారినే అభ్యర్థులుగా ఎంపిక చేశాం ● అహంకారంతో జగన్ చేసిన విధ్వంసమే అతని పతనానికి నాంది ● ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉంది కదా అని నేతలు ఉదాసీనంగా ఉండొద్దు ● చంద్రబాబు నాయుడు


2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## దేశంలోనే అతి పొడవైన

# తీగల వంతెన ప్రారంభం


6 లో

● ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ ● వీటి నిర్మాణానికి కేంద్రం రూ.6,300 కోట్లు ● ఈ వంతెనపై పలు చోట్ల సోలార్ ప్యానల్లు ఏర్పాటు

## నియోజకవర్గ అభివృద్ధికి

# అంతా కలిసి పనిచేద్దాం


2 లో

● నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో భారీ చేరికలు ● టిడిపిలో చేరిన 600 వైసీపీ కుటుంబాలు ● వైసీపీని వీడి టిడిపిలో చేరిన ముఖ్యనాయకులు, పంచాయతీ వార్డుసభ్యులు

రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ వైపు జనం చూస్తున్నారు. యువగళం సారధి నారా లోకేష్ పూరించిన శంఖారావంతో టిడిపికి స్వచ్ఛందంగా వైసీపీ నేతలు మద్దతు ప్రకటిస్తున్నారు.

## తెలంగాణలో అభివృద్ధి పనులకు

# నేడు మోడీ శంకుస్థాపన

● ఈ నెల 26న దేశవ్యాప్తంగా 500కు పైగా అమృత్ భారత్ స్టేషన్లు, ● 1,500 రైల్ పై ఓవర్లు/అండర్ పాస్‌లకు భూమిపూజ/జాతికి అంకితం చేయనున్న ప్రధాని మోడీ ● తెలంగాణలో రూ. 230 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు ● తెలంగాణకు ప్రాజెక్టుల మొత్తం విలువ దాదాపు రూ. 621 కోట్లు ● ప్రధానమంత్రి నరేంద్రమోడీకి, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపిన కిషన్ రెడ్డి


3 లో

2014 లో మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిననాటి నుంచి రైల్వేలలో దేశం ఘననీయమైన పురోగతి సాధిస్తూ వస్తోంది. కొత్త రైల్వేలైన్లతో పాటు, రద్దీ ఎక్కువగా ఉన్న మార్గాలలో డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ లైన్ల నిర్మాణం అత్యంత వేగంగా సాగుతోంది.


## గత ఆరేడు దశాబ్దాలతో పోల్చితే అభివృద్ధిలో దూసుకుపోతున్నాం

గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : మంగళగిరిలో నిర్మించిన ఆలిండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)ను ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం వర్చువల్ గా ప్రారంభించారు. ఈ ప్రతిష్ఠాత్మక వైద్య సంస్థను జాతికి అంకితం చేశారు. మంగళగిరి ఎయిమ్స్ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, భారతి ప్రవీణ్, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కూడా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 5 ఎయిమ్స్ ను ప్రధాని నరేంద్ర మోడీ ఏకకాలంలో ప్రారంభించారు. మంగళగిరి ఎయిమ్స్ తో పాటు రాజ్ కోట్ (గుజరాత్), భటిండా (పంజాబ్), రాయ్ బరేలీ (ఉత్తరప్రదేశ్), కల్యాణి (పశ్చిమ బెంగాల్) ఎయిమ్స్ లను కూడా మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 50 ఏళ్ల పాటు దేశంలో ఒకే ఒక ఎయిమ్స్ ఉండేదని, అది కూడా ఢిల్లీలో ఉండేదని అన్నారు. స్వాతంత్ర్యంవచ్చిన 7 దశాబ్దాలకు 7 ఎయిమ్స్ లకు ఆమోదం లభిస్తే, వాటిని కూడా పూర్తి చేయలేకపోయారని గత ప్రభుత్వాలపై మోడీ విమర్శలు చేశారు. ఇప్పుడు కేవలం 10 రోజుల్లోనే 7 కొత్త ఎయిమ్స్ ను ప్రారంభించడమో, లేదా శంకుస్థాపన చేయడమో జరిగిందని, దీన్నిబట్టి గత ఆరేడు దశాబ్దాలతో పోల్చితే ఇప్పుడు దేశాభివృద్ధి వేగం పుంజుకుందని వివరించారు. రూ.1618.23 కోట్లతో 183.11 ఎకరాల్లో 960 పడకలతో ఎయిమ్స్‌ఏని నిర్మించారు. ఇందులో 125 సీట్లతో కూడిన వైద్య కళాశాల ఉంది. విశాఖ పెదవాల్తేరు వద్ద స్టేట్ ఫుడ్ ల్యాబ్ క్యాంపస్లో రూ.4.76 కోట్లతో నిర్మించిన మైక్రోబయాలజీ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్తో పాటు రూ.2.07 కోట్ల విలువైన మరో 4 మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్లను ప్రధాని ప్రారంభించారు. అలాగే ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్లో భాగంగా రూ.230 కోట్ల విలువైన 9 క్రిటికల్ కేర్ బ్లాక్లకు కూడా ప్రధాని వర్చువల్గా శంకుస్థాపన చేశారు.




# జగన్ అహంకారమే పతనానికి నాంది

● 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమే టీడీపీ - జనసేన పొత్తు ● విస్తృత కసరత్తు చేసి, ప్రజల ఆమోదం ఉన్నవారినే అభ్యర్థులుగా ఎంపిక చేశాం ● ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉంది కదా అని నేతలు ఉదాసీనంగా ఉండొద్దు ● జగన్ కుట్రలు, కుతంతాలు చేస్తాడు...ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి ● టిక్కెట్ వచ్చేసిందని నేతలు ఈగోలకు పోవద్దు ● అసంతృప్తిగా ఉన్న కార్యకర్తల వద్దకు ఒకటికి పది సార్లు స్వయంగా వెళ్లండి ● టీడీపీ -జనసేన ఇప్పటి నుంచే సమన్వయం చేసుకుంటే 100 శాతం ఓట్ల బదిలీ ● టీడీపీ తొలి జాబితాలో సీట్లు పొందిన అభ్యర్థులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అధినేత చంద్రబాబు నాయుడు ● సీట్లు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపి దిశానిర్దేశం చేసిన చంద్రబాబు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రయోజనాలతో పాటు గెలుపే లక్ష్యంగా టీడీపీ అభ్యర్థుల ఎంపిక జరిగిందని, వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమే టీడీపీ జనసేన పొత్తులో పోటీ చేస్తున్నాయని స్పష్టం చేశారు. తొలి జాబితాలో సీట్లు పొందిన అభ్యర్థులతో చంద్రబాబు నాయుడు ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అభ్యర్థులుగా ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలిపి, పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నేతలతో చంద్రబాబు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ ఇంత ముందుగా అభ్యర్థుల ప్రకటన జరగలేదు. పార్టీ అభ్యర్థులకు సైతం ప్రజల మద్దతు, ఆమోదం ఉండాలి అని కొత్త విధానం ద్వారా అభ్యర్థులను ఎంపిక చేశాను. 1.3 కోట్ల మంది నుంచి అభిప్రాయాలు తీసుకున్నాను. సర్వేలు పరిశీలించి, సుదీర్ఘ కసరత్తు చేసి అభ్యర్థుల ఎంపిక చేశాను. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ లో కూడా ఎప్పుడూ ఇటువంటి ప్రయత్నం జరగలేదు. ఇక ఇప్పుడు ఒక్క సీటూ ఓడిపోవడానికి వీలు లేదు. ఈ ఎన్నికలు రాష్ట్రానికి, రాష్ట్ర భవిష్యత్ కు ఎంతో కీలకం. ఏ స్థాయిలో కూడా చిన్న తప్పు, పొరపాటు జరగకూడదు. వచ్చే 40 రోజులు అత్యంత కీలకం. నిత్యం ప్రజల్లో ఉండండి. ప్రజలకు భవిష్యత్ పై నమ్మకం, ధైర్యం కలిగేలా నాయకత్వం అందించండి అని చంద్రబాబు సూచించారు.

**జగన్ అహంకారమే అతని పతనానికి నాంది** : ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించాం.....ఇప్పుడు 99 చోట్ల ఉమ్మడి అభ్యర్థులనూ ప్రకటించాం. జగన్ అహంకారంతో చేసిన విధ్వంసం అతని పతనానికి నాంది కాబోతోంది. చరిత్రలో చూడని విధ్వంస పాలకుడైన జగన్ ను ఓడించేందుకు జనం సిద్ధంగా ఉన్నారు. ప్రజలతో ఓట్లు వేయించుకోవాల్సిన బాధ్యత మీపై ఉంది. జగన్ ఎన్నికలకు సిద్ధంగా లేడు....సిద్ధం అని సభలు పెడుతున్న జగన్ అభ్యర్థులను మాత్రం ప్రకటించలేకపోయాడు. సీట్లు ఇచ్చేశారు....ప్రజల్లోనూ ప్రభుత్వ వ్యతిరేకత ఉంది కదా అని ఏ ఒక్కరూ ఎన్నికలను సులభంగా తీసుకోవద్దు. ఎంత సీనియర్ నేత అయినా...నియోజకవర్గంలో ఎన్ని సానుకూల అంశాలు ఉన్నా చివరి నిముషం వరకు ప్రజల్లో ఉండి కష్టపడాలి. నియోజకవర్గంలో అసంతృప్తితో ఉన్న నాయకులు, కార్యకర్తలను మీరు కలువుకుని పోవాలి. ఎవరైనా అసంతృప్తితో ఉంటే ఒకటికి పది సార్లు స్వయంగా వెళ్లి మీరే కలవాలి....నేనే అభ్యర్థి కదా అని ఈగోతో వ్యవహరిస్తే కుదరదు. తటస్థులను కలవండి. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరించి అన్ని వర్గాల మద్దతు కోరండి అని చంద్రబాబు దిశా నిర్ధేశం చేశారు.

**జగన్ చేసే కుట్రలు, కుతంత్రాలు ఎదర్కోవడానికి సిద్ధంగా ఉండాలి** : జనసేన మన మిత్ర పక్షం. జనసేన నేతలను కలువుకుపోవాలి...గౌరవించాలి. అలాగే జనసేన వాళ్లు మీతో కలిసి ప్రయాణం చేయాలి. రెండు పార్టీల నేతలు సమన్వయంతో పనిచేస్తే 100 శాతం ఓట్ల బదిలీ జరుగుతుంది. 5 ఏళ్ల పాలనపై గ్రామాల్లో వైసీపీ నేతలు, కార్యకర్తలు కూడా అసంతృప్తితో ఉన్నారు. మంచి వారు పార్టీలోకి వస్తే ఆహ్వానించండి. జగన్ ఎన్నికల్లో గెలుపుకు తన పాలనను నమ్ముకోలేదు. దౌర్జన్యాలు, అక్రమాలు, దొంగ ఓట్లు, డబ్బును నమ్ముకున్నాడు. ప్రచార విభాగాన్ని బలోపేతం చేసుకోండి. ప్రతి అభ్యర్థి ఒక న్యాయవాదిని పెట్టుకోండి. మనం ఊహించని స్థాయిలో జగన్ కుట్రలు కుతంత్రాలు చేస్తాడు. అన్నింటికీ మీరు సిద్ధంగా ఉండాలని చంద్రబాబు అన్నారు. సీట్లు పొందిన నేతలకు ఆల్ ది బెస్ట్ చెప్పి వెంటనే ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం

● నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో భారీ చేరికలు
● టిడిపిలో చేరిన 600 వైసీపీ కుటుంబాలు
● వైసీపీని వీడి టిడిపిలో చేరిన ముఖ్యనాయకులు, పంచాయతీ వార్డుసభ్యులు



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ వైపు జనం చూస్తున్నారు. యువగళం సారధి నారా లోకేష్ పూరించిన శంఖారావంతో టిడిపికి స్వచ్ఛందంగా వైసీపీ నేతలు మద్దతు ప్రకటిస్తున్నారు. టిడిపిలో చేరేవారితో మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీ పూర్తిగా ఖాళీ అయ్యింది. ఉండవల్లి నివాసంలో ఆదివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో 600 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వైసీపీ ముఖ్యనేతలు, పంచాయతీ వార్డు సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్, వివిధ సంఘాల అధ్యక్షులు, సగర కుల పెద్దలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అరాచక వైకాపా సర్కారు పని అయిపోయిందని, టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందని, రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తుందని భరోసా ఇచ్చారు. మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అందరమూ కలిసికట్టుగా పనిచేద్దామని లోకేష్ పిలుపునిచ్చారు. మంగళగిరి పట్టణం 22వ వార్డుకి చెందిన వైసీపీ నేత, రాష్ట్ర సగర సంఘం కార్యదర్శి జూటూరు ఏడుకొండలు నేతృత్వంలో 21, 22వ వార్డులకి చెందిన బేతంపూడి గ్రామానికి చెందిన 75 కుటుంబాలు, జొన్నకూటి మల్లేశ్వరి ఆధ్వర్యంలో 25 కుటుంబాలు టిడిపిలో చేరాయి. తాడేపల్లి టౌన్ వైసీపీకి చెందిన నాయకులు దారా నాని, ఎనుబ్రి నరేష్ తోపాటు 14వ వార్డుకి చెందిన 50 కుటుంబాలు, వైకాపా నేత మేకా శ్రీధర్ రెడ్డి, ఉండవల్లి వైసీపీకి చెందిన మాజీ సర్పంచ్ మన్నెం సుజాత- మన్నెం కిశోర్ దంపతులతోపాటు వంద మంది కుటుంబాలకు పసువు కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. మంగళగిరి మండలం నీరుకొండ గ్రామానికి చెందిన వైసీపీ నేత తాడిబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు, ఆత్మకూరు గ్రామానికి చెందిన బుడగ జంగాల కులపెద్దలు ఒంటెద్దు రామచంద్రయ్య-ఒంటెద్దు ఆంజనేయులు సమక్షంలో 70 కుటుంబాలు, ఎర్రబాలెం గ్రామానికి చెందిన అభయాంజనేయస్వామి ఆలయ చైర్మన్ వైసీపీ ముఖ్యనేత పలగాని శివప్రసాద్ లు టిడిపి గూటికి చేరారు. దుగ్గిరాల మండలం చింతలపూడి వైసీపీకి చెందిన 2వవార్డు నర్రా శ్రీనివాసరావు, 7వ వార్డు యాదల సాయిలక్ష్మితోపాటు మొత్తంగా 600 కుటుంబాలకు పసువుకండువాలు కప్పి టిడిపిలోకి నారా లోకేష్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి మండల అధ్యక్షులు తోట పార్థసారథి, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు కేశంనేని అనిత, మంగళగిరి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా తక్షణ ఆరోగ్య సేవలు

● కర్నూలు సర్వజన ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్మించనున్న 50 బెడెడ్ క్రిటికల్ కేర్ బ్లాక్కు శంకుస్థాపన చేసిన ప్రధానమంత్రి
● పిఎం- ఏబిహెచ్ఐఎం ద్వారా 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు శంకుస్థాపన ● వర్చువల్గా శంకుస్థాపన పనులు ప్రారంభించిన ప్రధాని
● పాల్గొన్న కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత ● సాంబమూర్తి నగర్ ఫ్లైఓవర్ సమీపంలో 114 కోట్ల నిధులతో 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రి
● వర్చువల్ విధానంలో ప్రారంభించిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

కర్నూలు, సూర్య బ్యూరో ప్రతినిధి : కర్నూలు సర్వజన ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్మించనున్న 50 బెడెడ్ క్రిటికల్ కేర్ బ్లాక్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ లో భాగంగా దేశంలోని పలు ఎయిమ్స్ వైద్య కళాశాలను జాతికి అంకితం చేయడంతో పాటు వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో శంకుస్థాపనల్లో భాగంగా కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రూ.23.75 కోట్లతో నిర్మించనున్న 50 బెడెడ్ క్రిటికల్ కేర్ బ్లాక్ ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం గుజరాత్ రాష్ట్రం రాజ్ కోట్ నుండి వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారు. స్థానిక కర్నూలు వైద్య కళాశాలలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ లో భాగంగా కర్నూలు సర్వజన ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో రూ.23.75 కోట్లతో నిర్మించనున్న 50 బెడెడ్ క్రిటికల్ కేర్ బ్లాక్ ను గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారన్నారు. ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో వచ్చేవారికి తక్షణ ఆరోగ్య సేవలు అందజేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా రోగి వచ్చినప్పటి నుండి వారికి సంబంధించిన వైద్య పరీక్షలు అందజేయడానికి వివిధ రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యానికి పెద్దపీట వేశాయని, ప్రస్తుతం మన ప్రభుత్వ సర్వజన వైద్యశాల రాయలసీమలోనే మెరుగైన వైద్య చికిత్సలు అందించడంలో ముందంజలో ఉందన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటరంగారెడ్డి మాట్లాడుతూ గతంలో కరోనా సమయంలో అత్యవసర వార్డులు తక్కువగా ఉన్నందున రోగులు ఇబ్బందిపడిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మెరుగైన వైద్య సదుపాయం అందజేయడానికి గాను క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు కొరకు ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా రోగులకు పూర్తి స్థాయిలో సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం క్రిటికల్ కేర్ బ్లాక్ కు సంబంధించి ఫైలాన్ ను జిల్లా కలెక్టర్, పాణ్యం శాసనసభ్యులు కాటసాని



రాంభూపాల్ రెడ్డి, వైద్యాధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రామగిడ్డయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటరంగారెడ్డి, ఏపీఎంఎస్ఐడిసి ఎస్ఈ రమేష్ రెడ్డి, ఈఈ శివకుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక వసతులతో ఈఎస్ఐ ఆసుపత్రి



కాకినాడలో అత్యాధునిక వసతులతో ప్రారంభించిన ఈఎస్ఐ ఆసుపత్రి ఈ ప్రాంత కార్మికులు, వారి కుటుంబాలకు అత్యాధునిక వైద్య సేవలు అందించనుందని కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత తెలిపారు. ఆదివారం భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గుజరాత్ లోని రాజ్ కోట్ నుండి వర్చువల్ విధానంలో స్థానిక సాంబమూర్తినగర్ ఫ్లైఓవర్ సమీపంలో 114 కోట్ల నిధులతో నిర్మించిన 100 పడకల ఇఎస్ఐ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ వేడుకలకు కాకినాడ ఎంపి వంగా గీత, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కె.కాశీవిశ్వనాధరాజు, జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ అతిధులుగా హాజరై ప్రధానమంత్రి ప్రసంగ ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఎంపి వంగా గీత ప్రసంగిస్తూ పారిశ్రామిక, సేవా రంగాలలో శరవేగంగా విస్తరిస్తున్న కాకినాడ ప్రాంతంలో కార్మికులు గతంలో వైద్య సేవల కొరకు రాజమండ్రిలోని ఇఎస్ఐ ఆసుపత్రికి వెళ్లవలసి వచ్చేదని, ఇవుడు కాకినాడలోనే రాష్ట్రంలోనే అత్యాధునిక వసతులతో 100 పడకల అసుపత్రి పారంభం కావడంతో సుమారు 60 వేల మంది కార్మికులు, వారి కుటంబాల్లోని 2 లక్షల 50 వేల మంది సభ్యులకు చేరువలోనే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకినాడ ప్రాంత కార్మికులు, వారి కుటుంబాలకు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. ఆసుప్రతి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రధానమంత్రి, కార్మిక మంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇఎస్ఐ ఆసుపత్రితో పాటు కాకినాడ గ్రామీణంలో ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆసుపత్రి నిర్మాణం 80 పూర్తయి త్వరలోనే ప్రారంభం కానుందన్నారు. కాకినాడ జిజిహెచ్ లో ఆర్ఎంసి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో 30 కోట్ల నిధులతో తల్లిబిడ్డల సూపర్ స్పెషాలిటీ విభాగాన్ని త్వరలో నిర్మించనున్నామని ఎంపి తెలిపారు. 7.5 కోట్లతో ట్రౌమాకేర్ విభాగాన్ని, మరో 7.5 కోట్ల నిధులతో కాథ్ లాబ్ సదుపాయాలను జిజిహెచ్లో సమకూర్చడం జరిగిందన్నారు. కాకినాడలో ఈ ఆసుపత్రి మంజూరు చేసిన గౌరవ దేశ ప్రధాని, కేంద్ర మంత్రులకు, ఇందుకు నిరంతర కృషి చేసిన ఎంపీ వంగాగీతకు కాకినాడ జిల్లా కార్మికులకులందరి తరువున కాకినాడ లేబర్ యూనియన్ ప్రెసిడెంట్ ద్వారంపూడి వీరభద్రారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ ఇన్యూరెన్స్ కమీషనర్ రాజేష్ కుమార్ క్రైమ్, కాకినాడ ఇఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.యం.రాధిక, డిడి యం.పద్మప్రియ, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో క్రిటికల్ కేర్ సేవలకు నాంది



కడప రిమ్స్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జిజిహెచ్) లో రూ.23.75 కోట్ల కేంద్ర నిధులతో ఏర్పాటు చేసిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ (సీసీబీ) ఏర్పాటు కోసం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం వర్చువల్ విధానం ద్వారా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పిఎం -ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ మిషన్ పథకం అమలులో భాగంగా భారత ప్రభుత్వం దేశంలోని పలు జిల్లా స్థాయి ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం జరుగుతోంది. అందులో భాగంగానే మన దేశ వ్యాప్తంగా మన రాష్ట్రంలోని పలు ప్రధాన ఆస్పత్రులతో పాటు కడప రిమ్స్ జిజిహెచ్ లో కుడా రూ.23.75 కోట్ల నిధులతో క్రిటికల్ కేర్ బ్లాక్ (సీసీబీ) ఏర్పాటుకు రాజ్ కోట్ నుండి కేంద్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి మంత్రి మన్సుఖ్ మాండీయతో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ శిలాఫలకాన్ని వర్చువల్ విధానం ద్వారా ఆవిష్కరించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 47,775 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు అంతస్థులతో క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని నిర్మించనున్నారు. అందుకుగాను రూ. 16.63 కోట్లు భవన నిర్మాణ పనులకు గాను, రూ.7.12 కోట్లు సంబంధిత వైద్య పరికరాల కొనుగోలుకు ఖర్చు చేయనున్నారు. రిమ్స్ సెమినార్ హాలులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డా.రమాదేవి, ప్రిన్సిపల్ డా. వరలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ డా. శారద, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ చంద్ర మౌళీశ్వర్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.హిమదేవి, డా. సురేశ్వర్ రెడ్డి, జిల్లా టీకాలు అధికారి డా. ఉమామహేశ్వర కుమార్, వైద్యులు, మెడికల్ విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది హాజరవ్వగా జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల నుండి వైద్యులు, ఏఎన్ఎంలు ఆశాలు, తదితరులు ప్రధాని కార్యక్రమాన్ని లైవ్ ద్వారా వీక్షించారు.

## హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్

నేషనల్ హెల్త్ మిషన్ ప్రాజెక్ట్ లో భాగంగా హిందూపురం ప్రభుత్వాసుపత్రి నందు50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ 23.25 కోట్లతో నిర్మించనున్న బ్లాక్ ను ప్రధాని మోడీ వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఆదివారం ప్రధాని గుజరాత్ రాష్ట్రంలోని రాజకోట్ లో జరిగిన సమావేశం నుండి దేశ వ్యాప్తంగా హెల్త్ కేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ , శంకుస్థాపనలు చేయగా రాష్ట్రం లో 9 క్రిటికల్ కేర్ బ్లాక్ లను వర్చుల్ గా శంకుస్థాపన లు చేశారు. హిందూపురం గవర్నమెంట్ హాస్పిటల్ నందు23 కోట్ల నిధులతో 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన పనులకు నిధులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రధానమంత్రి సందేశం ప్రేక్షకులు వీక్షించారు. అనంతరం శంకుస్థాపన శిలాఫలకాన్ని జిల్లా కలెక్టర్, పుర ప్రముఖులు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలోని హిందూపురం జిల్లా ఆసుపత్రిలో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం మొత్తం రూ.22.25 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఈ భవన నిర్మాణం నాణ్యమైన పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాలని తెలిపారు. ఈ క్రిటికల్ కేర్ అందుబాటులోకి వస్తే వెంటిలేటర్ పై వైద్యం అందించవచ్చు. బ్రెయిన్ స్ట్రోక్ కు గురైన వారు, రోడ్డు ప్రమాదంలో బారిన పడిన వారికి మెరిగిన వైద్యం అందించవచ్చని తెలిపారు. త్వరలో క్రిటికల్ కేర్ భవన నిర్మాణం పనులు పూర్తిచేసి జిల్లా ప్రజలకు అంకితం చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్ భరత్, హిందూపురం మున్సిపల్ కమిషనర్, బిజెపి నాయకులు, డిఎంహెచ్వో ఎస్ వి కృష్ణారెడ్డి, డి సి హెచ్ ఓ జితేంద్ర నాయక్, ఆసుపత్రి సూపర్డెంట్ రోహిత్ కుమార్, ఆర్ ఎం ఓ రుక్మనమ్మ, నర్సింగ్ సూపర్డెంట్ ధనలక్ష్మి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు

### ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రవ్యాప్తంగా పకడ్బందీ ఏర్పాట్ల మధ్య గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షల నిర్వహణను కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ పర్యవేక్షించారు. గ్రూప్-2 పరీక్షకు 4,83,535 అభ్యర్థులు దరఖాస్తు చేయగా 4,63,517 మంది హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. పరీక్షలో ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదు. చిత్తూరు జిల్లాలో ఫేక్ అడ్మిట్ కార్డుతో పరీక్షకు హాజరైన ఒకరిని పట్టుకున్నారు. నకిలీ హాల్ టికెట్ తయారు చేసిన వ్యవహారంపై పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. ఏ ఉద్దేశంతో నకిలీ హాల్ టికెట్లతో పరీక్ష రాసేందుకు యత్నించారనే అంశంపై పోలీసులు విచారిస్తున్నారు. గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ఫలితాలు వీలైనంత త్వరలో విడుదల చేస్తామని ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ తెలిపారు. జూన్, జూలైలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. మార్చి 17న గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఇంటర్ పరీక్షల వల్ల గ్రూప్-1 పరీక్షకు సెంటర్లకు కొరత వచ్చే అవకాశం లేదన్నారు. గ్రూప్-1 పరీక్షను వాయిదా వదంతులు ఎవరూ నమ్మొద్దన్నారు. పరీక్షలు వాయిదా పడతాయనే వదంతులు నమ్మకుండా అభ్యర్థులు ప్రిపేర్ కావాలన్నారు.

**మార్చి 17న గ్రూప్-1 పరీక్ష** : ఏపీలో గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష ముగిసింది. 899 గ్రూప్-2 ఉద్యోగాలకు ఏపీపీఎస్సీ పరీక్ష నిర్వహించింది. పరీక్ష తీరును ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ పర్యవేక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా 4.63 లక్షల మంది ఈ పరీక్ష రాశారని ఆయన తెలిపారు. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని చెప్పారు. చిత్తూరు జిల్లాలో ఫేక్ అడ్మిట్ కార్డుతో వచ్చిన వ్యక్తిని పట్టుకున్నాం. నకిలీ హాల్టికెట్ తయారు చేసిన వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నాం. జూన్ లేదా జులైలో గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలు ఉంటాయి. మార్చి 17న గ్రూప్-1 పరీక్ష ఉంటుంది. వాయిదా వదంతులు నమ్మకుండా పరీక్షకు సిద్ధం కావాలని గౌతమ్ సవాంగ్ తెలిపారు.

# ఎన్నికలలో మా వ్యూహం మాకుంది



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : తెలుగుదేశం -జనసేన పార్టీల పొత్తులపై ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలలో మా వ్యూహం మాకుందని అన్నారు. బూత్ లెవల్ నుంచి పార్టీ బలోపేతం పని చేస్తున్నామని, పొత్తులకు సంబంధించి అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. కేంద్రం పెద్దల ఆదేశాల మేరకే మేము పోటీ చేసే స్థానాలు ఖరారవుతాయని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన అన్ని సీట్లు ఇంకా ప్రకటించ లేదని, బీజేపీ అధిష్టానం పొత్తు ఖరారు చేశాక పోటీ చేసే సీట్లపై ఆలోచన చేస్తామన్నారు. అప్పటి వరకు బీజేపీ175 ఎమ్మెల్యే, 25 ఎంపీ సీట్లలో పోటీ చేసేలా పని చేస్తుందని పురందేశ్వరి స్పష్టం చేశారు.

## బీసీ హక్కులను పరిరక్షించాలని బోండా ఉమ నిరసన దీక్ష

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : బీసీ హక్కులను పరిరక్షించాలని, నాగ వంశీ సాధికారిత కార్పొరేషన్కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం సీనియర్ నేత బోండా ఉమా మహేశ్వరరావు విజయవాడలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమని జగన్ ఒప్పుకున్నారని, కనీసం 30 సీట్లలో విజయం కోసం అడ్డదారులు తొక్కుతున్నారని విమర్శించారు. నియోజకవర్గాల ఇన్ ఛార్జిలు అంటూ నియమించారని, ఎమ్మెల్యేలను, మంత్రులను మరో నియోజకవర్గానికి బదిలీ చేశారని అన్నారు. ఇప్పుడు వైవి సుబ్బారెడ్డి ఇన్ఛార్జు ఎమ్మెల్యే అభ్యర్థులు కాదని అంటున్నారని, సీఎం జగన్కు ఓటమి భయం పట్టుకుందని ఈ బదిలీలే చెబుతున్నాయని బోండా ఉమ అన్నారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి వల్ల రాష్ట్రం అన్ని విధాలా నాశనం అయ్యిందన్నారు. బీసీ కార్పొరేషన్కు నిధులు లేవని, స్కాలర్ షిప్స్ లేవని, నిధులు మళ్లించి బీసీలను నయ వంచన చేసిన జగన్కు బుద్ధి చెప్పాలని పిలుపిచ్చారు. సీఎం నిజ స్వరూపం ప్రజలకు అర్థమైందన్నారు. ఎన్ని మాయలు చేసినా జగన్ మళ్లీ అధికారంలోకి రావడం కలేనన్నారు. చంద్రబాబు , పవన్కళ్యాణ్తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బోండా ఉమమహేశ్వరరావు అన్నారు.

# తెలంగాణలో17 స్థానాలు గెలుస్తాం



- అసదుద్దీన్‌ను కూడా ఓడిస్తాం: కిషన్ రెడ్డి
- మెదక్ జిల్లా తూప్రాన్‌లో విజయ సంకల్ప యాత్ర
- బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్ లేదన్న కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కుటుంబ పార్టీలేనని వెల్లడి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో 17 స్థానాలు గెలిచి నిరూపిస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా తూప్రాన్ లో ఆదివారం నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప యాత్రలో కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్ లేదని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవదని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కుటుంబ పార్టీలేనని వెల్లడించారు. లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో 17కి 17 స్థానాలు బీజేపీ గెలవడం ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

హైదరాబాదులో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీని కూడా ఓడిస్తామని అన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటు ఎన్నికల తర్వాత విదేశాలకు వెళ్లిపోతారని, కాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు ఓటేసినా, బీఆర్ఎస్ కు ఓటేసినా ఆ ఓటు వృాఎథా అయినట్టేనని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# రైతుబంధుపై సీలింగ్



- దుబారా తగ్గించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు
- సిద్ధమవుతున్న మార్గదర్శకాలు
- ఐదు లేదా పది ఎకరాలకే పరిమితం?
- పొలిటికల్ క్లియరెన్స్ రాగానే తుది నిర్ణయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తోంది. రైతుబంధు పథకం పైన పునఃసమీక్షించాలని ఇప్పటికే నిర్ణయించారు. సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చకచక అడుగులు వేస్తున్నారు. అనర్హులకు ఈ పథకం అమలవుతుందని..అర్హత ఉన్న రైతులకే వర్తించే లా అమలు చేయాలని నిర్ణయించింది. ఇదే సమయంలో రైతుభరోసాకు సీలింగ్ పెట్టే ఆలోచన చేస్తోంది. ఎంత వరకు పరిమితం చేయాలనే దాని పైన కసరత్తు జరుగుతోంది. అధికారులు నివేదిక రూపకల్పనలో బిజీగా ఉన్నారు. ప్రభుత్వం తీసుకొనే తుది నిర్ణయం కీలకంగా మారనుంది. రైతులకు పంట పెట్టుబడి కోసం ఆర్థిక సాయం అందించే రైతుభరోసా పథకానికి సీలింగ్ విధించే అవకాశం కనిపిస్తోంది. రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సెలబ్రిటీలకు రైతుభరోసా అందుతోందని..దీనిని నియంత్రించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. పథకంలో మార్పులకు సంబంధించి ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు ఢిల్లీలోని 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్'ను సంప్రదించారు. ఉపగ్రహ చిత్రాల ద్వారా సాగు, బీడు భూములను గుర్తించి.. ఆ వివరాల ఆధారంగా రైతు పెట్టుబడి సాయానికి పరిమితులు విధించనున్నారు.

దీనిపై మార్గదర్శకాలను రూపొందించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు.ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా వచ్చే వానాకాలం సీజన్ నుంచి కొత్త మార్గదర్శకాల ప్రకారం రైతుభరోసా అమలులోకి రానుంది. సీలింగ్ గురించి అసెంబ్లీలో చర్చ చేసిన తరువాతనే తుది నిర్ణయం ఉంటుందని ప్రభుత్వం చెబుతోంది. ఇటు ఈ సాయాన్ని ఐదెకరాలకా లేదా పదెకరాలకా.. ఎంతకు పరిమితం చేస్తే బాగుంటుందన్న దానిపై తర్జనభర్జన పడుతోంది. ఐదెకరాలకే పరిమితం చేస్తే బాగుంటుందని అధికారులు సూచిస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్ సర్కారు రైతుభరోసా కింద ఎకరాకు ఏటా రూ.15 వేలు ఇస్తామని ప్రకటించింది. ఈ లెక్కన 1.52 కోట్ల ఎకరాలకు సంబంధించి రూ.22,800 కోట్లు అవుతుంది. అలాకాకుండా ఐదెకరాలలోపు భూమి ఉన్న రైతులనే పరిగణనలోకి తీసుకుంటే, పెట్టుబడి సాయం అందుకుంటున్న రైతుల్లో వారు 62.34 లక్షల మంది ఉన్నారు. వీరికి మాత్రమే రైతుభరోసా పరిమితం చేయాలనుకుంటే.. రూ. 15వేల కోట్లు ఇస్తే సరిపోతుందని అంచనా.వీరికే అమలు చేయటం ద్వారా గత ప్రభుత్వం కన్నా రూ.5 వేలు ఎక్కువ ఇచ్చినట్టు ఉంటుందని.. అదే సమయంలో ఏటా ఇచ్చే మొత్తంలో పెద్దగా మార్పు ఉండదని అధికార వర్గాలు చెప్తున్నాయి. పైగా రూ. 7,800 కోట్లు ఆదా చేసుకోవచ్చని అంటున్నాయి.

సాగుభూములకే రైతుభరోసా ఇస్తామని కొత్త ప్రభుత్వం ప్రకటించింది. సాగుచేయని, సాగు;కు పనికిరాని కొండలు, గుట్టలకు, ఆఖరికి రోడ్లు ఉన్న స్థలాలకు కూడా రైతుబంధు ఇచ్చారని ప్రస్తుత ప్రభుత్వం చెప్తోంది. అధికారులు దీనిపై మార్గదర్శకాలను రూపొందించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా వచ్చే వానాకాలం సీజన్ నుంచి కొత్త మార్గదర్శకాల ప్రకారం రైతుభరోసా అమలులోకి రానుంది.

## సింగరేణిలో సోలార్ ప్లాంట్ ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కొత్తగూడెం- రామవరం లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఏర్పాటు చేసిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను డివ్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ప్రారంభించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు సాంబశివరావు, రాందాస్ నాయక్, కోరం కనకయ్య, మట్ట రాగమయి, పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్ ప్రియాంక అల, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎండీ బలరాం, భద్రాద్రి జెడ్పీ చైర్మన్ చంద్ర శేఖర్ రావు , ఐ ఎన్ టి యు సి నేత మరియు సింగరేణి కార్మిక నాయకులు జనక్ ప్రసాద్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా సీనియర్ జర్నలిస్ట్ కె. శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఆయన రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక గత ప్రభుత్వం నియమించిన నామినేటెడ్ పోస్టులను రద్దు చేసింది. మరోవైపు అధికారుల బదిలీలు సైతం కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం ఇటీవల మాట్లాడుతూ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవిని త్వరలోనే భర్తీ చేస్తామని చెప్పారు. దాని ప్రకారం గానే తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్గా కె.శ్రీనివాస్ రెడ్డిని నియమించింది ప్రభుత్వం. దాంతో ప్రెస్ అకాడమీ తదుపరి చైర్మన్ ఎవరు అనే చర్చకు తెరపడింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ కె. శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ అకాడమీ ఛైర్మన్గా సేవలు అందించారు. ఈ సీనియర్ జర్నలిస్ట్ ప్రస్తుతం ప్రజాపక్షం పత్రికకు ఎడిటర్గా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. చంద్రబాబు హయాంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్గా సేవలు అందించిన జర్నలిస్టు రేవంత్ రెడ్డి సర్కార్ మరోసారి బాధ్యతలు అప్పగించడం హాట్ టాపిక్ అవుతోంది.

# రేవంత్ పాత బుద్ధులన్నీ బయటకు వస్తున్నాయి

- నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం
- హాజరైన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రైతు రుణమాఫీపై ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డిలో రోషం పొడుచుకుని వస్తోందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇటుకలతో కొడితే, తాము రాళ్లతో కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రిలా మాట్లాడడంలేదని, అతడి పాత బుద్ధులన్నీ బయటకు వస్తున్నాయని విమర్శించారు. అసలు... రేవంత్ సీఎం అవుతాడని ముందే తెలిస్తే కాంగ్రెస్ పార్టీకి 30 సీట్లు కూడా వచ్చేవి కావని కేటీఆర్ వ్యంగ్యం ప్రదర్శించారు. అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ వాళ్లే ఊహించలేదని అన్నారు. ఇవాళ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు అడ్డగోలు హామీలు ఇచ్చింది కాంగ్రెస్ నాయకులు కాదా? అని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇప్పుడు ఏం చేయాలో కాంగ్రెస్ వారికే అర్థం కావడంలేదని, కుడితిలో పడ్డ ఎలుకల్లా కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు తమ కారు సర్వీసుకు మాత్రమే వెళ్లిందని, మళ్లీ తిరిగి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పథకాలు ఎగ్గొట్టే కార్యక్రమాలు మొదలు పెట్టిందని విమర్శించారు. గ్రామాల్లో కేసీఆర్‌పై ప్రేమ ఉన్నవారు లక్షల మంది ఉన్నారన్నారు. పదవులు రాలేదని నేతలకు ఉండొచ్చేమో గానీ.. కార్యకర్తలకు లేదని తెలిపారు. కార్యకర్తలను నేతలు ఏడాదిపాటు కాపాడుకుంటే.. మిగతా నాలుగేళ్లు కార్యకర్తలే నేతలను కాపాడతారని కేటీఆర్ తెలిపారు. పాలమూరు పథకానికి జాతీయ హోదా ఇస్తామని ప్రధాని మోదీ నమ్మబలికారని, అయితే పదేళ్లయినా హోదా ఇవ్వలేదన్నారు. కర్ణాటకలోని అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు మాత్రం జాతీయ హోదా ఇచ్చారని గుర్తు చేశారు. కృష్ణానదిపై ప్రాజెక్టులను కాంగ్రెస్.. కి అప్పగించిందన్నారు. ఈ ప్రాజెక్టలను కాంగ్రెస్ నేతలు.. ఢిల్లీ చేతిలో పెట్టారని తెలిపారు. ఎక్కడ కోల్పోతే అక్కడే సాధించుకోవాలంటూ పిలువునిచ్చారు. అలాగే అచ్చంపేటలో పూర్వ వైభవం సాధించుకోవాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో 14 ఏళ్లు ఉద్యమం చేశామని.. 24 ఏళ్ల పాటు కారు 100 కి.మీ. వేగంతో జోరుగా వెళ్లిందని, ప్రస్తుతం సర్వీసుకు మాత్రమే వెళ్లిందని, మళ్లీ తిరిగి వస్తుందంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారుతమ కారు సర్వీసుకు మాత్రమే వెళ్లిందని, మళ్లీ తిరిగి వస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అచ్చంపేటలో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎంపీ నియోజకవర్గ సన్నాహక భేటీలో పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పథకాలు ఎగ్గొట్టే కార్యక్రమాలు మొదలుపెట్టిందని విమర్శించారు. గ్రామాల్లో కేసీఆర్‌పై ప్రేమ ఉన్నవారు లక్షల మంది ఉన్నారన్నారు. పదవులు రాలేదని నేతలకు ఉండొచ్చేమో గానీ.. కార్యకర్తలకు లేదని తెలిపారు.

## ఎమ్మెల్సీ కవిత పర్యటన

- ముంగండలో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ట
- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఆంధ్ర ప్రదేశ్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పీ గన్నవరం మండలం ముంగండ గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ వునః ప్రతిష్ట కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఆదివారం నాడు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, రెండు రాష్ట్రాలు అభివృాఎద్ధిలో అగ్రగామిగా నిలవాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ముత్యాలమ్మ అమ్మవారి వునఃప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం అదృాఎష్టంగా భావిస్తున్నానని తెలిపారు. 400 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన అమ్మవారి ఆలయాన్ని దర్శించుకోవడం పూర్వజన్మసుకృాఎతమని అనుకుంటున్నానన్నారు. తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండి ప్రగతి పథంలో ముందుకు సాగే విధంగా అమ్మవారి ఆశిస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి దయతో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు బాగుండాలని ప్రార్థించానని చెప్పారు.

# ఉద్యోగులకు ఊరటనిచ్చేనా?

- సర్కారు సంచలనం
- వివాదాస్పద జీవోపై ఫోకస్
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం
- కెసిఆర్ సర్కారు నిర్ణయాలను తిరగతోడుతున్న ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. జీవో 317 పై తలెత్తినటువంటి ఉద్యోగుల అభ్యంతరాలు, వివాదాలన్నింటిని కూడా అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫార్సులు చేసేందుకు ఓ క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పడింది. ఇందులో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చైర్మన్ గా, మంత్రులు దుద్దిల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ కమిటీల సభ్యులుగా ఓ సబ్ కమిటీ ఏర్పాటు అయింది. తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. జీవో నెంబర్ 317 సమస్యలను పరిష్కరించి, సిఫార్సులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది . ఈ కమిటీలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ చైర్మన్గా ఉండగా, ఐటీ శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉన్నారు. రాష్ట్ర జీఏడి ప్రధాన కార్యదర్శి గా వ్యవహరిస్తారు. ఈ కమిటీ జీవో 317 సంబంధించిన అన్ని అంశాలను అన్ని కోణాల్లో పరిశీలించి ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఇంతకీ 317 అంటే..? 2021లో కేసీఆర్ ప్రభుత్వం 317 ను తీసుకవచ్చింది. ఈ జీవో ప్రకారం .. ఉమ్మడి 10 జిల్లాల్లో ఉన్నటువంటి ఉద్యోగాలను.. నూతనంగా ఏర్పాటు చేసిన 33 జిల్లాలకు అనుగుణంగా విభజించింది. ఇలా చేయడం వల్ల పలు శాఖలోని ఉద్యోగులు బదిలీ కావాల్సి వచ్చింది. ఈ జీవో అమలుతో తమకు తీవ్ర అన్యాయం జరిగిందనీ చాలా మంది ఉద్యోగులు వ్యక్తం చేస్తున్నారు.


సమస్యాత్మక 37 జీవోను సమీక్షించి, తమ ఇబ్బందులను పరిష్కరించాలని బాధ్యత ఉద్యోగులకు కోరుతున్నారు. తాము తమ కుటుంబాలకు దూరం అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు అనేకమంది ఉద్యోగులను అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో కూడా ఈ అంశాన్ని చేర్చింది. జీవో 370ను సమీక్షించి బాధిత ఉద్యోగులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చింది. ఆ మేనిఫెస్టోలో హామీ ఇవ్వడంతో పాటు ప్రచారంలో కూడా పలు సందర్భాల్లో ఈ విషయాన్ని ప్రస్తవించింది. ఈ నేపథ్యంలో రేవంత్ ప్రభుత్వం దీనిపైన ముందుగా క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. సమస్య కారణమేంటి? సమస్య ఎందుకు తలెత్తింది? దాన్ని ఏ విధంగా పరిష్కరించవచ్చు? ఉద్యోగులను మార్చాల్సి వస్తే.. ఏ విధంగా చేయాలి? ఇవన్నీ కూడా అధ్యయనం చేసి కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అందిస్తుంది. ఈ సమస్యపై వీలైనంత త్వరగా నివేదిక ఇస్తే.. ఆ సమస్యను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి కూడా ఇప్పటికే అధికారులతో కూడా చెప్పినట్టుగా తెలుస్తుంది. కాబట్టి.. క్యాబినెట్ సబ్ కమిటీ జీవో 317 పై అధ్యయనం చేసి నివేదిక ఇస్తే.. అతి త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## మోడీ హామీ నినాదం నియంతృత్వం వైపు
### ప్రధానిపై ఖర్గే స్ట్రాంగ్ కామెంట్స్



బీజేపీ ఇచ్చిన మోదీ గ్యారెంటీ హామీపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు. ఇది దేశాన్ని నియంతృాఎత్వం వైపు ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. కర్ణాటక సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహించిన రాజ్యాంగం, జాతీయ ఐక్యత సదస్సు కార్యక్రమానికి ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పన్నుల ద్వారా ప్రజల నుంచి ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నప్పుడు దానిని మోదీ హామీ అని ఎలా అంటారని ప్రశ్నించారు. పన్ను చెల్లిస్తున్నారు కాబట్టి ఇది ప్రజల హామీ అని, మోదీ హామీ కాదని ఫైర్ అయ్యారు. ప్రధాని తన మాటల్లో అన్నీ తానే అని చెప్పే అలవాటు ఉందని.. ఇది ప్రజాస్వామ్య భారతాన్ని నియంతృాఎత్వం వైపు తీసుకువెళ్లడానికి కారణమవుతుందని మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. హక్కుల కోసం పోరాడే దేశాల్లో ప్రజాస్వామ్యం మనుగడలో ఉంటుంది. హక్కులను విస్మరిస్తే, నియంతృాఎత్వానికి దారి తీస్తుంది.

# సముద్ర గర్భాన ప్రధాని స్కూబా డైవింగ్



- ద్వారకాను వీక్షించేందుకు ప్రధాని మోడీ సాహసం
- నీటి అడుగున పురాతన ద్వారకా వద్ద పూజలు
- పురాతన ఆధ్యాత్మిక నగరం సందర్శించిన ప్రధాని
- శ్రీకృష్ణుడు అందరినీ అనుగ్రహిస్తారు అని ఎక్స్‌లో పోస్టు

ముంబై : కొన్ని నెలల వ్యవధిలోనే అరేబియా సముద్రంలో ప్రధాని మోదీ మరోసారి డైవింగ్ చేశారు. ఆయన నేడు హిందువుల పురాతన ఆధ్యాత్మిక నగరమైన ద్వారకా వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ఇందుకోసం ఆయన స్కూబా డైవింగ్ ద్వారా సముద్రజలాల్లోకి వెళ్లారు. ఒకప్పుడు శ్రీకృాఎష్ణుడు ఈ నగరాన్ని పరిపాలించినట్లు హిందువులు బలంగా విశ్వసిస్తారు. బెట్ ద్వారకా ద్వీపం వద్ద ప్రధాని మోదీ స్కూబా డైవింగ్ చేశారు. ఇందుకు అవసరమైన పరికరాలను ధరించారు. అనంతరం నీటిలోకి దిగి పురాతన నగరం అవశేషాల వద్దకు చేరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తన అనుభవాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకొన్నారు. సముద్ర గర్భాన ఉన్న ద్వారకాలో పూజలు చేయడం ఓ దివ్యానుభవం. పురాతన యుగాల్లోని కాలాతీత భక్తికి అనుసంధానమైన అనుభూతిని పొందాను. శ్రీకృాఎష్ణుడు అందరినీ అనుగ్రహిస్తారు అని పోస్టులో పేర్కొన్నారు. దీనికి ఆ చిత్రాలను జతచేశారు. ప్రధాని కొన్ని నెలల క్రితం లక్షద్వీప్ వద్ద స్కూబా డైవింగ్ చేసిన విషయం తెలిసిందే. భారత్లోని సప్త మోక్షదాయక నగరాల్లో ద్వారక ఒకటిగా సంప్రదాయం చెబుతోంది. పశ్చిమ సముద్రతీరంలో సౌరాష్ట్ర(నేటి గుజరాత్)లో ద్వారకా పట్టణం ఉంది. దాన్ని ద్వారావతి అనే పేరుతోనూ వ్యవహరించేవారు. అనేక ద్వారాలు ఉండటం వల్ల ఈ పేర్లు వచ్చాయని భావిస్తున్నారు. ద్వారకలో నందన, చైత్రరథ, మిశ్రక, వైభ్రాజ అనే నాలుగు ఉద్యానవనాలుండేవి. వైష్ణవ సంప్రదాయంలోని 108 దివ్య దేశాల్లో ఇది ఒకటి. మహాభారతం సభా, శాంతి పర్వాల్లో ద్వారకను గురించి అనేక విషయాల ప్రస్తావన ఉంది. జరాసంధుడు అనే రాక్షసుడి దాడుల నుంచి రక్షణ పొందేందుకు సురక్షితమైన ప్రాంతం కావాలన్న శ్రీకృాఎష్ణుడి కోరికపై విశ్వకర్మ ద్వారకను నిర్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ సుందర నగరం అరేబియా సముద్రంలో మునగడంతో భక్తులెవరూ అక్కడికి వెళ్లలేకపోతున్నారు.

## కాంగ్రెస్ నాయకుల మెప్పు కోసం దౌర్జన్యం



- సామాన్యులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సిగ్గు చేటు
- సామాన్యులకు న్యాయం చేయాలని సీపీని కోరిన ఎమ్మెల్యే కడియం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: 30ఏండ్ల నాటి కిరాతక చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వ రెండు నెలలోపే వచ్చాయని మాజీ మంత్రి మరియు శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆరోపించారు.ఆగ్రపహాడ్ జాతరికి మాజీ ఏమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి ని చూసిన కార్యకర్తలు, భక్తులు జై చల్లా,జై తెలంగాణ నినాదాలు చేశారనీ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎలాంటి గొడవ జరగలేదని ఆయన ఆదివారం మీడియా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు. బలవంతంగా కానిస్టేబుల్ తో 12మంది పై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టించారాని విమర్శించారు. తెలంగాణ నినాదం చేయడం నేరమా.నాన్ బెయిలబుల్ కేసులు పెట్టిన కూడా థర్డ్ డిగ్రీ ప్రయోగించి న పోలీసులు.అప్పుడు ఇందిరమ్మ రాజ్యం లో ఎం కౌంటర్ లు జరిగినవి. ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యం అని ప్రతిపక్షాల పైన దాడులు జరుగుతున్నాయి. 12మంది బీ ఆర్ ఎస్ కార్యకర్తలను చిత్ర హింసలకు గురి చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఆత్మకూరు ఎస్ ఐ ని సస్పెండ్ చేయాలి.

JM FINANCIAL
JM ఫైనాన్షియల్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ లిమిటెడ్
Corporate Identification No.: U67190MH2007PLC174287
నమోదిత కార్యాలయం: 7వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠీ మార్గ్, ప్రభాదేవి, ముంబయి - 400 025
అధీకృత అధికారి: ప్రశాంత్ మోండే, Email : queries.arc@jmfl.com,
Phone : 022 6224 1661, Website : www.jmfinancialarc.com

రూల్ 8(6), రూల్ 9(1) మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని వర్తించే ఇతర నియమాల ప్రకారం హుస్సేన్ షేక్ యొక్క షెడ్యూల్ ("చెప్పబడిన ప్రాపర్టీస్")లో పేర్కొన్న విధంగా సురక్షితమైన స్థిరాస్తుల విక్రయానికి నోటీసు పైన పేర్కొన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్‌తో చదివిన ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ("SARFAESI యాక్ట్") యొక్క సెక్యురిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ సెక్షన్ 13(4) కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్") స్వాధీనం తీసుకోబడింది.

పూనవల్ల ఫిన్‌కార్ప్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సర్ఫాఈసీ చట్టం కింద మరియు పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 (12) కింద అందించబడిన అధికారాలను అమలు చేస్తూ, ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్‌లోని రూల్ 3తో చదివినందున, 20.11.2021 నాటి డిమాండ్ నోటీసును జారీ చేశారు (హుస్సేన్" రుణగ్రహీత"), జాన్ బీ షేక్ "సహ-రుణగ్రహీత") పైన పేర్కొన్న నోటీసు క్రింద పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించడానికి, రూ. 20,48,967/- (ఇరవై లక్షల నలభై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) 19.11.2021 నాటికి కాంట్రాక్టు రేటు మరియు ఖర్చులు, ఖర్చులు, ఛార్జీలు మొదలైన వాటిపై వడ్డీతో కలిపి పైన పేర్కొన్న డిమాండ్ నోటీసు అందిన తేదీ నుండి 60 (అరవై) రోజులలోపు చెల్లించే తేదీ వరకు చెల్లించాలని నోటీసు ఇవ్వడమైనది.
మరియు, తదనంతరం, JM ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, రిటైల్ జూన్ 2022 యొక్క ధర్మకర్తగా వ్యవహరిస్తోంది -ట్రస్ట్ ("JMFARC") రుణగ్రహీతకు సంబంధించిన అన్ని హక్కులు, టైటిల్, వడ్డీ మరియు అంతర్లీన భద్రతా ఆసక్తితో పాటుగా ఆర్థిక ఆస్తులను కొనుగోలు చేసింది. పూనావల్ల ఫిన్‌కార్ప్ లిమిటెడ్ నుండి 28.02.2023 నాటి అసైన్‌మెంట్ ఒప్పందాన్ని చూడండి.
మరియు, పైన పేర్కొన్న రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత, పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా బకాయిలు లేదా దానిలో ఏదైనా భాగాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, JMFARC యొక్క అధీకృత అధికారి పేర్కొన్న ఆస్తుల భౌతిక స్వాధీనం (అధికార అధికారి ద్వారా అందజేయబడింది) పూనవల్లా ఫిన్‌కార్ప్ లిమిటెడ్) SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) కింద 06.10.2023న రూల్ 8 మరియు ఇతర వర్తించే నిబంధనలతో చదవబడింది.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) కింద అందించబడిన అధికారాలను అమలు చేయడంలో, రూల్ 8(5), రూల్ 8(6) మరియు ఇతర వర్తించే ఇతర నిబంధనల అమలు నియమాలను చదవడం ద్వారా, పేర్కొన్న ఆస్తులు మీకు తెలియజేయబడతాయి 15 (పదిహేను) రోజుల గడువు ముగిసిన తర్వాత అంటే 24.04.2024 ఉ॥ 11 గం॥ల నుండి 12 గం॥ల వరకు బహిరంగ వేలం ద్వారా (ఇ-వేలం ద్వారా) "ఎక్కడ ఉందో అలాగే ఉంది "ఏమిటి ఉంది" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా JMFARC యొక్క అధీకృత అధికారి ద్వారా విక్రయించబడుతుంది. విక్రయ పరిశీలన కోసం దిగువ పట్టికలో పేర్కొన్న విధంగా రిజర్వ్ ధర కంటే తక్కువ ఉండకూడదు:
దయచేసి ప్రైవేట్ ఒప్పందం ద్వారా నిర్వహించబడే పైన పేర్కొన్న విక్రయ వివరాలను క్రింద చూడండి.

| | |
|---|---|
| సురక్షితమైన రుణం మొత్తం | రూ. 20,48,967/- (ఇరవై లక్షల నలభై ఎనిమిది వేల తొమ్మిది వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే) రియలైజ్ అయ్యే వరకు వడ్డీ @ 1630%తో పాటు 19.11.2021 నాటికి చెల్లించాలి. |
| పేర్కొన్న ఆస్తి యొక్క వివరణ | క్రింద పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం |
| రిజర్వ్ ప్రైస్ (రూ.లలో) | రూపాయలు 18,00,000/- (పద్దెనిమిది లక్షల రూపాయలు మాత్రమే) |
| ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రూ॥లలో) | రూపాయలు 1,80,000/- (లక్షా ఎనభై వేల రూపాయలు మాత్రమే) |
| వేదిక | https://www.bankauctions.in |

| లోన్ ఎకౌంట్ నెంబర్ | షెడ్యూల్ - పేర్కొన్న ఆస్తి యొక్క వివరణ |
|---|---|
| HL/0219/H/15/000083 | 3వ వార్డు, 1వ జోన్, తనఖా ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సెల్. డివిజన్ నం. 120.B, డోర్ నెం. 2-2-35, సత్తెనపల్లె మునిసిపాలిటీ, గుంటూరు, జిల్లా. సత్తెనపల్లె, పిన్ 522403 |

SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)కి రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల దృష్టిని పైన పేర్కొన్న ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయం కోసం ఆకర్షిస్తారు.
సం/-
అధీకృత అధికారి
జెయం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ కొరకు
(జూన్ 2022 నాటికి రిటైల్ విశ్వసనీయంగా దాని కంపెనీలో వ్యవహరిస్తోంది - ట్రస్ట్)
స్థలం : గుంటూరు
తేదీ: 26.02.2024

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
అక్షరం
4 సోమవారం 26 ఫిబ్రవరి 2024
suryaeditpage@gmail.com

## విశ్వంలో వింతైన జాతర



బొడ్డూడిన బుడత నుండి
కర్ర పట్టిన ముసలి వరకు
పల్లె పట్నం ఏకమయ్యి
వాహన దారులన్నీ గోదారులయ్యి
చక్రాలన్నీ చెట్ల చెంతకు చేరిపోయి
తనువులన్నీ అమ్మల వడిలో వాలుతున్నయ్

జంపన్న వాగులో తడి బట్టల తానాలు
అమ్మలు ఆవరించిన శివసత్తుల
పూనకాలు
నెత్తి మీద నిలువెత్తు బంగారం
గుండెల నిండా ఉప్పొంగిన భక్తి భావం
మది తలుపులు తెరుచుకుంటూ
జనం జాతర వనమంతా ఊరేగుతున్నది
కళ్ళకు పసందును పంచుతున్నది

గుడి లేదు గుడి గోపురం లేదు
హారతి లేదు మంత్రోచ్చారణ లేదు
కనిపించని కార్పోరేట్ హంగులు
వినిపించని బ్రాహ్మణ వేదాలు
విశ్వంలో వింతైన జాతర
జగం మెచ్చిన మన మేడారం జాతర

కష్టాల మబ్బులను కాసేపు గట్టున పెట్టి
కన్నీళ్ల సుడులను కాసేపు ఉట్టిమీద పెట్టి
మాంసపు ముక్క తోటి మందు సుక్కతోటి
గాలి దూరని దోస్తుల తోటి
కలిసి ఉన్న పరివారం తోటి

మాటల మత్తడులు దున్కుతున్నయ్
సంతోషాల చిరుజల్లులు కురుస్తున్నయ్

అక్కడ చెట్లకు ఒక చరిత ఉంది
అక్కడ గుట్టలకు ఒక పుర ఉంది
అక్కడ మట్టికి ఒక మహిమ ఉంది
అక్కడ ధూళికి విప్లవాల బాట ఉంది
అక్కడ గాలికి వేటాడే తెగువ ఉంది
అన్నింటికి మించి కప్పం కట్టమని తెగేసి
కాకతీయులపై కత్తులు దూసిన కథ ఉంది

మొక్కులన్నీ తీర్చుకున్నమ్
ముడుపులన్నీ ఇచ్చుకున్నమ్
చల్లంగా చూడు తల్లి అంటూ
చేతులెత్తి మొక్కుతున్నమ్
పిల్ల జెల్లా సక్క గుంటే
మళ్ళ ఏడు కలుకుంటమ్

**తాటిపాముల రమేశ్**
**7981566031**

## పసి ప్రాణం



జేబు నిండా అమాయకత్వం
బ్యాగు నిండా రంగుల స్వప్నం
బళ్లోకి దూకిన బాలుని చూసి
పుస్తకం ఒళ్ళు మరిచిపోయింది
అక్షరాలు నేర్చాడు
అందాల లోకంలో తన హక్కులట!
సంరక్షణ హక్కు
సమగ్ర శిక్షణ హక్కు
వివక్ష నుండి రక్షణ హక్కు
కడుపు నిండా తిండి హక్కు
బ్రతికే హక్కు, చదివి ఎదిగే హక్కు..
కూడబలుకుతున్న కూన ను చూసి
పలకా బలపం మురిసెం చెందాయి
హక్కుల పాఠం ముగియక ముందే
చిక్కుల లెక్కలు తెలియక ముందే
చిక్కటి చీకటి కమ్మింది.చిట్టి ప్రాణం
కొడిగట్టింది
ఉదాసీనత..రక్త హీనత
శక్తి హీనత..

దోమ కాటు..గుండెపోటు
ఏమరు పాటు,
కారణం వెదుకుతూ సమాజం
కన్నీరు కార్చడం మరిచింది
మరో మరణం రానీయకుండా
ప్రతిన బూనడం మరిచింది.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931.**

## జీవితం



దేవుడు మనకు
జీవితాన్ని
బహుకరించాడు
కానీ మనం
కీర్తి కనకం
వెంటవెళ్లాము
ఇంకా మనరోజులు
పొడిగించాలని
అడుగుతూనే
ఉన్నాము
ఈ ప్రేత వస్త్రం
ఈ మృతదేహం
ఈ సమాధి
ఇవన్నీ కేవలం
మాటలుజి
మాత్రమే
మనిషినిజి
గుర్తు చేసుకునే
వాళ్లు లేని రోజున
మనం జీవించి లేనట్లే
సముద్రం కూడా

మనలాగే
స్వార్థంతో
నిండింది
బ్రతికుంటే
ఈదనివ్వదు
చచ్చి పోయాక
మనిగిపోనివ్వదు
ఇంక ప్రపంచం
గురించి ఏమి
మాట్లాడుదాముజి
ఒకొక్కరికి

ఒక కథ ఉంది
ఎదురుగా
ఉన్నవాడిని
చెడ్డవాడుజి
అంటారు
కనబడనిజి
వాడినిజి
దేవుడంటారు

**అరుణ డేనియల్**
**బెంగళూరు**
**9000606889**


### పాశ్చాత్య దేశాలకు పాకిన వేదంలోని భారత వైద్య విధానం

# అప్రాకృత కృత్రిమ సంతానం, శస్త్ర చికిత్స, అవయవాలు అతికించడం వేదకాలం

## ఋగ్యజుస్సామాథర్వ వేదాల సారం-9



**వనం జ్వాలా నరసింహారావు**



వేదకాలం నాటిదే
ఋగ్యజుస్సామాథర్వ వేదాల సారం-13
వనం జ్వాలా నరసింహారావు

'బ్రహ్మయే బ్రహ్మను పుష్కర క్షేత్రంలో ప్రతిష్టించాడు. అలా ప్రభవించిన బ్రహ్మ చింతించాడు. సమస్త వాంఛలను, సమస్త లోకాలను, సమస్త దేవతలను, సమస్త వేదాలను, సమస్త యజ్ఞాలను, సమస్త శబ్దాలను, సమస్త వర్ణాలను, స్థావర జంగమాత్మక సమస్త భూతాలను, ఒకే అక్షరంలో అనుభవించడం ఎలా? అనుకుని అతడు బ్రహ్మచర్యాన్ని ఆచరించాడు. "ఓమ్" అనే అక్షరాన్ని దర్శించాడు. అది మూడు వర్ణాలది. నాలుగు మాత్రలది. సర్వ వ్యాపి (గోపథ బ్రహ్మణం). ప్రణవంలోని మొదటి మూడు మంత్రాలతో ఋగ్యజుస్సామ వేదాలను ప్రతిపాదించి చివరకు అన్నాడు. ప్రణవపు నాల్గవ మాత్రమకారం నుంచి జలాన్ని, చంద్రుడిని, అథర్వ వేదాన్ని, స్వయాన్ని దర్శించాడు. ప్రణవపు చివరి మాత్ర అథర్వ వేదం అయినందున వేదాలలో అథర్వ వేదం నాలుగవది అయింది'.

'పూర్వం స్వయంభువ బ్రహ్మ సృష్టి చేయాలనుకున్నాడు. తపస్సు ప్రారంభించాడు. తపస్సు వల్ల బ్రహ్మ రోమకూపాలన్నింటి నుంచి స్వేదం ప్రవహించింది. ఆ స్వేద జలంలో బ్రహ్మ తన నీడ చూశాడు. అప్పుడు అతడి వీర్య స లనం జరిగింది. జలంలో వీర్యం పడింది. స్వేదజల సహిత వీర్యం రెండు భాగాలు అయింది. ఒక భాగపు వీర్యం పక్వం అయింది. అది "భృగు" మహర్షి రూపం దాల్చింది. అప్పుడు బ్రహ్మ అంతర్ధానం అయ్యాడు. భృగువుకు కనిపించలేదు. ఆ ఋషి బ్రహ్మను దర్శించాలనుకున్నాడు. వ్యాకుల పడ్డాడు. బాధపడ్డాడు. భృగువు బాధను ఆకాశం భరించలేక పోయింది. ఆకాశవాణి పలికింది. "అథార్వాగ్ ఏనమ్ ఏతాస్వేవాస్వ్విచ్ఛ", అంటే, "నువ్వు చూడాలనుకుంటున్న వానిని జలమధ్యంలో అన్వేషించు" అని చెప్పింది. ఆకాశవాణి భృగువును "అథర్వాక్" అని పిలిచింది. అందువలన భృగువు, అథర్వుడు కూడా అయ్యాడు. తరువాత మిగిలిన రేతస్సు, జలం పక్వమయ్యాయి. బ్రహ్మ నోటి నుండి వరుణ శబ్దం వెలువడింది. అతడి అవయవాల నుండి రసం ప్రవహించింది. అందులోంచి "అంగిరస" మహర్షి ఆవిర్భవించాడు. అంగములలోని రసం నుండి పుట్టాడు. అందువల్ల "అంగీరసుడు" అయ్యాడు'.

ఆ విధంగా బ్రహ్మ నుంచి అయోనిజులుగా భృగు, అంగీరస మహర్షులు ఆవిర్భవించారు. పాశ్చాత్యులు భావిస్తున్నట్లు అయోనిజ జననాలు పుక్కిటి పురాణాలు కావు. సనాతన, పురాతన, మహోన్నత భారత సంస్కృతి, నాగరికత, తాత్త్వికతలను అర్థం చేసుకోలేని కుహనా మేధావులు వారు. కృత్రిమ సంతానం ఆధునిక సైన్స్ కనుగొన్నదనడం శుద్ధ పొరపాటు. భారత ఇతిహాసంలో ఏనాటి నుంచో అప్రాకృత కృత్రిమ సంతానం గురించి వివరంగా ఉన్నది. కుమారస్వామి, ద్రోణుడు, ద్రోణి, కౌరవులు వీరంతా కృత్రిమ సంతానమే! అలాగే శస్త్ర చికిత్స (సర్జరీ) భారత వైద్యంలో అనాదిగా ఉన్నది. అశ్వినులు భోజరాజు మెదడు ఆపరేషన్ చేసి చికిత్స చేసినట్లు ఉన్నది. అవయవాలు అతికించడం ఘనంగా చెప్పుకుంటుంది అలోపతి వైద్యం. దక్షుడికి మేక తల, వినాయకుడికి ఏనుగు తల శస్త్ర చికిత్స ద్వారా విజయవంతంగా అమర్చిన మహా చరిత్ర ఆయుర్వేదానిది! యువనాశ్వుడు పురుషుడు. స్త్రీ సంపర్కం లేకుండా అతడికి గర్భం కలిగించి మాంధాతను పుట్టించింది భారత వైద్య శాస్త్రం. భృగు, అంగీరసుల జన్మకు ఏదో శాస్త్రాధారం ఉండి తీరాలి'.

'భారత వైద్య విధానం ఇవ్వాళ పాశ్చాత్య దేశాలకు పాకింది అంటే దాని తపస్సు చేస్తున్నప్పుడు బ్రహ్మ వారికి ఒక వేదాన్ని దర్శింప చేశాడు. దాన్ని "అథర్వ అంగిరో వేదం" అన్నారు. అథర్వ, అంగిరసులు దర్శించి నందున దానికి ఆ పేరు వచ్చింది. అథర్వ వేదానికి గల ఇతర నామాలలో "అథర్వాంగిరం" ఒకటి. అథర్వ, అంగిరసుల తపః ప్రభావంతో వారు ఎకర్చ, ద్వ్యార్చాది ఇరవై మంత్ర దళాలను దర్శించారు. అందువల్ల అథర్వ వేదంలో ఇరవై కాండలున్నాయి. ఈ వేదం తపస్సు నుంచి ఆవిర్భవించింది. బ్రహ్మ జ్ఞానుల హృదయం నుంచి సంభవించింది. కాబట్టి శ్రేష్ఠం. భృంగి రంగిరోవేదమే బ్రహ్మ వేదం అవుతున్నది. అంగిరస మనేది రసం. అథర్వమనేది వైద్యం. వైద్యమే అమృతం అవుతున్నది. అమృతమే బ్రహ్మ. అథర్వ వేదానికి బ్రహ్మ వేదమని కూడా పేరు. అథర్వ వేదంలో చికిత్స చెప్పబడింది. అందువల్ల అది భేషజ వేదం అన్నారు. రస ప్రధానమైనందువల్ల రస వేదం అవుతున్నది. అథర్వ మంత్రాలు లభించిన వారికి తిథి, నక్షత్ర, గ్రహ, చంద్రులతో సంబంధం లేకుండా సర్వసిద్ధి కలుగుతుంది. అన్నీ లభిస్తాయి.

అథర్వ వేద మంత్రాలను భక్తి శ్రద్ధలతో 'సాయణాచార్యుడు పూర్వ, ఉత్తర మీమాంసలను సంగ్రహంగా వ్యాఖ్యానిం చి, వేదాలకు అర్థం చెప్పడానికి ఉద్యమించాడు. ఆముష్మిక ఫలాలను ప్రసాదించే నాలుగవ వేదాన్ని వ్యాఖ్యానించాడు. అథర్వ వేదం వ్యాఖ్యానించే ముందర చెప్పిన శ్లోకాలలో హరిహరుడు తనను అథర్వ వేదం వ్యాఖ్యానించమని కోరడాన్ని చెప్పాడు. సాయణాచార్యుడు ఒక్కడే చతుర్వేద వ్యాఖ్యాత. అతడి వ్యాఖ్యానం లేని వేదం అర్థం కాదు. విజయనగర సామ్రా జ్య రాజుల పోషణలో సాయణాచార్యుడు వేదాలకు భాష్యం రాశాడు. ప్రాక్, పాశ్చాత్య విద్వాంసులందరూ సాయణాచార్యుడి భాష్యంతోనే వేదాన్ని అర్థం చేసుకున్నారు. సాయణాచార్యుడు వివరించిన ప్రతిదానికీ పూర్వ ప్రమాణాలు చూపించాడు.

సాయణాచార్యుడు, ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం "ఆముష్మిక ఫల ప్రదములు" అన్నాడు. ఆముష్మికం అంటే పరలోక సంబంధం. వేదంలో పరలోకం అంటే స్వర్గం మాత్రమే! దుఃఖం లేని చోటు అన్నది యజుర్వేదం. వేదంలోని స్వర్గం పురాణాలలోని స్వర్గం లాంటిది కాదు. అక్కడ రంభ, ఊర్వశి, మేనక వారి పొందులు ఉండవు. ఇంద్రుడు నిరంతరం తపస్సులు చెడగొట్టడు. ప్రతిసారీ రాక్షసులు స్వర్గం మీదకు దండెత్తరు. పురాణ స్వర్గంలో ఎవరూ ఎప్పటికీ ఉండరు. సంపాదించుకున్న పుణ్యం క్షీణించగానే మానవ లోకంలోకి ప్రవేశిస్తారు. మన సనాతనులు ప్రతిదానికీ ఆధ్యాత్మిక ముద్ర వేశారు. ఆధ్యాత్మికం, ఆముష్మికం మనసుకు సంబంధించింది అనుకోవచ్చు. దేహానికి సంబంధించింది ఐహికం. ఆ దృష్టితో 'అథర్వ వేదానికి బ్రహ్మ వేదం, భిషగ్వేదం, క్షత్రవేదం అనే పేర్లున్నాయి. అంగిరో వేదం, అథర్వ వేదం, అథర్వాంగిరో వేదాన్ని గురించి కూడా తెలుసుకున్నాం. ఋగ్వేదంలో హోతను, యజుర్వేదంలోఅధ్వర్యును, సామ వేదం లో ఉద్గాతను, అథర్వాంగిరో వేదంలో బ్రహ్మను ఏర్పరుచుకోవాలి. అథర్వ యజ్ఞాన్ని బ్రహ్మ అనే పురోహితుడు నిర్వహిస్తాడు. అందువల్ల అది బ్రహ్మ వేదం అయింది. ఋగ్వేదం ప్రకారం కర్మ చేసిన వారి పితరులకు పాలనదులు ప్రవహిస్తాయి. యజస్సుల మంత్రాలకు పితరులకు ఘృత నదులు ప్రవహిస్తాయి. సామవేద కర్మల పితరులకు సోమ నదులు ప్రవహిస్తాయి. అథర్వాంగిరో వేదకర్మ చేసినవారి పితరులకు మధు నదులు ప్రవహిస్తాయి. బ్రహ్మ వేదంతో కూడని యజ్ఞం భ్రష్టం అవుతుంది'.

'భేషజమే బ్రహ్మ అంటారు. అథర్వణ0 వైద్యం, చికిత్స అనీ, వైద్యమే అమృతం అనీ, అమృతమే బ్రహ్మ అనీ, ఆరోగ్యమే బ్రహ్మ! అనీ అంటారు. ఉపవేదాలు నాలుగున్నాయి. అవి వరుసగా: ఆయుర్వేదం, గంధర్వ వేదం, ధనుర్వేదం, అర్థ వేదం. ఈ నాలుగు ఉపవేదాలకు అథర్వ వేదం యోనిప్రాయంగా కనిపిస్తుంది. వేదం శాస్త్రానికి మూలం అవుతుంది. ఆధారం అవుతుంది. శాస్త్రం మాత్రమే కాదు, వేదం పురుషుడే సర్వం అవుతున్నాడు. జరిగినది, జరగనున్నది సర్వం వేదమే! అథర్వ వేదంలో అనేక చికిత్సలు ఉన్నాయి. ఇవి రెండు రకాలు. ఒకటి మూలికా చికిత్స, రెండవది అభిచారం. మూలికా చికిత్స దేహానికి సంబంధించినది. వ్యాధి ఉపశమనానికి, నివారణకు, నిర్మూలించడానికీ ఉపయోగపడుతుంది. అభిచారాదులు మనిషిగా, మానసికంగా సంతృప్తి పరచడానికి ఉపకరిస్తాయి. ఇవి కాస్త మోటుగా, క్రూరంగా కూడా ఉంటాయి'.

'ఈ వేదంలో వీటికి బహుళ ప్రయోజనాలు కనిపిస్తాయి. యుద్ధాల్లో కూడా శత్రువును బలహీనపరిచే ప్రయోగాలున్నాయి. వైద్యంలోనూ, అభిచారంలోనూ బహు విధానాలు చెప్పడం జరిగింది. ఈ వేదంలో తొలి సూక్తమే "మేదాజన సూక్తం". ఇది ధారణ శక్తి కోసం చెప్పిన సూక్తం. జ్ఞాపకం పెంచడానికీ, నేర్చిన దాన్ని మరవకుండడానికి చెప్పిన సూక్తం. వాత, పిత్త, కఫాదులు, శ్వాసకాస, గుండె జబ్బు, కుష్టు, గండమాల, మూత్ర కృచ్ఛ్రం, ఉన్మాదం, యక్ష్మ, రాజయక్ష్మ మొదలైన ఎన్నో వ్యాధుల చికిత్స ఈ వేదంలో వివరించడం జరిగింది.

కాకపోతే అందులో చెప్పిన మూలికల ప్రస్తుతపు పేర్లు, అవి అందుబాటులో ఉన్నదీ-లేనిదీ తెలియదు. క్రిములు, వాటివల్ల కలిగే రోగాలు, చికిత్స కూడా చెప్పబడింది. "కంటికి కనిపించే, కనిపించని క్రిములను నాశనం చేస్తున్నాను. రక్తమాంసాలను దూషితం చేసే అల్లమడు, శల్గనామక క్రిములను నాశనం చేస్తున్నాను. ప్రాణ, అపానములారా! ఈ దేహంలోనే ఉండండి. తొందర పడి విడిచి పోకండి. ఇతని అవయవాల పటుత్వం వార్ధక్యం దాకా ఉంచండి" అని మంత్రం ఉంది.


'అథర్వ వేదంలో అనేక రాజకీయ విషయాలున్నాయి. రాజ్యం, రాజ్యాంగం, రాజకీయ వ్యవస్థ వివరంగా దర్శనం ఇస్తుంది. సమితి, సభ, విశః, రాష్ట్రం, రాజ్యం మొదలైన వివరాలున్నాయి. గ్రామాధికారులు, గ్రామ పాలన ఉన్నాయి. ప్రజా ప్రతినిధులు రాజును ఎలా ఎన్నుకోవడం, సమితిలో ప్రసంగాలు, ప్రవచనాలూ ఉన్నాయి. సేనలు, యుద్ధాలు కనిపిస్తాయి. అథర్వ వేదం అనేక విషయాలను వివరిస్తుంది. అథర్వ వేదం అధ్యయనం విశ్వాసంతోనూ, శ్రద్ధ తోనూ, చేయాలి'.

**(స్వర్గీయ డాక్టర్ దాశరథి రంగాచార్య వేద సంహితల ఆధారంగా)**
**(ఇంతటితో ఋగ్యజుస్సామాథర్వ వేదాల సారం సమాప్తం)**

## మట్టి దుఃఖం కవిత్వమైతే....

ప్రాంతాల వెనుకబాటుతనం నేపథ్యంగా కన్నతల్లి లాంటి నేలతల్లిని తలచుకుంటూ, కొలుచుకుంటూ తరతరాలుగా నిర్లక్ష్యానికి గురయ్యే ఆ ప్రాంతాల నేల దుఃఖాన్ని పలు పార్శ్వాలలో వినిపించే కవిత్వం ఇప్పుడు ప్రత్యేకతను సంతరించుకుంది. మట్టికి, మనిషికి వున్న అనుబంధ పరిమళాలతో ఆ కవిత్వం సుసంపన్నం కావడమే ఆ ప్రత్యేకత. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం నేపథ్యంగా ఇంతకుముందు బాలసుధాకరమౌళి కవిత్వం 'అస్తిత్వవాచకం' వంటి సంకలనాలతో ఆ వెనుకబాటుతనంలోని అనేక పార్శ్వాల్ని పుక్కిటపట్టు కొని అనేక బాధల్నీ, గాథల్నీ వినిపిస్తే, ఇప్పుడు అదే పంథాలో పయనిస్తూ తన నేల దుఃఖాన్ని కవిత్వీకరిస్తూ, ఆ నేల మట్టిరేణువుల్ని అక్షరాలుగా మలుస్తున్నాడు వర్తమానకవి కంచరాన భుజంగరావు. వెనుకబాటు తనంతో సంస్కృతి వైభవాల్ని కోల్పోతూ కునారిల్లుతున్న తన నేలతల్లి ఆవేదన అతని కవిత్వమైంది. ఆ కవిత్వమే "నీటిగింజలపంట' సంకలనమైంది.

తన నేలతల్లి గోడే తన గోడు అయింది ఈ కవికి. ఈ కవి ఇంతకుముందు పర్యావరణప్రేమికుడై దూరదూర తీరాలు తిరిగి వలసపక్షుల గానాన్ని కవిత్వీకరించాడు. మురిపాల నానీలను ముచ్చటగా అందించాడు. ఇప్పుడు ఇతడి కవిత్వం 'నేలనుదుటి యుద్ధవిధ్వంస గాయాలకు మన చెమట తడి మందుని రాసుకుందాం' అంటూ శ్రమైక జీవనసౌందర్యాన్ని పుక్కిట పట్టుకుంది. దుఃఖాన్ని నెత్తిన మోస్తూ, దుఃఖాన్ని నెమరేసుకుంటూ, దుఃఖాన్ని దిగమింగుకుంటూ నిమ్మళం గా నిదురించని నేల తడిని ఆర్ద్రంగా తనలోకి వొంపుకుంది. మనసున్న మన్ను మనిషిపై చిలికించే మమతను గుర్తు చేస్తూ నీటిజాడల కోసం పరితపించే మట్టి అనంతమైన వేదనను వినిపిస్తుంది. బృహత్తర కార్యాన్ని చేపట్టే మట్టి మౌనానికి బాష్యం చెబుతుంది. భూమిపుత్రుల మనుగడ కోసం తానే నేలధిక్కార స్వరమై పోయింది. ఈ కవికలం మట్టి గుబాళింపులోనూ కన్నీటి చుక్కల్ని, అమృతోత్సవంలోనూ చెమట నెత్తురు పీల్చుకునే రాజకీయ జలగల్ని దర్శి స్తుంది. తాను ఎంచుకున్న వస్తువుల్ని విలక్షణదృష్టితో, తన నేపథ్యానికి సం బంధించిన పదచిత్రాలతోనే కవితాత్మ కం చేయడం ఈ కవి ప్రత్యేకత. అందుకే వర్చువల్ వాగులో సతమత మయ్యే ఒంటరితనం, పత్తిమడిలో విరబూసిన దూదిపువ్వు లాంటి డాక్టర్ కరోనాకల్లోలంలో చూపించిన అంకితభావం, వ్యూహాత్మక వాక్యంలో పుట్టే కవిత్వం చేసే అద్భు తాలు, రెక్కలమీద వివక్ష బరువుతో కూలబడే పిట్టలు తమ రెక్కల్ని విదుల్చుకునే తెగువ లాంటి దేశభక్తి, రైతువ్యతిరేక చట్టాల దోపిడీ వ్యూహాల తీరాన్ని బలంగా తాకడానికి ఉవ్వెత్తు కెగిసే ఉద్యమకె రటం, సిక్కోలు కొండల్లో పొడికాలు వలై ఇంకిపోయిన సాగునీటి వాగ్దానాలు... ఇవన్నీ ఈ కవికి కవితావస్తువు లయ్యాయి.




ఈ కవిత్వం మట్టితో ఎంతగా మమేకపోయిందంటే 'జీవనిర్జీవ సంపదల్ని పదిలంగా దాచివుంచిన/మట్టి మహాపేటిక రహస్యాలను గాలిస్తా ను/పరిశీలించిన ప్రతిచోటా, పరిశోధించిన ప్రతిసారీ/బ్రతుకు భూమిక మట్టేనని గ్రహింపు కొస్తాను /ఏ నాగరికతల వికాస వేదిక అయినా మట్టేనని/నిరంత రాయంగా ఎలుగెత్తు తాను'(ఉదా హరణౌతా) అంటాడీ కవి మట్టి విశ్వరూపానికి భాష్యం చెబుతూ. ఎడమొహం పెడమొహంగా పీత మేసి కూచున్న గుట్టల నడుమ ఎండిపోయిన నారుమడిలా కనిపిం చే పాడుబడిన ఊరు ఈ కవిత్వానికి కాన్వాసు అయింది. బతు కులో చిగురాశైనా కాస్త పచ్చగా నింపుకోవడానికి కొం డ దాటి, గుట్టదాటి చూపు సారించడం తప్పదనుకుంటే ఆకలితీరక అలసిపోయే దృష్టి అక్కడి జనానిది. 'పెదవులు పగిలిన పొలాల నోటి వెంట/భళ్లున కారే నాగలి రక్తం/ ఇక్కడొక తెరపిలేని దుఃఖం దాఖ లా/ నాగధార రెప్పల కిందున్న/ నీటిగింజలపంటకు/ బొడ్డు పేగు తెగ్గోస్తున్న/ యిసుక పూలజిగటలో/ మా పేదరంగు బతుకు/సుంకం లేని ఒక ఎగుమతి సరుకు' (నీటి గింజల పంట) అంటూ భూమి పుత్రులను వలస బాట పట్టించే పగుళ్లు దీసిన నాగా వళి తీరం దుస్థితిలోని వెనుకబా టుతనాన్ని వర్ణిస్తాడు. వరుసతుఫా నులతో మాటిమాటికీ నిర్వాసితులై పోయే జనం తమ జీవితాల్ని కొత్త కొమ్మ లకు అంటుకట్టుకో వడాన్ని దర్శింప జేస్తాడు. 'అమ్ముకున్న పొలాల మధ్య ఆకాశమంత ఎత్తుకు బలిసిన/వాణజ్య వటవృక్షాల ఊడలకు కొత్తగా మొలుస్తు న్న/తళుకు నక్షత్రాలను చూస్తూ/చీకటిగుండెల మం డి చె క్క ల్లో /రె క్క లి రి గి న తూనీగల్లా/కాళ్లరిగిన బామ్మాతుల్లా/ పదిసెంట్ల ఊపిరి కోసం/ పదేపదే ఉక్కిరిబిక్కిర వుతూ/పలవరిస్తున్న బెదురు ఘోష మా కడుపుచింత '(నాగలి జెండా పట్టు కొని) అంటూ మరోవైపు తాము అమ్ముకొని పోగొట్టు కున్న పొలాలు ప్రపంచీకరణ పడగనీడలో కాంక్రీటు భవనాలైపోతుంటే భూమికోసం పలవరించే భూమి పుత్రుల హృదయ ఘోషను వినిపి స్తాడు. డిజిటల్ మాయాజాలంలో చిక్కుకొని సతమత మవుతూ ఏకాం తాన్ని దక్కించుకోలేని కృత్రిమత్వపు ఒంటరితనంలోంచి జీవంతో తొణికిసలాడే మానవ సమూ హంలోకి రావాలని పిలుపునిస్తాడు.

ఈ కవి వర్ణించిన జ్ఞాపకాల చింతచెట్టు మనల్ని నోస్టాలజీలోకి నెట్టేస్తుంది. 'మా వేసవి బాల్యమంతా/ఆ చెట్టు చుట్టూ గంతులాడేది/పెద్దపెద్ద బండలుండబట్టి/ దెయ్యాల కథలన్నీ/ఆ చింతమానుపైనే తిరిగేవి/మబ్బుల కొంగు పట్టుకొని/ఆకాశాన్ని ఈదుకొచ్చె పిట్టలెన్నో/మా చూపుల్నెత్తుకుపోయి కొమ్మలపై వాలేవి' అనే కవి జ్ఞాపకాలతో బాటు కవిత్వమూ గంతులేయడం కనిపిస్తుంది. రైతు కష్టానికి నిలువెల్లా నీరాజనాలర్పించే ఈ కవికలం 'నిత్యం చీకట్లో మగ్గిపోతూ/మట్టిమడిలో ఒక్కో విత్తును/దీపం చేసి వెలిగించేవాడు/నవీనపంటల పారిశ్రామికుడు/ తన కంట్లోనే పచ్చని వెలుతురు మాసి పోతు న్న పుడు/గట్టి దీపాలార్పే రహస్య వ్యూహాలను పసిగట్టి ప్రతిఘటిస్తూనే వుంటాడు'(విత్తుదీపాలు వెలిగించేవాడి కోసం) అని కీర్తిస్తుంది. శాపగ్రస్త కిడ్నీబాధితులతో కునారిల్లుతూ అద్దోనమైన ఉద్దానం వేదనామయదృశ్యాలను 'దుబాయ్ కో, కువైట్ కో, మరో దూరదేశానికో కుదువపడ్డ యంత్రాలు మా దేహాలు'(నవ్వు మరిచిన నేల) అంటూ ఆవిష్కరిస్తుంది. 'పూటకొక్క ఉపద్రవమై ముసురుపట్టి/ముంచుకొస్తున్న కారుమబ్బుల్ని/పిడికిలి జెండాలతో విసిరికొట్టండి/ఉక్కుద్రవం ఒలికిపోతోంది ఉద్యమనినాదాలతో ఒడిసిపట్టండి'(కన్నీటిమీద జడివాన) అంటూ విశాఖ ఉక్కుమీది హక్కును గుర్తుచేస్తుంది.

ఈ కవి కవిత్వం ఇంకా ప్రపంచీకరణ సృష్టించిన అవాంఛిత వెలుగులో సతమతమయ్యే మనిషి అవస్థల్ని రికార్డు చేస్తుంది. ఓపెన్ కాస్ట్ మైనింగుల స్వైరవిహారంతో మానవాంశ నిర్మించిన పర్వతశ్రేణుల్ని డోజర్లతో తవ్వుకునే పన్నాగాల తపనలు ఖనిజాన్ని వలుస్తుంటే ప్రాణహరిత రెప్పల చాటున నేల నలుదిక్కుల్లో ధ్వనించే మృతమృత్తిక ఆర్తనాదాల్ని వినిపిస్తుంది. 'కాలానుగుణంగా మారుతూ కూడా/బంధాలపూలతోట పచ్చదనమనే ఏకోక్తి స్వభావాన్ని ఎప్పటికీ కోల్పోకూడదు' అంటూ అనుబంధాల ప్రాధాన్యతను తెలియజేస్తుంది. 'ఎరుక తెలిసిననుండీ చెమటచుక్కలపై ఎగురుతూ/మూడుకాళ్ల దశలో మెతుకుల ఊతయ్యే దిక్కులేక/ఎగిరిపోయిన పేగుపోగుల్ని గుర్తుచేసుకునే దారిదుఃఖం నాన్న' (చెమటపూలచెట్టు) అంటూ తండ్రి కష్టానికీ, 'మూసపోసిన సహనానికీ, వర్షధార లాంటి వాత్సల్యానికీ తనపేరుమీదే పేటెంట్ వుందనిపిస్తుంది/శాంతి, దయ, ప్రేమ లాటి సాత్విక హృదయోద్వేగాలన్నీ ఆమె ఉనికి పరోక్షరూపాలు' అంటూ తల్లి ఔన్నత్యానికీ నీరాజనాలర్పిస్తుంది. ఈ కవిత్వం మట్టిపిడికిలిలో ఎగిరే అక్షరజెండా... భూమిపుత్రుల ఆకాంక్షల అజెండా.

నీటిగింజల పంట, కంచరాన భుజంగరావు కవిత్వం, ఎస్బీటీ ప్రచురణ, పుటలు 160, వెల రూ.150, 9441589602

**- డాక్టర్ కొత్వాలు అమరేంద్ర- 9177732414**


## మరణ సందేశం పుస్తక సమీక్ష

మరణించటం ఎలాగో గ్రహించిన మనిషి జీవించడం కూడా అలాగే నేర్చుకుంటారని అంటాడు రచయిత.దామెర రాజేందర్ వృత్తి రీత్యా జర్నలిస్టుగా వివిధ పత్రికలలో తను రాసిన 14 వ్యాసాల ను కలుపుకొని ఒక పుస్తకంగా మరణ సందేశం అనేటటువంటి పుస్తకాన్ని మన ముందుకు తీసుకొస్తున్నాడు

"కాళ్ళకింద నేల ఉంటే నిలదొక్కుకొని పోరాటం చేయచ్చని చరిత్రలో ప్రజలు నిరూపించినప్పుటికీ ఆ కాళ్ళ కింద ఉన్న నేల కోసంమే పోరాటమైతే దిక్కేది " అంటూ ప్రశ్నించారు బాలగోపాల్ అని నేడు దేశం లో పెరుగుతున్న పాలకుల నియంతృత్వ దొర ణులు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే చర్యలు చాలా బలంగా ముందుకు సాగుతున్న పరిస్థితి ఉందని ఫక్తుర్జన మీదనే ఆధార పడిన విధానాలు పర్యవరణానికి పెనుముప్పు గాతయారయ్యాయి

వాతావరణం పర్యావరణం జీవవైద్యాలు ధ్వంసం అయిపోయాక మనిషి బతికి ఉండలేని పరిస్థితి దాపురిస్తోంది ఈ పరిణామాలు మనిషులకి జీవనమే గగనమైపోతొంది జీవించే హక్కుకి అర్థం మృగ్యం అయిపోతోంది. ఈ దశలో మనుషులను ప్రేమించేవారు అవతలి మనుషుల గురించి కనీసం ఆలోచించే మనుషులు కరువైపోతున్న నేపథ్యంలో సమాజంలో మనుషులను వెతుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిఅంటాడు రచయిత.

చరిత్రలో ఒకసారితొంగి చూస్తే అనేక అంశాలు అవగత మవుతాయి సత్యం గురించి మాట్లాడిన వారందరి మీద అవిచ్ఛిన్నంగా దాడి కొనసాగిన విషయం బోధ పడుతుంది ప్రభుత్వాలనూ పీఠాధిపతులనూ ప్రశ్నించిన నేరానికి గౌరీలంకేష్ సీనియర్ జర్నలిస్టు ప్రజాస్వామ్యం భావాలను స్వేచ్ఛ కోసం సత్యం కోసం ఆరాటపడిన ఉద్యమకరిణి ఈ దేశంలో అతి గొప్ప ప్రజాస్వామ్యం అని చెప్పుకునే దేశంలో ఆమె నిర్భయంగా తిరిగిన తన ప్రపంచం మధ్యనే ఆమె ఇంటి గేటు వద్దనే అంత సులభంగా కాల్చి పడేయగలడం ప్రజాస్వామ్య దేశంలో చెల్లుబాటు కావటం సిగ్గుచేటు కాకుండా పోవడాన్ని ఏమనుకోవాలి ?గౌరీలంకేష్ కు భయాలకు తావు లేకుండా ముందుకుసాగింది తనెప్పటికి ఈ వ్యవస్థను నమ్మడానికే సిద్ధపడందనేది మరువవద్దు. అంతేకాదు మానవ చరిత్రలోనే అత్యున్నత విలువల కోసం గొంతెత్తి దాని ఫలితంగా ప్రాణాలు పోగొట్టుకున్న మహోన్నత స్త్రీ పురుషుల జాబితాలో గౌరీ లంకేష్ పేరు కూడా చేరిందనేది గుర్తించాడు రచయిత.




కనిపించే నిజాల ఆవల ఉన్న అసలు అంశాలేమిటో చెప్పగల జర్నలిస్టుల దృష్టికోణం ఉండాలి ఇది జర్నలిస్టు బాధ్యత ఒకవైపున జనాన్ని మభ్యపెట్టే నిర్భందించి వాళ్ళ నోరిత్తడానికి వీల్లేకుండా చేసి వల్లె ఆదర్శ సూక్తులు మళ్లిస్తే ఆ మాటల మర్మాన్ని ఆ ఘటనం వెనుక ఉన్న కుట్రను పసగట్టి స్పందిం చడం జర్నలిస్టు కర్తవ్యంగా ఉండాలి మానవ నైజాన్నీ అర్థం చేసుకో గాల తత్వికచింతనతో కూడిన అవగాహన ఎంతో అవసరం ఆ కోవలోని మహోన్నత వ్యక్తుల్లో ప్రముఖ జర్నలి స్టు షోయబుల్లాఖాన్ మతోన్మాదం బట్టలిప్పి ఊరేగుతున్న వేళ హిందూ ముస్లిం సమైక్యతని సమున్నతంగా నిలబెట్టి జీవితాం తం ఎల్లలు లేని మానవత్వాన్ని ఎలుగెత్తి చాటిన షోయాబు ల్లాఖాన్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్తలన్నీ ప్రముఖంగా ప్రచురించాడు. హైదరాబాదు ఇండియాలో విలీనం కావడ మనేది షోయబుల్లాఖాన్ కల లక్ష్యం దాని కోసం ఆత్మర్పణ కైనా సిద్ధపడ్డాడు నడి రోడ్డు మీద ప్రాణాలను బలి పెట్టాడు రజాకార్ల నాయకుడు ఖాసిం రజ్వీ 1948 ఆగస్టు 19 సభలో షోయబు చేతులు నరికి వేస్తామని బహిరంగంగానే హెచ్చరించాడు నిజాయితీ నీతీ నిజాయితీతో నిర్బంధంగా మృత్యువు ముంగిట కూడా నిటారుగా నిల్చి చావు కెదురెళ్ళిన ఒక అక్షర సైనికుడి స్ఫూర్తిని కొనసాగించాలనే స్పృహతో జర్నలిస్టులు ఉండాలి అంటాడు రచయిత

ఈ శాతాబ్దిలో అసలు సిసలైన జీవితాన్ని గడిపిన మహిళ ఉద్యమ నేతగా వీరవనితగా మల్లు స్వరాజ్యం చరిత్రలో నిలిచిపోతారు మల్లు స్వరాజ్యం లా బతకడం అంత సులువేమి కాదు అంత సులువైన జీవితం కాదు కాబట్టే స్వరాజ్యం అంతిమయాత్రను చరిత్రలో నిలిచియే విధంగా ఎర్రజెండా శ్రేణులు అర్థవంతంగా ఉంటుంది చరిత్రగా అవుతుంది ఆమె ఈ భూమి మీద సందర్శిచినట్లుగా ఆమె జీవించింది పోరాటం నేర్పిం ది ధీరత్వం నిలకడగా ఉండటం ఆదర్శవంతంగా అడుగులు ఆర్భాటాలు లేకుండా ఉండటం ఎలానో మోడల్ గా నిలిచింది మహిళలు బందుక్ పట్టగలరు పాలనా చేయగలరు నాయకత్వం వహించగలరు ఇలా ఎన్నో అంశాల్లో పురుషులకంటే ఎక్కువగానే ముందుండగలరు కావాల్సిందల్లా మహిళలు ధైర్యంగా అడుగులు ముంద కు వేయటమేననే విధంగా ఆమె జీవితాన్ని ఎందరికో ఆదర్శవంతం అని అంటాడు రచయిత. ఏదో ఆలోచన..అదో అన్వేషణ ఏదో తెలియని ఉద్వేగం ఏదో వెలితి ఇంకేదో కావాలనే స్వప్నం ఓ కొత్త లోకంలోకి తొంగి చూడలోనే ఆరాటం పుట్టుక నుండి చావు వరకు వివరాలు లేకున్నా అన్వేషిస్తూ అన్వేషిస్తూ జీవించిన కాలమంతా తపించి తన చుట్టూ అడ్డుకున్న ఉన్న బలమైన కంచెను సేధించేందుకు తపించిన మనిషి కోలేటి ప్రసాద్ ఉంటారూ అని అంటారు రచయిత

అనేక సుధీర్ఘకాలాలు అనేక పరీక్ష సమాయాయి ఊపిరి పొయింది అనుకున్న ఘటనలున్నాయి ఒక్కసారిగా చిమ్మని చీకటి కమ్మేస్తే ఎలా ఉంటుంది ? ఆ చీకట్లో ధైర్యం వెంటాడితే ఎలా ఉంటుంది ? అద్దం కూడా అబద్ధమాడినట్లుగా తమ రూపాన్ని చూపిస్తే ఎలా ఉంటుంది. ? చుట్టూ తూపాకులతో ఉన్న మనుషుల మాధ్యలో నిస్సాయ స్థితిలో ఉన్న వ్యక్తి ఇక ట్రిగ్గర్ నొక్కితే మీ పని ఓట్ అడిగే నాధుడే లేడు అంటూ భయ పెట్టే వాతావరణం కారు చీకటీ అంతా నిశ్శబ్దం ఇలాంటి స్థితి నాజీవితంలో ఓ ఘట్టం ఇప్పుడు నా చుట్టూ మనుషులు ఉన్నా ఆ మనుషులు ఎవరూ అంతగా నా వారు కాదనే భావన ఈ సమాజం కల్పించినప్పుడు ఏం చేయగలం అసలు జీవితాన్ని సంపూర్ణం చేసుకోవడం ఎలా ఈ ఆలోచన నీ పద్యంలో వాళ్ళ నాన్న దామెర మొగిలి అన్న మాటలను రచయిత అవలోకనం చేసుకోగలిగాడు

మొత్తం మీద రచయిత మనిషి మనిషిగా చూడాలి దానికి జీవించటానికి దోపిడీ పీడన ఉన్నంతకాలం వారి జీవితం ఉంటుందని వారి ఆదర్శం ముందుకు పోతుందని చెప్పకనే చెప్పగలిగాడు రాజేందర్

**శోభరమేష్, 8978656327**

# బిజినెస్

## ఆంధ్రప్రదేశ్‌లో పిఎన్‌జీ - సిఎన్‌జీ ధర తగ్గింపు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహజ వాయువుపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్)లో గణనీయమైన తగ్గింపును ప్రకటించినందున ఆంధ్రప్రదేశ్‌లోని సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్లేయర్లు మరియు సహజ వాయువు కస్టమర్లు ఇప్పుడు సంబరాలకు కారణం అవుతారు. గతంలో 24.5%గా ఉన్న వ్యాట్రే టు 5%కి తగ్గించబడింది, ఇది పైప్డ్ నేచురల్ గ్యాస్ మరియు కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్‌ని ప్రథమ్ యొక్క ప్రస్తుత వినియో గదారులకు మరింత సరసమైనదిగా చేసింది. రవాణా, పారిశ్రామిక మరియు వాణిజ్య రంగాలకు చెందిన సహజ వాయువు వినియోగదారులు పిఎన్జి సిఎన్జిప్రయోజనాలను 1 ఏప్రిల్ 2024 నుండి అమలులోకి వస్తుంది, సిఎన్జి ధరలు కిలోకు రూ 93 నుండి దాదావు రూ 79కి తగ్గుతాయని అంచనా వేయబడింది, ఇది గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ వైపు గణనీయమైన వురోగతిని సూచిస్తుంది. అఖిలేష్ గుప్తా, మేనేజింగ్ డైరెక్టర్ సిఈఓ ఏసీసీ ప్రథమ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ యొక్క దార్శనిక నాయకత్వానికి మరియు ఈ ముఖ్యమైన చర్యకు జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు సహజ వాయువుపై వ్యాట్ను 24.5% నుండి 5%కి తగ్గించడం. ఈ శ్రేష్ఠమైన దశ రాష్ట్రం స్థిరమైన అభివృాఎద్ధి యొక్క సరికొత్త మార్గాన్ని రూపొందించడానికి మరియు సహజ వాయువు ఆధారిత పారిశ్రామిక వృాద్ధికి కొత్త యుగానికి నాంది పలికేందుకు మార్గం సుగమం చేస్తుంది.



## పదేళ్లలో ఇంటి ఖర్చులు డబుల్



గృహావసరాలు పెరిగాయి. వాటితో పాటే ఖర్చులు కూడా. ఈ వ్యయం గత పదేళ్లలోనే దాదావు రెట్టింపైంది. తాజా సర్వే మేరకు 2011(జూలై-జూన్) నాటితో పోలిస్తే 2022-23(ఆగస్టు-జూలై) ఇంటిఖర్చు 33-40% శాతం పెరిగినట్టు తేలింది. 2022-23లో గృాఎహావసరాల నెలవారీ వినియమ ఖర్చు గ్రామీణ ప్రాంతాల్లో రూ.3,773, పట్టణాల్లో రూ.6459గా ఉన్నట్టు నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీసు గణాంకాలు చెబుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నెలవారీ ఇంటి ఖర్చు గత 18 ఏళ్లలో ఆరురెట్లు పెరిగింది. 2004-05లో గ్రామీణ వ్యయం రూ.579, పట్టణ ప్రాంతాల్లో ఇంటి వ్యయం రూ.1105గా ఉండేది. అంటే గ్రామాల్లో 552 శాతం, పట్టణాల్లో 484% మేర ఇంటిఖర్చుల్లో పెరుగుదల నమోదైంది. 2011-12 ధరల ప్రకారం చూసినా సగటు వ్యయం గత దశాబ్ద కాలంలో అర్బన్ ప్రాంతాల్లో రూ.2630 నుంచి రూ.3510కి పెరిగింది. అదే లెక్క ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1430 నుంచి రూ.2008కి ఖర్చులు పెరిగాయి.

## రెరాపై జీఎస్టీ మినహాయింపు



దిల్లీ: స్థిరాస్థి నియంత్రణ సంస్థ వస్తు సేవల పన్ను చెల్లించాల్సిన అవసరం లేదనే అంశంపై జీఎస్టీ మండలి త్వరలో స్పష్టతనిస్తుందని ఓ ప్రభుత్వాధికారి తెలిపారు. రెరా పనితీరును సమీక్షించిన తర్వాత వారికి జీఎస్టీ వర్తించదనే నిర్ధరణకు వచ్చినట్లు పేర్కొన్నారు. మరోవైపు రెరాలకు రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూరుస్తున్నాయని గుర్తుచేశారు. వీటిపై జీఎస్టీ వేస్తే అది రాష్ట్ర ప్రభుత్వాలపై పన్ను విధించినట్లు అవుతుందని వివరించారు.
సార్వత్రిక ఎన్నికల నియమావళి అమల్లోకి రావడానికి ముందే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృాఎత్వంలో జీఎస్టీ మండలి సమావేశం జరిగే అవకాశం ఉంది. 2023 అక్టోబర్ 7న చివరి భేటీ జరిగింది. 2022 జులై 18కి ముందు ఆర్బీఐ, సెబీ, ఐఆర్డీఏ, జీఎస్టీ నెట్వర్క్, ఎఫ్ఎస్ఎస్ఏఐ వంటి నియంత్రణ సంస్థలు అందించే సేవలకు జీఎస్టీ వర్తించేది కాదని మూర్ సింఘీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రజత్ మోహన్ వెల్లడించారు. తర్వాత దాన్ని వెత్తివేయడంతో రెరా వంటి వాటిపై దాని ప్రభావం గురించి చర్చ మొదలైంది.
రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ సెక్టార్లో ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ కి అనుమతి లేదు. అంటే రెరాను జీఎస్టీ నుంచి మినహాయించడం వల్ల డెవలపర్లు, గృాఎహ కొనుగోలుదారులకు ఖర్చులు తగ్గుతాయి. ఈ విషయంపై జీఎస్టీ మండలి సానుకూల నిర్ణయం స్థిరాస్తి రంగానికి ప్రయోజనాన్ని చేకూరుస్తుంది అని మోహన్ వివరించారు.


## మార్చి 4న శాంసంగ్ గెలాక్సీ ఎఫ్15 5జీ..



భారత్ మార్కెట్లో తన శాంసంగ్ గెలాక్సీ ఎఫ్15 5జీ ఫోన్‌ను వచ్చేనెల 4న ఆవిష్కరించనున్నది. మీడియాటెక్ డైమెన్సిటీ 6100 + ఎస్వోసీ చిప్‌సెట్ ప్రాసెసర్‌తోపాటు మూడు రంగుల్లో అందుబాటులోకి వస్తుంది. శాంసంగ్ గెలాక్సీ ఎఫ్15 5జీ ఫోన్ యూఎస్బీ -సీ చార్జింగ్ పోర్ట్ ద్వారా 25వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. నాలుగేండ్ల పాటు ఆండ్రాయిడ్, ఐదేండ్ల పాటు సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుం ది. శాంసంగ్ గెలాక్సీ ఏ15 కంటే తక్కువ ధరకే శాంసంగ్ గెలాక్సీ ఎఫ్15 5జీ ఫోన్ లభిస్తుంది. ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్ కార్ట్ ద్వారా విక్రయిస్తారు. యాష్ బ్లాక్, గ్రూవీ వయోలెట్, జాజీ గ్రీన్ కలర్స్ ఆప్షన్లలో లభిస్తుంది.
సూపర్ అమోలెడ్ డిస్ప్లే, ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6100 + చిప్‌సెట్ ప్రాసెసర్‌తో వస్తున్న శాంసంగ్ ఎఫ్15 5జీ ఫోన్ సింగిల్ చార్జింగ్‌తో రెండు రోజుల బ్యాటరీ లైఫ్ కలిగి ఉంటుంది. శాంసంగ్ గెలాక్సీ ఎఫ్15 5జీ ( 15 5) ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరాతో కూడిన ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్, సింగిల్ సెల్ఫీ షూటర్‌పై వాటర్ డ్రాప్‌స్టైల్ డిస్ప్లే కలిగి ఉంటుంది. కాల్స్ వచ్చినప్పుడు బ్యాక్ గ్రౌండ్ నాయిస్ తొలగించడానికి వాయిస్ ఫోకస్ అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఫీచర్ వాడారు. దీని ధర రూ.15 వేల లోవు ఉంటుందని భావిస్తున్నారు.

## దేశంలో వ్యాపార అనుకూల వాతావరణం..

### హోం మంత్రి అమిత్ షా ఘనతేనని పారిశ్రామిక ప్రముఖుని కితాబు



దేశంలో శాంతి భద్రతల పరిస్థితిచరిత్రలో మునుపె న్నడూ లేని స్థాయిలో మెరుగుపడింది. ఇది దేశంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు దోహదపడుతోంది. విదేశీ పెట్టుబడులు భారీగా దేశానికి వస్తున్నాయి. దేశీయ వ్యాపారులు కూడా పారిశ్రమలు నెలకొల్పేందుకు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. ఈ దిశగా హోం శాఖ మంత్రి అమిత్ షా తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాల పట్ల అందరి ప్రశంసలు అందుతున్నాయి. దేశంలో శాంతి భద్రతల పరిస్థితి చరిత్రలో మునుపెన్నడూ లేని స్థాయిలో మెరుగుపడింది. ఇది దేశంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు దోహదపడుతోంది. విదేశీ పెట్టుబడులు భారీగా దేశానికి వస్తున్నాయి. దేశీయ వ్యాపారులు కూడా పారిశ్రమలు నెలకొల్పేందుకు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. ఈ దిశగా హోం శాఖ మంత్రి అమిత్ షా తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాల పట్ల అందరి ప్రశంసలు అందుతున్నాయి. టీవీ9 నెట్‌వర్క్ నిర్వహించిన వాట్ ఇండియా థింక్స్ టుడే వేదికగా ఇదే అభిప్రాయాన్ని ప్రముఖ ఫైనాన్స్ రంగ సంస్థ వూనావాలా ఫిన్‌కార్ప్‌ా అభయ్ భూతాడ వ్యక్తంచేశారు. గత కొన్నేళ్లుగా దేశంలో వ్యాపార అనుకూల వాతావరణం నెలకొంటోందని ఆయన సంతృాఎప్తి వ్యక్తంచేశారు. హోం శాఖ మంత్రి అమిత్ షాపై ప్రశంసల జల్లుకురిపించారు .పెట్టుబడులు రావాలంటే అనుకూలమైన వ్యాపార వాతావరణాన్ని కల్పించడమే కాకుండా, శాంతి భద్రతల పరిక్షణ, వ్యక్తుల భద్రత చాలా ముఖ్యమని అభయ్ భూతాడ అన్నారు. శాంతి భద్రతలు పటిష్టంగా లేకుండా ఏ దేశమూ వురోగమించదని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా బలమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని కొనియాడారు. దేశంలో భద్రత, శాంతి, సామరస్యం నెలకొనేందుకు దేశ భద్రతతో పాటు దేశ పౌరుల వ్యక్తిగత భద్రత కోసం అమిత్ షా కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారని.. దీని పట్ల అయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## గూగుల్ సంచలన నిర్ణయం.. గూగుల్ పే క్లోజ్..!




యూపీఐ పేమెంట్ చేయాలంటే ముందుగా మనకు గుర్తొచ్చేవి.. ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం. ఈ నేపథ్యంలోనే సెంట్రల్ బ్యాంకులు ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ చెల్లింవులు వైపు దృాఎష్టి సారిస్తున్నాయి. అంతేకాకుండా భారత్ తన యూపీఐ పేమెంట్స్ వ్యవస్థను విజయవంతంగా అమలు చేసింది. అలానే ఇతర దేశాలకు కూడా విస్తరింపజేస్తోంది.
ఇందులో భాగంగానే గూగుల్ తన పేమెంట్స్ యాప్ గూగుల్ పేను అనేక దేశాల్లో అందుబాటులోకి తీసుకొచ్చింది. మొదటిలో క్యాష్బ్యాకులు కూడా కస్టమర్లకు వచ్చేది. అయితే ప్రస్తుతం గూగుల్ పే తన సేవలను అమెరికాలో నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. యాప్ యూసేజ్ సులభతం చేయడానికి, వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు గూగుల్ ప్రకటించింది.
దీంతో అమెరికాలోని వినియోగదారుల వాలెట్కు నగదు బదిలీ చేయబడుతుందని సంస్థ పేర్కొంది. తిరిగి గూగుల్ పే యాప్ జూన్ 4, 2024 నుంచి అందుబాటులో ఉంటుందని వినియోగదారులకు వెల్లడించింది. నిజానికి అమెరికాలో గూగుల్ పే వినియోగం కంటే గూగుల్ వాలెట్ వినియోగించే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. ట్రాన్సిట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, స్టేట్ ఐడీలతో పాటు ట్యాప్ పేమెంట్స్ కోసం గూగుల్ వాలెట్ విజయవంతగా కొనసాగుతోంది.
అయితే గూగుల్ పేకు అమెరికాతో పాటు ఇండియా, సింగవూర్లో భారీగా యూజర్లు ఉన్నారు. గూగుల్ పే సేవలు భారత్, సింగవూర్లో యధావిధిగా కొనసాగతాయని గూగుల్ ప్రకటించింది. భారత్లో గూగుల్ పే కస్టమర్లు భారీగానే ఉన్నారు.
యూపీఐ యాప్స్‌ భారత్లో మొదటి స్థానంలో ఫోన్ పే ఉండగా.. ఆ తర్వాతి స్థానంలో గూగుల్ పే ఉంది. ఇక యూపీఐ పేమెంట్లలో ప్రపంచంలోనే భారత్ మొదటి స్థానంలో ఉంది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ () లావాదేవీలలో అసాధారణమైన పెరుగుదలను భారత్ నమోదు చేసింది.
మన దేశంలో డిజిటల్ పేమెంట్స్ డిసెంబర్ 11, 2023 నాటికి 8,572 కోట్లకు చేరుకుంది. ఇది డిజిటల్ లావాదేవీల వైపు గణనీయమైన మార్పును తెలియజేస్తుంది. ఈ వృాఎద్ధి పెద్ద ట్రెండ్లో భాగం, లావాదేవీలు 2017-18లో 92 కోట్ల నుండి 2022-23 లో 8,375 కోట్లకు పెరిగాయి. వాల్యూమ్ పరంగా 147% వార్షిక వృాఎద్ధి రేటు ()ని ఉంది.. యూపీఐ పేమెంట్లు 2017-18లో రూ.1 లక్ష కోట్లు ఉండగా.. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.139 లక్షల కోట్లకు చేరింది.

## విన్‌ఫాస్ట్ ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రిక్ వెహికల్ ఫెసిలిటీ




తూత్తుకుడి వియత్నాం ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ విన్ఫాస్ట్, భారతదేశం లోని తమిళనాడు రాష్ట్రంలో తన మొదటి ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రిక్ వెహికల్ తయారీ కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించింది. ఈ మైలురాయి ప్రాజెక్ట్, సుమారు 3,500 మంది స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలను సృాఎష్టించడం, ప్రపంచ హరిత రవాణా వ్యూహంలో విన్ఫాస్ట్ యొక్క సామర్థ్యాన్ని మరియు బలమైన నిర్ణయాన్ని ధృాఎవీకరిస్తుంది.
శంకుస్థాపన కార్యక్రమంలో తమిళనాడు ముఖ్యమంత్రి తిరు ఎంకే . స్టాలిన్; తిరు డాక్టర్ టిఆర్బి. రాజా, పరిశ్రమల మంత్రి, తమిళనాడు ప్రభుత్వం; తిరు వి అరుణ్ రాయ్ ఐఎఎస్, పరిశ్రమల కార్యదర్శి, పార్ల మెంటు సభ్యుడు- తూత్తుకుడి నియోజకవర్గం; రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు (తమిళనాడు శాసనసభ సభ్యులు), రాష్ట్ర ప్రభుత్వం నుండి సీనియర్ ప్రతినిధులు మరియు విన్ఫాస్ట్ ఇండియా నాయకత్వ బృాం దం. తదితరులు పాల్గొన్నారు.
స్టేట్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్ ఆఫ్ తమిళనాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్లో 400 ఎకరాల విస్తీర్ణంలో, ఎలక్ట్రిక్ వాహన సౌకర్యం 5 సంవత్సరాలలో 500 మిలియన్ల మొత్తం ప్రారంభ పెట్టుబడిని కలిగి ఉంది, దీని సామర్థ్యం సంవత్సరానికి 150,000 వాహనాలు. దీనివల్ల స్థానికంగా 3,000 నుంచి 3,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ప్రపంచ-ప్రముఖ సరఫరాదారులతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తూనే, స్థానిక ఆర్థిక వృాఎద్ధికి సానుకూలంగా సహకరిస్తూ స్థానికీకరణను ప్రోత్సహించాలని విన్ఫాస్ట్ యోచిస్తోంది.
విన్ఫాస్ట్ ఇండియా సిఈఓ. ఫామ్ సాన్ చౌ, ఈ చారిత్రాత్మక మైలురాయిపై ఇలా వ్యాఖ్యానించారు: తమిళనాడులోని తూత్తుకుడిలో విన్ఫాస్ట్ తన ప్లాంట్కు శంకుస్థాపన చేయడం భారతదేశంలో స్థిరమైన మరియు హరిత చలనశీలత వైపు ఒక ముఖ్యమైన వురోగతి. ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రిక్ వాహనాన్ని స్థాపించడం ద్వారా సదుపాయం, ఉద్యోగ కల్పన, హరిత రవాణా మరియు వ్యూహాత్మక భాగస్వామ్యాలకు కంపెనీ యొక్క నిబద్ధత ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమలో ప్రధాన ఆటగాడిగా విన్ఫాస్ట్ స్థానాన్ని పటిష్టం చేస్తుంది. ఈ మైలురాయి వియత్నాం మరియు భారతదేశం యొక్క బలమైన ఆర్థిక వ్యవస్థల మధ్య బంధాలను బలపరుస్తుంది మరియు విన్ఫాస్ట్ యొక్క అంకితభావాన్ని సున్నాకి నొక్కి చెబుతుంది. ఉద్గార రవాణా భవిష్యత్తు, ఈ ప్రాంతంలో ఆర్థిక వృాఎద్ధి, ఆవిష్కరణ మరియు పర్యావరణ స్థిరత్వానికి వేదికను ఏర్పాటు చేస్తుంది. అన్నారు.
మంత్రి డాక్టర్ టిఆర్బి రాజా మాట్లాడుతూ , విన్ఫుర్ట్ దేశంలోకి ప్రవేశించడం తమిళనాడు ప్రగతిశీల పారిశ్రామిక విధానాలను మరియు ప్రపంచ ఆటోమోటివ్ ఆవిష్కరణ మరియు తయారీ కేంద్రంగా దాని పాత్రను వునరుద్ఘాటిస్తుంది. దేశంలో విన్ఫాస్ట్ యొక్క ప్రతిష్టాత్మక వృాఎద్ధి ప్రణాళికలతో తమిళనాడు సరిపోలుతుంది మరియు జీరో-ఎమిషన్ మొబిలిటీని విస్తృాఎతంగా అందుబాటులోకి తీసుకురావడానికి కట్టుబడి ఉంది. తమిళనాడు ప్రజల స్థానిక ఆర్థిక వురోగతి, ఉద్యోగాల కల్పన మరియు సాంకేతిక నైపుణ్యాల అభివృాఎద్ధికి ఈ ప్రాజెక్ట్ గణనీయంగా దోహదపడుతుందని మేము నమ్ముతున్నామని , విన్ఫాస్ట్ యొక్క గ్లోబల్ విస్తరణ ప్రణాళికలో భారతదేశం కీలకమైన మార్కెట్ను సూచిస్తుంది, ఈ వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న మార్కెట్ అందించిన సంభావ్యతను ఉపయోగించుకుంటుంది. ఈ ప్రాజెక్ట్ విన్ఫాస్ట్ యొక్క ప్రపంచవ్యాప్త పరిధిని ధృాఎవీకరించడమే కాకుండా, వియత్నాంలో ఇప్పటికే ఉన్న ఉత్పాదక సముదాయం మరియు యు.ఎస్ మరియు ఇండోనేషియాలోని భవిష్యత్ ప్లాంట్లలో చేరి, విన్ఫాస్ట్ యొక్క గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ ఎకోసిస్టమ్ను పటిష్టం చేస్తుంద న్నారు

## చెన్నై రెయిన్‌బౌ చిల్డ్రన్స్ హాస్పిటల్ లో

# 3వ ఫెసిలిటీ ఓపెన్ హౌస్



చెన్నై రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ మరియు బర్త్రైట్ బై రెయిన్బో హాస్పిటల్స్, పీడియాట్రిక్స్, ప్రసూతి శాస్త్రం మరియు గైనకాలజీలో ప్రత్యేకత కలిగిన ప్రసిద్ధ ఆసుపత్రుల గొలుసు, చెన్నైలోని అన్నానగర్లో తన 3వ ఆసుపత్రి బహిరంగ సభను నిర్వహించింది. వైద్యులు, శ్రేయోభిలాషులు, రోగులు, యువ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యుల కోసం నక్షత్ర సౌకర్యాన్ని సందర్శించడానికి ఈ కార్యక్రమం నిర్వహించబడింది.
24 సంవత్సరాల వారసత్వంతో, ఈ కొత్త సౌకర్యం సమూహం యొక్క 19వ ఆసుపత్రిని సూచిస్తుంది, పిల్లలు మరియు మహిళలకు అసాధారణమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో దాని నిబద్ధతను మరింత పటిష్టం చేస్తుంది.
ఈ బృాఎందం ప్రస్తుతం చెన్నైలో గిండి మరియు షోలింగనల్లూర్లో ఉన్న రెండు ఆసుపత్రులను నిర్వహిస్తోంది. తాజా అదనంగా, అన్నా నగర్లో, 80 పడకల ఆధునిక పిల్లల మరియు ప్రసూతి ఆసుపత్రి, ఇది చెన్నైలోని రెయిన్బో నెట్వర్క్లో కీలక పాత్ర పోషిస్తూ, ఒక ముఖ్యమైన స్పోక్ హాస్పిటల్గా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రి సమగ్ర పీడియాట్రిక్ మరియు ప్రసూతి సేవలను అందిస్తుంది, ఇందులో పీడియాట్రిక్స్ మరియు ప్రసూతి శాస్త్రంలో 247 కన్సల్టెంట్ నేతృాఎత్వంలోని అత్యవసర సంరక్షణ, ఔట్ పేషెంట్ సేవలు మరియు లెవల్ 3 నియోనాటల్ మరియు పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ సేవలు ఉంటాయి. ఈ ఏడాది మార్చి 1వ వారంలో ఆసుపత్రి తన కార్యకలాపాలను ప్రారంభించనుంది.
అనుభవజ్ఞులైన మరియు నైపుణ్యం కలిగిన కన్సల్టెంట్ల క్రింద అద్భుతమైన సంరక్షణను అందించే ఈ పెద్ద బిల్డ్-టు-సూట్ ఆసుపత్రి ప్రస్తుతం గిండీలో ఉన్న హబ్ హాస్పిటల్లో అందించే సేవలను పూర్తి చేస్తుంది. ప్రసూతి శాస్త్రం మరియు గైనకాలజీతో పాటు, బర్త్రైట్ సంతానోత్పత్తి సంరక్షణను కూడా అందిస్తుంది, ఆరోగ్య సంరక్షణకు రెయిన్బో యొక్క సమగ్ర విధానాన్ని బలోపేతం చేస్తుంది. అసాధారణమైన పేషెంట్ కేర్కు పేరుగాంచిన రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ అధునాతన మౌలిక సదుపాయాలు మరియు రౌండ్-ది-క్లాక్ కన్సల్టెంట్ నేతృాఎత్వంలోని సేవలను కలిగి ఉంది. సమూహం యొక్క తాజా ప్రయత్నం చెన్నై మరియు ఆంధ్ర ప్రదేశ్లోని ఒక భాగానికి చెందిన అధిక జనాభాకు ప్రీమియం ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.
రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ కంచర్ల తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, చెన్నైలోని మా 3వ ఆసుపత్రితో, మా ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను చెన్నై వాసులకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము. బ్రాండ్ ఎథోస్, ఈ సదుపాయం పిల్లలకు ఆకర్షణీయంగా ఉండేలా చైల్డ్ సెంట్రిక్ ఎన్విరాన్మెంట్ మరియు ఓదార్పు ఇంటీరియర్స్ రూపొందించబడింది మరియు మేము ఈ ఏడాది మార్చి 1వ వారం నుండి కార్యకలాపాలను ప్రారంభించబోతున్నాము.

ఈ ఆసుపత్రి విస్తృాఎత కవరేజీని మరియు మెరుగైన ప్రాప్యతను అందించడానికి మా హబ్ మరియు స్పోక్ మోడల్ను మరింత పెంచుతుంది. ఆవశ్యకత ఆధారంగా, మేము నగరంలో మరిన్ని స్పోక్స్ కోసం ప్లాన్ చేస్తాము. అధునాతనమైన, దయతో కూడిన సంరక్షణను అందించడంలో మా నిబద్ధత అంతరాయం కలిగించదు మరియు ఈ ప్రాంతంలోని కుటుంబాల జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేయడానికి మేము ఎదురుచూస్తున్నాము.

## మళ్లీ రూ.63 వేల దగ్గర పసిడి

గ్లోబల్ ఇన్వెస్టర్లు డాలర్ను వదిలి ఎల్లో మెటల్ వైపు మొగ్గు చూపడంతో అంతర్జాతీయ మార్కెట్లో పసిడి ధర పెరిగింది. ప్రస్తుతం, ఔన్స్ (28.35 గ్రాములు) బంగారం ధర 2,046 డాలర్ల వద్ద ఉంది. మన దేశంలో బంగారం ధరల్లో ఎలాంటి మార్పు లేదు. వెండి రేటు కూడా స్థిరంగా ఉంది.
**తెలంగాణలో బంగారం, వెండి ధరలు** : హైదరాబాద్ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర ఛ 57,700 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర ఛ 62,950 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర ఛ 47,210 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్లో ఛ 76,400 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.
**ఆంధ్రప్రదేశ్లో బంగారం, వెండి ధరలు** : విజయవాడలో 1 0 గ్రాముల 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర ఛ 57,700 వద్దకు; 24 క్యారెట్ల బంగారం ధర ఛ 62,950 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర ఛ 47,210 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర ఛ 76,400 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.
**దేశంలోని వివిధ నగరాల్లో పసిడి ధరలు**
చెన్నైలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర ఇవాళ 58,200 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 63,490 కి చేరింది. కోయంబత్తూలోనూ ఇదే రేటు అమల్లో ఉంది. ముంబయిలో 22 క్యారెట్ల బంగారం ధర 57,700 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 62,950 కి చేరింది. వుణెలోనూ ఇదే రేటు అమల్లో ఉంది.
దిల్లీలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 57,850 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 63,100 గా నమోదైంది. జైవుర్, లఖ్నవూలోనూ ఇదే రేటు అమల్లో ఉంది. కోల్కతా 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 57,700 గా, 24 క్యారెట్ల బంగారం ధర 62,950 గా ఉంది. నాగ్పూర్లోనూ ఇదే రేటు అమల్లో ఉంది.
బెంగళూరులో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర ఛ 57,700 గా, 24 క్యారెట్ల బంగారం ధర ఛ 62,950 గా ఉంది. మైసూరులోనూ ఇదే రేటు అమల్లో ఉంది.
కేరళలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 57,700గా, 24 క్యారెట్ల బంగారం ధర 62,950 గా ఉంది. భవనేశ్వర్లోనూ ఇదే రేటు అమల్లో ఉంది.
**ప్రపంచ దేశాల్లో పసిడి ధరలు** : దుబాయ్లో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 51,062.59 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 55,125.03 వద్దకు చేరింది. యుఏఈ, షార్జా, అబుదాబిలో ఇవే రేట్లు అమల్లో ఉన్నాయి. మస్కట్లో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర 52,214.62 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 54,583.11 వద్దకు చేరింది. కువైట్లో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర ఇవాళ ఛ 52,516.43 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర ఛ 55,478.89 వద్దకు చేరింది. మలేసియాలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర ఇవాళ 53,979.03 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 56,061.82 వద్దకు చేరింది. సింగవూర్లో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర ఇవాళ ఛ 52,513.42 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర ఛ 58,128.84 వద్దకు చేరింది. అమెరికాలో 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర ఇవాళ 51,809.56 గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర ఛ 54,296.42 వద్దకు చేరింది.
**ప్లాటినం ధర** : మన దేశంలో 10 గ్రాముల 'ప్లాటినం' ధర ఛ 30 పెరిగి ఛ 23,950 వద్ద ఉంది. హైదరాబాద్, వరంగల్, విజయవాడ, విశాఖపట్నం సహా దేశంలోని ఇతర నగరాల్లోనూ ఇదే ధర అమల్లో ఉంది.
**ధరల్లో మార్పులు ఎందుకు?** : పసిడి, వెండి, ప్లాటినం సహా అలంకరణ లోహాల ధరలు ప్రతిరోజూ మారుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే అనేక పరిణామాల మీద ఈ మార్పులు ఆధారపడి ఉంటాయి. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరగడం లేదా తగ్గడం వల్ల మన దేశంలో ధరలు మారుతుంటాయి. ప్రపంచ మార్కెట్లో అలంకరణ లోహాల రేట్లు పెరగడానికి, తగ్గడానికి చాలా కారకాలు పని చేస్తాయి. ద్రవ్యోల్బణం, ప్రపంచ కేంద్ర బ్యాంకుల వద్ద బంగారం నిల్వలు, వడ్డీ రేట్ల పెరుగుదల లేదా తగ్గుదల, వివిధ జ్యువెలరీ మార్కెట్లలోని డిమాండ్లో హెచ్చుతగ్గులు వంటి ఎన్నో అంశాలు అలంకరణ లోహాల ధరలను ప్రభావితం చేస్తాయి

### 35 కి.మీ మైలేజీ గల కారు

## దరను తగ్గించిన మారుతి

మారుతి సుజుకి తన ఆల్టో కె 10 మోడల్లోని కొన్ని వేరియంట్లపై మంచి తగ్గింవును అందిస్తోం పలు వేరియంట్ల ధరలపై దాదావు రూ.5 వేలు తగ్గాయి. దీంతో ఈ వేరియంట్ల ధరలు ప్రస్తుతం రూ.5.56 లక్షలు, రూ.5.85 లక్షల (ఎక్స్ షోరూమ్) ధరలో అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ వేరియంట్లు కాకుండా ఆల్టో కె 10కి సంబంధించిన ఇతర వేరియంట్ల ధరలలో ఎటువంటి మార్పులు చేయలేదు. కాగా ఈ మోడల్ బేస్ ధర రూ.3.99 లక్షల నుంచి స్టార్ట్ అయి రూ. 5.96 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ఉంటుంది. ఇకపోతే ఈ హ్యాచ్బ్యాక్ నాలుగు వేరియంట్లలో అందుబాటులో ఉంది. కాగా ఈ ఆల్టో కె 10లో అతి పెద్ద ఫీచర్ ఇంధన సామర్థ్యం గల ఇంజన్. ఇది పెట్రోల్, సిఎన్జీ వంటి రెంటిలో అద్భుతమైన మైలేజీని అందిస్తుంది. ఇందులో 999 1లీటర్ కె సిరీస్ పెట్రోల్ ఇంజన్ను అమర్చింది. ఇది గరిష్టంగా 67 బి శక్తినీ, 89 ఎన్ఎం టార్క్ను ఉత్పత్తి చేయగలదు.
ఇది లీటర్కు 24 కిలోమీటర్లు ప్రయాణం చేయగలదని కంపెనీ చెబుతోంది. అలాగే సిఎన్జీ వేరియంట్ 35 కిలోమీటర్ల మైలేజీ అందిస్తుంది. వీటితో పాటు ఆల్టో కె10లో మరెన్నో అద్భుతమైన ఫీచర్లు ఉన్నాయి. అందువల్ల తగ్గింపు కోసం ఎదురుచూసే వారికి ఇదొక మంచి అవకాశమనే చెప్పాలి.

## బ్యాంక్, పోస్టాఫీస్ ఖాతాదార్లకు అలెర్ట్

### మార్చి 31లోగా ఈ పని చేయకపోతే జరిమానా

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృాఎద్ధి యోజన పెట్టుబడిదార్లకు కీలక అప్డేట్. మీకు వీటిలో ఏదైనా ఖాతా ఉంటే, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా అందులో డబ్బు డిపాజిట్ చేయకపోతే, జరిమానా పరిధిలోకి మీరు రావచ్చు. మీ ఖాతాను యాక్టివ్గా ఉంచడానికి మార్చి 31 వరకు మాత్రమే సమయం ఉంది. కనీస డిపాజిట్ చేయడం మిస్ అయితే మీ ఖాతాను నిలిపేస్తారు. జరిమానా కూడా చెల్లించాల్సి వస్తుంది. అంతేకాదు, పన్ను ఆదాను కూడా మీరు కోల్పోవచ్చు. పీపీఎఫ్, ఎస్ఎస్వై ఖాతాల్లో డిపాజిట్ కోసం చివరి తేదీ మార్చి 31. అంటే.. 2023-24 ఆర్థిక సంవత్సరానికి చివరి తేదీ 2024 మార్చి 31.
**పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో కనీస పెట్టుబడి** : పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ రూల్స్ 2019 ప్రకారం, పిపిఎఫ్ ఖాతాదార్లు ప్రతి ఆర్థిక సంవత్సరం ఖాతాలో కనీసం రూ.500 డిపాజిట్ చేయాలి. కనీస మొత్తం డిపాజిట్ చేయకపోతే, ఆ ఖాతా ను నిలిపేస్తారు. ఖాతా ఇన్-యాక్టివ్గా మారితే, రుణం పాక్షిక ఉపసంహరణ సౌకర్యం రద్దవుతుంది. అలాంటి ఖాతాను పూర్తిగా క్లోజ్ చేయకుండా మీరు మీ పేరు మీద మరో అకౌంట్ ఓపెన్ చేయలేరు.
ఈ రిస్క్ ఎందుకు అనుకుంటే.. ఇన్- యాక్టివ్గా మోడ్లో ఉన్న పిపిఎఫ్ ఖాతాను తిరిగి యాక్టివేట్ చేయవచ్చు. దీని కోసం సంవత్సరానికి రూ.50 జరిమానాచెల్లించాలి. జరిమానాతో పాటు, వార్షిక డిపా జిట్ రూ.500 కూడా డిపాజిట్ చేయాలి. అంటే.. పీపీఎఫ్ ఖాతాను తిరిగి పని చేయిం చడానికి, ఎన్నేళ్లు ఆ అకౌంట్ నిద్రాణ స్థితిలో ఉంటే 550 రూపాయలు చెల్లించాలి.
**సుకన్య సమృాఎద్ధి యోజన ఖాతాలో కనీస పెట్టుబడి** : సుకన్య సమృాఎద్ధి యోజన ఖాతా ఉంటే, ప్రతి సంవత్సరం కనీసం రూ.250 డిపాజిట్ చేయాలి. మీరు ఈ డబ్బును డిపాజిట్ చేయకపోతే, ఖాతా డిఫాల్ట్గా పరిగణిస్తారు. ఖాతాను తిరిగి తెరవాలంటే ఏడాదికి చొప్పున రూ.50 జరిమానా చెల్లించాలి. దీంతోపాటు ఏడాదికి కనీసం రూ.250 చొప్పున డిపాజిట్ చేయాలి. ఎస్ఎస్వై అకౌంట్ ఎన్ని సంవత్సరాలు డిఫాల్ట్ అయితే, అన్ని 300 రూపాయలు (రూ.50 + రూ.250) కట్టాలి.
**పన్ను ఆదా ప్రయోజనం** : మీరు పన్ను చెల్లింవుదారు అయితే.. పీపీఎఫ్, సుకన్య సమృాఎద్ధి యోజన వంటి పథకాల్లో పెట్టుబడి పెట్టడం ద్వారా ఆదాయ పన్ను ఆదా చేసుకునే అవకాశం లభిస్తుంది. ఆదాయవు పన్ను చట్టంలోని సెక్షన్ 80 ప్రకారం, , సుకన్య సమృాఎద్ధి యోజనలో పెట్టుబడులపై ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ. 1.5 లక్షలు వరకు మినహాయింవు లభిస్తుంది. ఈ ప్రయోజనాన్ని పొందడానికి, పన్ను భారాన్ని తగ్గించుకోవడానికి మార్చి 31 లోవు పెట్టుబడి పెట్టాలి.



# మన్ కీ బాత్‌కు మూడు నెలల విరామం

● త్వరలో సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లోకి రానుండటమే కారణం ● ప్రధాని మోదీ వెల్లడి

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతి నెలా చివరి ఆదివారం దేశ ప్రజలనుద్దేశించి చేసే రేడియో ప్రసంగం మన్ కీ బాత్ ఎంతో ప్రజాదరణ పొందిన విషయం తెలిసిందే. వచ్చే రెండు, మూడు నెలల్లో జరగనున్న లోక్సభ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమానికి మూడు నెలల పాటు విరామం ఇస్తున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు.

తాజాగా 110వ ఎపిసోడ్లో ప్రసంగించిన ఆయన.. గతంలో మాదిరిగానే ఈ మార్చిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన 110 ఎపిసోడ్లు ప్రభుత్వంతో ఎటువంటి ప్రమేయం లేకుండా నిర్వహించాం.

దేశ సామూహిక శక్తి, విజయానికి ఈ ప్రసారం అంకితం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది ప్రజల కార్యక్రమమని, ప్రజల కోసం ప్రజలచే రూపుదిద్దుకుందన్నారు.

తదుపరి నిర్వహించేది 111వ ఎపిసోడ్ అని.. ఈ సంఖ్యకు విశిష్టత ఉందన్నారు. ఇంతకంటే గొప్ప విషయమేముంటుందని చెప్పారు. ఇదిలా ఉంటే, 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ మన్ కీ బాత్ కార్యక్రమానికి విరామం ఇచ్చిన విషయం తెలిసిందే.

## దేశంలోనే అతి పొడవైన
# తీగల వంతెన ప్రారంభం..!

### ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ

ద్వారక : దేశంలోనే అతి పొడవైన తీగల వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్లోని ద్వారకలో నేడు ప్రారంభించారు. 2.3 కిలోమీటర్ల పొడవున్న దీనికి సుదర్శన్ సేతు అని పేరు పెట్టారు. ఇది ఓఖా ప్రాంతాన్ని బెట్ ద్వారకాతో అనుసంధానిస్తుంది. ద్వారకాదీశ్ ఆలయ సందర్శనకు వచ్చే యాత్రికులకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మొత్తం రూ.979 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు. 2017 అక్టోబర్లో మోదీ ఈ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మొత్తం 27.20 మీటర్ల వెడల్పుతో నాలుగు వరుసలతో నిర్మించిన ఈ బ్రిడ్జి 2.5 మీటర్ల వెడల్పైన ఫుట్పాత్ కూడా ఉంది. దీనిపై రెండు వైపులా భగవద్గీత శ్లోకాలు, శ్రీకృష్ణుడి చిత్రాలు ఉంచారు.

ఈ వంతెనపై పలు చోట్ల సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి ఒక మెగావాట్ విద్యుత్తు ఉత్పత్తి చేయనున్నారు. ద్వారకా పట్టణానికి ఓఖా పోర్టు దాదావు 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడి బెట్ ద్వారకా ద్వీపంలో ఉన్న ద్వారకాదీశ్ ఆలయంలో ప్రధాని పూజలు చేయనున్నారు. గుజరాత్



(రాజ్కోట్), ఆంధ్రప్రదేశ్ (మంగళగిరి), పంజాబ్, ఉత్తర్ప్రదేశ్లో నూతనంగా నిర్మించిన ఎయిమ్స్ను ప్రధాని ప్రారంభించారు.. వీటి నిర్మాణానికి కేంద్రం రూ.6,300 కోట్లు వెచ్చించింది.

## గిరిజనుల అభివృద్ధి
# బిజెపితోనే సాధ్యం

● చత్తీస్ఘడ్ కాస్త ముందుగా ఏర్పడింది ● తెలంగాణ రాష్ట్రం ఆలస్యమైంది ● 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో గిరిజనులకు జరిగింది ఏమి లేదు ● చత్తీస్ఘడ్ సీఎం విష్ణుదేవ్ సాయ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గిరిజనుల అభివృఎద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమని చత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ తలపెట్టిన ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా భద్రాచలంలో జరిగిన బిజెపి విజయ సంకల్ప యాత్రలో ఛత్తీస్గడ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. పవిత్ర పుణ్యక్షేత్రమైనటువంటి భద్రాచలం నుంచి విజయసంకల్ప యాత్ర ప్రారంభించడం నా అదృఎష్టంగా భావిస్తున్నానని, చత్తీస్గడ్, తెలంగాణ రెండు రాష్ట్రాలు కొత్తగా ఏర్పడినవేనన్నారు. చత్తీస్ఘడ్ ముందుగా ఏర్పడిందని, తెలంగాణ కొంచెం ఆలస్యంగా ఏర్పడిందని అన్నారు. శ్రీ రామచంద్రమూర్తి తల్లి అయిన కౌసల్యదేవి జన్మస్థానం ఛత్తీస్గఢ్ రాష్ట్రం. చత్తీస్గఢ్ ముఖ్యమంత్రి గా విధులు నిర్వహిస్తున్న నేను కూడా ఒక గిరిజనుడనేనని స్పష్టం చేశారు. ఈ నియోజకవర్గ నుంచి విజయ సంకల్ప యాత్ర ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నరేంద్ర మోడీ అంటే అభివృఎద్ధి.. అభివృఎద్ధి అంటే నరేంద్ర మోడీ అతిపెద్ద పార్టీగా ఉన్నటువంటి బిజెపి దేశాన్ని సమర్థవంతంగా పాలిస్తుందన్నారు. అతి చిన్న కార్యకర్తలు, ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రులు, రాష్ట్రపతులు అవ్వడం అనేది కేవలం ఒక బీజేపీ పార్టీతోనే సాధ్యం.

నేను కూడా ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఈరోజు ముఖ్యమంత్రి అయ్యాను అంటే బిజెపి పార్టీ గొప్పతనం అని అన్నారు. ఒక గిరిజనుడైన నేను ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యాను. ఆదివాసి మహిళను కూడా రాష్ట్రపతిని చేసిన ఘనత కేవలం భారతీయ జనతా పార్టీ ఘనతనే అని అన్నారు. ఆదివాసీల అభివృఎద్ధి కేవలం బిజెపితో మాత్రమే సాధ్యమని, అటల్ బిహారీ వాజ్ పేయి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు నేను చత్తీస్గడ్ రాష్ట్రం నుంచి పార్లమెంటు సభ్యునిగా పనిచేశాను. చత్తీస్గడ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా ఇలా అనేక రాష్ట్రాలలో కూడా కోట్ల మంది ఆదివాసీల అభివృఎద్ధికి పనిచేస్తున్న పార్టీ బిజెపి.

ప్రతి పేదవాని అభివృఎద్ధి కోసం నిబద్ధతతో పనిచేసే పార్టీ బిజెపి. అలాగే బిజెపి పార్టీ ప్రవేశపెట్టే ప్రతి పథకం కూడా గిరిజనులకు, నిరుపేదలకు ఉపయోగపడేదన్నారు. 60 ఏళ్ళు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలు పేదలకు అందలేదు. నరేంద్ర మోడీ ఇచ్చిన మాట ప్రకారం ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం నిరుపేదలకు, గిరిజనులకు ఉపయోగకరంగా మారుతున్నదన్నారు.



## రేవంత్ రెడ్డి వైపు
# హై కమాండ్ చూపు

● ఎన్నికలపై దృష్టి ● పొరుగు రాష్ట్రంలో అడుగు పెట్టాలంటున్న అధిష్టాన వర్గం ● పార్టీ శ్రేణుల్లో జోష్ నింపే దిశగా కసరత్తు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం పూర్తి భరోసాతో ఉంది. అదే స్థాయిలో ఆంధ్రప్రదేశ్లో కూడా ఊపు తేవాలని ప్రయత్నాలు ప్రారంభించింది. అందువల్లనే తెలంగాణ ముఖ్యమంత్రిని ఏపీ పార్టీ పరిణామాలపై కూడా దృఎష్టి పెట్టాల్సిందిగా సూచించింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో తనదైన ముద్ర వేస్తున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇదే క్రమంలో ఏపీలో కూడా కాంగ్రెస్ పార్టీ నిలదొక్కుకునేలా చూడాలంటూ ఆ పార్టీ అధిష్టానం నుంచి రేవంత్ కు సూచనలు వచ్చినట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయాలని అగ్రనేతలు సూచించారంటున్నారు. మరోవైపు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్లను నియమించింది. రెండు తెలుగు రాష్ట్రాల బాధ్యతను రేవంత్ కు అప్పగించింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. పార్టీలో ఇంత క్రమశిక్షణ ఉంటుందని తాము గతంలో ఎన్నడూ ఊహించలేదని సీనియర్ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు.

ఏపీపై రేవంత్ దృఎష్టిపెడితే కొంత మార్పు చోటుచేసుకునే అవకాశం ఉంటుందంటున్నారు. అక్కడి ముఖ్యమంత్రి జగన్ తో పోల్చుకుంటే రేవంత్ ప్రసంగం చాలా దూకుడుగా ఉండటంతోపాటు పంచ్ డైలాగులు ఉంటాయి. కాంగ్రెస్ పార్టీ ప్రచార సభల్లో రేవంత్ పాల్గొంటే ఏపీలో ఉన్న అతని అభిమానులతోపాటు యువతలో కూడా మార్పు వస్తుందని, వారంతా కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రత్యేక హోదా, రాష్ట్ర విభజన హామీల విషయంలో ఏపీకి అనుకున్నంత సహాయం కేంద్రం నుంచి అందడంలేదనే విమర్శలు వస్తున్నాయి.

ఏపీ అభివృఎద్ధి చెందాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండాలని ఆ రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు షర్మిల అంటున్నారు. ఆమె ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ ను టార్గెట్ గా చేసుకొని రాజకీయం చేస్తున్నారు. రేవంత్ ఏపీలోకి అడుగుపెడితే జగన్ ను టార్గెట్ చేసుకుంటారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అదే క్రమంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు విషయంలో ఎలా స్పందిస్తారనేది కూడా ఉత్కంఠగా మారింది. రేవంత్ కూడా షర్మిల బాటలోనే పయనిస్తారా? విపక్షాలపై పదునైన పదజాలంతో విరుచుకుపడతారా? అన్నది తెలియాలంటే కొద్దిరోజులు వేచి చూడాల్సిందే.

### విజయ సంకల్ప యాత్రకు అనూహ్య స్పందన

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విజయ సంకల్ప యాత్రకు ప్రజల నుండి అనూహ్యస్పందన లభిస్తుందని కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల అన్నారు విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన బిజెపి విజయ సంకల్ప యాత్రలో కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాల పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు చేయడంతో సామాన్య ప్రజలకు కూడా రాజకీయంగా అవకాశాలు ఏర్పడ్డాయన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ఆదేశాలు ఏనాడు పట్టించుకోలేదని, బిజెపి ఆధ్వర్యంలో ఏదైనా ఒక ఆదేశం జారీ అయితే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఒకే విధంగా ఉంటుందన్నారు.

అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట, 370 ఆర్టికల్ రద్దు చేయడం గొప్ప చారిత్రాత్మక ఘట్టాలు. తెలంగాణాలో బీజేపీ విజయ సంకల్ప యాత్రతో మంచి స్పందన వచ్చిందన్నారు. నరేంద్ర మోడీ నేతృఎత్వంలో దేశ వ్యాప్తంగా పారదర్శక పాలన కొనసాగిస్తున్నాం. అయోధ్యలో రామమందిరం నిర్మాణం పూర్తి చేశాం అని అన్నారు. మోడీ నేతృత్వంలో భారత్ వికసిస్తుందని, మరోసారి మోడీ బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు.

# అధ్యక్ష అభ్యర్థి రేసులో ట్రంప్ జోరు

● ఇప్పటికే పలు రాష్ట్రాల ప్రైమరీల్లో గెలుపు ● తాజాగా దక్షిణ కరోలినాలోనూ విజయం ● సొంత రాష్ట్రంలోనూ నిక్కీ హేలీకి ఓటమి ● జో బైడెన్, ట్రంప్ మధ్య మరోసారి హోరా హోరీ తప్పదు

వాషింగ్టన్: రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో డోనాల్డ్ ట్రంప్ దూసుకెళ్తున్నారు. తాజాగా జరిగిన దక్షిణ కరోలినా ప్రైమరీ ఎన్నికల్లోనూ విజయం సాధించారు. సొంత రాష్ట్రంలోనూ నిక్కీ హేలీకి ఓటమి తప్పలేదు. ఇప్పటికే న్యూ హాంప్షైర్, నెవడా, ఐయోవా, వర్జిన్ ఐలాండ్స్లో ట్రంప్ గెలుపొందారు. ఇప్పటికీ హేలీ పోటీ నుంచి వైదొలగడానికి అంగీకరించడం లేదు. మార్చి 5న పలు రాష్ట్రాల్లో జరిగే ప్రైమరీల్లోనూ తాను రేసులో ఉంటానని ప్రకటించారు. ఇప్పటి వరకు ఉన్న ఫలితాల ప్రకారం రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో జో బైడెన్, ట్రంప్ మధ్య మరోసారి హోరాహోరీ పోటీ తప్పదనే విశ్లేషణలు వెలువడుతున్నాయి.



రిపబ్లికన్ పార్టీ ఇప్పుడున్నంత ఐక్యంగా మునుపెన్నడూ లేదని ట్రంప్ అన్నారు. తాజా ఆధిక్యం తర్వాత మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు. చాలా కాలం నుంచి దక్షిణ కరోలినాలో రిపబ్లికన్లకు మంచి పట్టుంది. గతంలో నిక్కీ హేలీ ఈ రాష్ట్రానికి గవర్నర్గా పనిచేశారు. అయినప్పటికీ.. తాజా ప్రైమరీలో ఆమెకు మద్దతు కరవైంది. గవర్నర్గా ఆమె చాలా మంచి పనులు చేసినప్పటికీ.. జాతీయ స్థాయి వ్యవహారాలను మాత్రం ఆమె ట్రంప్ కంటే మెరుగ్గా నిర్వహించలేరని భావిస్తున్నట్లు కొంతమంది అభిప్రాయపడ్డారు.

## తెలంగాణలో అభివృద్ధి పనులకు
# శంకుస్థాపన చేయనున్న మోదీ

● ఈ నెల 26న దేశవ్యాప్తంగా 500కు పైగా అమృత్ భారత్ స్టేషన్లు, ● 1,500 రైల్ ఫ్లై ఓవర్లు/అండర్ పాస్‌లకు భూమిపూజ/జాతికి అంకితం చేయనున్న ప్రధాని మోదీ ● తెలంగాణలో రూ. 230 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు ● తెలంగాణకు ప్రాజెక్టుల మొత్తం విలువ దాదాపు రూ. 621 కోట్లు ● ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ధన్యవాదాలు తెలిపిన కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి:2014 లో మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టిననాటి నుంచి రైల్వేలలో దేశం ఘననీయమైన పురోగతి సాధిస్తూ వస్తోంది. కొత్త రైల్వేలైన్లతో పాటు, రద్దీ ఎక్కువగా ఉన్న మార్గాలలో డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ లైన్ల నిర్మాణం అత్యంత వేగంగా సాగుతోంది. అంతేకాకుండా, రైల్వేలలో 100 శాతం విద్యుద్దీకరన సాధన లక్ష్యంగా పని చేస్తున్న భారతీయ రైల్వే ఆ దిశగా చేపట్టిన పనులు పెద్దఎత్తున పురోగతి సాధించాయి. నరేంద్రమోదీ నేతృఎత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇంతవరకూ రైల్వే సౌకర్యం లేని అనేక ప్రాంతాలకు కొత్తగా రైల్వే ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాయి. రైల్వే ప్రమాదాలను నివారించడానికి గార్డు లేని రైల్వే క్రాస్ లను పూర్తిగా తొలగించింది. వీటితోపాటుగా రైల్వే క్రాస్ ల వద్ద రద్దీని నివారించడానికి వీలుగా అవసరాన్ని బట్టి రైల్ ఫ్లై ఓవర్లను, రైల్ అండర్ పాస్ లను నిర్మిస్తూ వస్తోంది. అంతేకాకుండా, స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన కవచ్ వ్యవస్థను దేశవ్యాప్తంగా అన్ని రైల్వే జోన్ లలో అమలు చేసే పనులు వేగంగా సాగుతున్నాయి. దేశవ్యాప్తంగా అనేక రైళ్ల గమ్యస్థానాలను పొడిగించడమే కాకుండా, వందేభారత్, అమృఎత్ భారత్ వంటి ఆధునిక కాలపు రైళ్లను కూడా ప్రవేశపెట్టడం జరిగింది.

రైళ్లు, రైల్వే లైన్ల విస్తరణ మీద మాత్రమే కాకుండా రైల్వేస్టేషన్లను ఆధునీకరించి, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రయాణికులకు అత్యాధునిక సౌకర్యాలను కల్పించాలని మోదీ ప్రభుత్వం సంకల్పం తీసుకుంది. అందులో భాగంగా అమృఎత్ భారత్ స్టేషన్ల పేరిట నూతన పథకాన్ని ప్రారంభించిన భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా ఉన్న అనేక రైల్వేస్టేషన్లను ఆధునీకరించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. తెలంగాణలో కూడా 40 రైల్వేస్టేషన్లను అమృఎత్ భారత్ స్టేషన్లుగా అభివృఎద్ధి చేయాలని భావించిన రైల్వేశాఖ మొత్తం రూ. 2,245 కోట్ల నిధులను కేటాయించింది.

ఈ 40 అమృత్ భారత్ రైల్వేస్టేషన్లకు గాను, గత ఆగస్టు నెలలో 21 అమృఎత్ భారత్ స్టేషన్లలో రూ. 894 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన అభివృఎద్ధి పనులకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపన చేయడం జరిగింది. ఇప్పుడు మరో 15 అమృత్ భారత్ స్టేషన్లలో రూ. 230 కోట్లకు పైగా నిధులతో చేపట్టనున్న పలు అభివృఎద్ధి పనులకు ఈ నెల 26 న ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారు శంకుస్థాపన చేయనున్నారు.

# సైబర్ క్రైమ్ పోలీసులకు షర్మిల ఫిర్యాదు
## 8 మందిపై కేసు నమోదు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. సామాజిక మాధ్యమాల్లో తనపై దుష్ప్రచారం జరుగుతుందని ఫిర్యాదు చేశారు. తనను కించపరిచే విధంగా పోస్టులు పెడుతున్నారని వాపోయారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇలా కొందరు సామాజిక మాధ్యమాల్లో అసభ్య కామెంట్లు పెడుతున్నారని కొందరిపై ఫిర్యాదు చేశారు. నటి శ్రీరెడ్డి, మేదరమెట్ల కిరణ్కుమార్, మహ్మద్ రెహ్మత్ పాషా, రమేశ్ బులగాకుల, వర్రా రవీందర్ రెడ్డి, పంచ్ ప్రభాకర్, సేనాని, ఆదిత్య, సత్యకుమార్ మొత్తం 8 మందిపై ఫిర్యాదు చేశారు. వారిపై తక్షణమే చర్యలు చేపట్టాలని లేకపోతే తనకు చాలా నష్టం చేకూర్చారని తెలిపారు. సొంత అన్నతోనే విభేదాలు పెట్టుకున్నానని, చంద్రబాబుతో చేతులు కలిపి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నానని, ఇలా తన గౌరవాన్ని అవమానించేలా వాళ్లు విమర్శిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళలను అప్రతిష్ఠపాలు చేసేలా యూట్యూబ్ ఛానెళ్లు నడుపుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు షర్మిల రెండు ఫిర్యాదులు చేశారు. దీనిపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు స్పందించి కేసు నమోదు చేసుకున్నారు. షర్మిల భర్త అనిల్ ఫిర్యాదు చేశారని సమాచారం. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తామన్నారు.

## మల్కాజ్ గిరి ఎంపీ సీట్‌కై
## డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి ఓసి సంఘం మద్దతు

### డాకా రెడ్డికి సిటీవ్వాలని సీఎం రేవంత్‌కు విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని ఖరారు చేయాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి అగ్రవర్ణాల పేదల సమితి విజ్ఞప్తి చేసింది. తెలంగాణ ప్రత్యేక ఉద్యమం అస్తిత్వానికి ప్రతీకగా కొనసాగుతున్న నేపథ్యానికి ఆవిష్కరిస్తూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని పేర్కొంటూ మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చిన తెలంగాణ సీఎం ఎనుముల రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. భారత దేశంలో అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజ్ గిరి. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధిక శాతం ఓటర్లు అగ్రవర్ణాల వారే ఉన్నారని, మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తూనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి నియంత్రత్వ ప్రభుత్వాన్ని ప్రజలకు విముక్తి చేశారు. మల్కాజ్ గిరి నియోజకవర్గంలో ఎక్కువ శాతం జనాభా అగ్రకులాలదే. అయితే మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి అగ్రవర్ణానికి చెందిన (రెడ్డి సామాజిక వర్గం) నేతనే ఎంపీగా గెలుపొందాల్సిన అవసరం ఉంది. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన దాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సామాజిక స్పృఎహ గల విద్యార్థిగా ఇతర విద్యార్థులకు ఆదర్శంగా ఉండి రెడ్డి హాస్టల్లో నివాసముంటూ ఉన్నత విద్యను అభ్యసించారు. ఎన్. ఎస్. యు. ఐ విద్యార్థి నాయకునిగా ప్రారంభమైన దాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రాజకీయ చైతన్యం యువజన కాంగ్రెస్ నాయకునిగా పదవులు నిర్వహిస్తూ క్రమశిక్షణ గల నాయకునిగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నేపథ్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, 2004 ఎన్నికల్లో అదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పరిశీలకులుగా, 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ (పిసిసి) సంయుక్త కార్యదర్శిగా పనిచేశారని సీఎం రేవంత్ రెడ్డికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. కాంట్రాక్ట్ రంగంలో తన వ్యాపారాన్ని కొనసాగిస్తూ సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి తోడ్పడవై అన్నట్లు తన సొంత నిధులతో గత 30 ఏళ్లకు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమాన్ని పిలువునిచ్చిన చురుకుగా పాల్గొంటూ తన వంతు బాధ్యతగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృఎషి చేస్తున్న దాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం ఇప్పించాలని కోరుచున్నాము. అగ్ర వర్ణాల పేదల పక్షాన సైతం (ఈ డబ్ల్యూ ఎస్) వారికి ఎంతో సేవ చేస్తున్న దాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని గెలిపించుకునేందుకు కృఎషి చేస్తామనీ ఈ సందర్భంగా సీఎంకు అందజేసిన వినతిపత్రంలో వివరించారు. గత ఎన్నికల్లో అగ్రవర్ణాల పేదలు మూకుమ్మడిగా ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పూర్తి మద్దతు ప్రకటించామని తద్వారని గెలువు సునాయాసమైందని పేర్కొంటూ త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని మల్కాజ్ గిరి పార్లమెంట్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఆ నోటీసులు రద్దు చేయండి
# సీబీఐకి బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సీబీఐకి లేఖ రాశారు. సీఆర్పీసీ సెక్షన్ 41 కింద తనకు జారీ చేసిన నోటీసులను రద్దు కానీ, ఉపసంహరణ కానీ చేయాలని ఆమె లేఖలో కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 6 వారాల పాటు పార్టీ సమావేశాల్లో పాల్గొంటానని.. ఫిబ్రవరి 26వ తేదీన విచారణకు హాజరుకాలేనని ఆమె పేర్కొన్నారు. సీబీఐకి ఏవైనా ప్రశ్నలకు సమాధానం, సమాచారం కావాలనుకుంటే వర్చువల్ పద్ధతిలో హాజరయ్యేందుకు అందుబాటులో వుంటానని కవిత వెల్లడించారు. ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు వున్నందున ఈ నెల 26న విచారణకు హాజరుకావడం సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు. తనకు సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద నోటీసులు ఇవ్వడం సబబు కాదని కవిత పేర్కొన్నారు. 2022 డిసెంబర్లో అప్పటి ఐవో తనకు ఇదే తరహాలో సెక్షన్ 160 కింద నోటీసులు ఇచ్చారని.. అప్పటి నోటీసుకు ప్రస్తుత సెక్షన్ 41ఏ పూర్తి విరుద్ధంగా వుందని ఆమె తెలిపారు. ఏ పరిస్థితుల్లో తనకు సెక్షన్ 41ఏ కింద నోటీసులు ఇచ్చారో స్పష్టత లేదని.. పార్లమెంట్ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈ నోటీసు ఇవ్వడం అనేక ప్రశ్నలకు తావునిస్తోందని కవిత ఆరోపించారు. తనకు ఎన్నికల ప్రచార బాధ్యతలు ఉన్నందున ఢిల్లీకి పిలవడం అనేది అ ప్రక్రియకు అవరోధం కలిగిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి గతంలో ఈడీ జారీ చేసిన నోటీసులకు సుప్రీంకోర్టును ఆశ్రయించానని , ఆ కేసు సుప్రీంకోర్టు పరిధిలో వుందన్నారు. దీంతో తనను విచారణకు పిలవబోమని అదనపు సొలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చారని.. ఇది సీబీఐకి కూడా వర్తిస్తుందన్నారు. సీబీఐ దర్యాప్తునకు తప్పకుండా సహకరిస్తానని కవిత స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 6 వారాల పాటు పార్టీ సమావేశాల్లో పాల్గొంటానని.. ఫిబ్రవరి 26వ తేదీన విచారణకు హాజరుకాలేనని ఆమె పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్‌కు మరో షాక్
## కాంగ్రెస్‌లో చేరిన డిప్యూటీ మేయర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలో బీఆర్ఎస్ కు వరుసగా షాకులు తగులుతున్నాయి. చాలా మంది నేతలు కారు దిగిపోతున్నారు. హస్తం గూటికి చేరుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో గులాబీ పార్టీకి మరో షాక్ తగిలింది. గ్రేటర్ హైదరాబాద్ లో గులాబీ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత కాంగ్రెస్ లో చేరారు. ఆమె భర్త బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ స్టేట్ ఛైర్మన్ శోభన్ రెడ్డి కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇలా కీలక నేతలు బీఆర్ఎస్ ను వీడి షాకిచ్చారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్ ఛార్జ్ దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్ లోకి పలువురు నేతలు చేరారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత , శోభన్ రెడ్డి దంపతులకు ఆమె కాంగ్రెస్ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ లో తెలంగాణ ఉద్యమ నాయకులకు న్యాయం జరగడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై పరోక్షంగా విమర్శలు చేశారు. బీఆర్ఎస్ అధిష్టానం తీరుపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ లో నేతలపై చేరికలపై రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధిష్టానం తీరుపై విమర్శలు చేశారు. గులాబీ పార్టీలో అవమానాలు భరించలేక చాలా మంది ఆ పార్టీని వీడుతున్నారని తెలిపారు.

# లోకేశ్‌ను ఏదైనా చేస్తారన్న భయంతోనే అలా అన్నా



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర సందర్భంగా ఓ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యల వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. లోకేశ్ యువగళం పాదయాత్ర చేస్తానన్నప్పుడు ఓ తల్లిగా తాను వద్దని చెప్పానని వెల్లడించారు. మానవత్వం మచ్చుకు కూడా లేని రాక్షసులు తనను ఏదైనా చేస్తారన్న భయంతోనే అలా అన్నానని వివరించారు. కానీ లోకేశ్ అడుగు ముందుకే వేశాడని గుర్తుచేసుకున్నారు.

అమ్మా నేను ఇంట్లో కూర్చున్నా వాళ్లు ఏమైనా చేయగలరు, తెలుగుదేశం పార్టీకి ఇప్పుడు నా అవసరం ఉందంటూ పాదయాత్ర చేశాడని నారా భువనేశ్వరి వెల్లడించారు. కార్యకర్తలే తనకు అండ అని చెప్పాడని, ఇప్పుడు మీ అందరినీ చూస్తుంటే ఆ నిర్ణయం కరెక్టేననిపిస్తోందని పేర్కొన్నారు. దేశాన్ని కాపాడడానికి చాలా కుటుంబాల నుంచి సైన్యంలోకి వెళుతుంటారని, లోకేశ్ ను కూడా అలాంటి ఓ సైనికుడిగానే భావించానని వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ కు నా బిడ్డ అవసరం ఉందని, అతడు ఆంధ్రప్రదేశ్ ను కాపాడతాడని నాకు నమ్మకం ఉందని తెలిపారు. నాకు మా ఆయనపై ఎంత నమ్మకం ఉందో, నా బిడ్డ మీద కూడా అంతే నమ్మకం ఉంది. అతడు తప్పకుండా మీ అందరినీ ముందుకు తీసుకెళతాడని విశ్వసిస్తున్నానని స్పష్టం చేశారు.


# పనితీరు సరిగా లేకుంటే మార్చేస్తా

- టికెట్లు వచ్చేశాయనే నిర్లక్ష్యం తగదు
- గెలుపే లక్ష్యంగా పార్టీ అభ్యర్థుల ఎంపిక
- అభ్యర్థుల పనితీరుపై ప్రతివారం సర్వే చేస్తా
- అన్నింటికీ సిద్ధంగా ఉండాలి
- చంద్రబాబు ఇంటికి సీనియర్ నేతల క్యూ
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : తొలి జాబితాలో సీట్లు పొందిన అభ్యర్థుల పనితీరు సరిగా లేకుంటే మార్చేందుకు ఎంత మాత్రం వెనుకాడనని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. 94 మంది అభ్యర్థులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించిన చంద్రబాబు ప్రతి వారం పనితీరు పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల వరకు ప్రతివారం రోజులకు ఒక సర్వే చేయిస్తా. తేడా వస్తే వేటు తప్పదని తేల్చిచెప్పారు. టికెట్లు వచ్చేశాయనే నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. వచ్చే 40 రోజులు అత్యంత కీలకమన్న చంద్రబాబు. ప్రభుత్వ విధానాలతో పాటు స్థానిక ఎమ్మెల్యేల పనితీరును ఎండగట్టేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలని సూచించారు. జనసేన కేడర్తోనూ సమన్వయం చేసుకుంటూ ఎన్నికలకు వెళ్లాలని పిలువునిచ్చారు. 5కోట్ల మంది రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం తెదేపా-జనసేన పొత్తులో పోటీ చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే ప్రధానంగా, గెలుపే లక్ష్యంగా పార్టీ అభ్యర్థుల ఎంపిక జరిగిందన్నారు. గతంలో ఎప్పుడూ ఇంత ముందుగా అభ్యర్థుల ప్రకటన జరగలేదని గుర్తు చేశారు.

సమన్వయంతో పనిచేయాలి : పార్టీ అభ్యర్థులకు సైతం ప్రజల మద్దతు, ఆమోదం ఉండాలని కొత్త విధానం ద్వారా అభ్యర్థులను ఎంపిక చేశానని స్పష్టం చేశారు. ఎవరైనా అసంతృప్తితో ఉంటే ఒకటికి పది సార్లు స్వయంగా వెళ్లి కలవాలని స్పష్టం చేశారు. తానే అభ్యర్థిని కదా అని ఇగోతో వ్యవహరిస్తే కుదరదన్నారు. తటస్థులను కలిసి రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరించి అన్ని వర్గాల మద్దతు కోరాలని సూచించారు. జనసేన మిత్ర పక్షం కాబట్టి, ఆ పార్టీ నేతలను కలుపుకొని పోవాలని తేల్చి చెప్పారు. జనసేన శ్రేణులు మీతో కలిసి ప్రయాణం చేసేలా సమన్వయంతో వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. 1.3 కోట్ల మంది నుంచి అభిప్రాయాలు తీసుకుని, సర్వేలు పరిశీలించి, సుదీర్ఘ కసరత్తు చేసి అభ్యర్థుల ఎంపిక చేశానని వివరించారు.

అన్నింటికీ సిద్ధంగా ఉండాలి : దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీలో కూడా ఎప్పుడూ ఇటువంటి ప్రయత్నం జరగలేదని, ఒక్క సీటు కూడా ఓడిపోవడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు రాష్ట్రానికి, రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో కీలకమన్నారు. ఏ స్థాయిలో కూడా చిన్న తప్పు, పొరపాటు జరగకూడదన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించామని, ఇప్పుడు 99 చోట్ల ఉమ్మడి అభ్యర్థులనూ ప్రకటించామన్నారు. జగన్ అహంకారంతో చేసిన విధ్వంసం అతని



పతనానికి నాంది కాబోతోందని దుయ్యబట్టారు. చరిత్రలో చూడని విధ్వంస పాలకుడైన జగన్ను ఓడించేందుకు జనం సిద్ధంగా ఉన్నారని మండిపడ్డారు. ప్రజలతో ఓట్లు వేయించుకోవాల్సిన బాధ్యత అభ్యర్థులపై ఉందని స్పష్టం చేశారు. జగన్ ఎన్నికలకు సిద్ధంగా లేడన్న చంద్రబాబు, సిద్ధం అని సభలు పెడుతూ అభ్యర్థులను మాత్రం ప్రకటించలేకపోయాడని ఎద్దేవా చేశారు. జగన్ ఎన్నికల్లో గెలువునకు తన పాలనను నమ్ముకోలేదని, దౌర్జన్యాలు, అక్రమాలు, దొంగ ఓట్లు, డబ్బును నమ్ముకున్నాడని ధ్వజమెత్తారు. ఊహించని స్థాయిలో జగన్ కుట్రలు కుతంత్రాలు చేస్తాడని, అన్నింటికీ సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల వరకు రోజూవారీ చేపట్టాల్సిన ప్రణాళికపై చర్చించారు.

చంద్రబాబు ఇంటికి సీనియర్ నేతల క్యూ : ఏపీలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలుగుదేశం – జనసేన కూటమి జెట్ స్పీడులో దూసుకెళ్తున్నాయి. వ్యూహంలో భాగంగా శనివారం నాడు ఈ రెండు పార్టీల అధినేతలు కలిసి తొలి జాబితా విడుదల చేసిన విషయం తెలిసిందే. అధికార వైసీపీ అభ్యర్థులను ఢీకొట్టేలా టీడీపీ – జనసేన అభ్యర్థులను ప్రకటించారు. అయితే తొలి జాబితాలో పేరు దక్కని సీనియర్ నేతలను తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది. ప్లాన్లో భాగంగా ఆదివారం ఉండవల్లిలోని నివాసానికి ఆయా నేతలు రావాలని పిలిపించారు. చంద్రబాబును వారు కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే ఆలపాటి రాజా, బొడ్డు వెంకటరమణ, పిల్లా గోవింద్, దేవినేని ఉమా, గంటా శ్రీనివాస్ కలిశారు. సీనియర్లకు టికెట్ను ఎందుకు ఇవ్వలేకపోతున్నామన్న విషయాన్ని నేతలకు చంద్రబాబు వివరించారు. కొంతమంది సీనియర్లకు నియోజకవర్గాన్ని ఎందుకు మార్చాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నది నేతలకు వివరిస్తున్నారు.

పొత్తుల్లో భాగంగా కొన్నిచోట్ల సీనియర్లు త్యాగాలు చేయక తప్పదని చంద్రబాబు నేతలకు సూచించారు. చంద్రబాబుతో భేటీ అనంతరం నేతలు హర్షం వ్యక్తం చేశారు. కాగా సీనియర్ నేతలు దేవినేని ఉమామహేశ్వరరావు, గంటా శ్రీనివాస్లతో చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. ఈ చర్చల్లో కొన్ని కీలక అంశాలను నేతల దృష్టికి చంద్రబాబు తీసుకు వచ్చారు. గంటాను చీపురుపల్లి నుంచి పోటీ చేయాలని ఆదేశించారు. అయితే భీమిలి టికెట్ను గంటా కోరినట్లు సమాచారం. అయితే ప్రత్యామ్నాయంగా మాడుగుల, చోడవరం సెగ్మెంట్లల్లోనూ గంటా పేరును చంద్రబాబు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

దేవినేని సీటుపై ఉత్కంఠ : అయితే తొలి జాబితాలో దేవినేని ఉమా పేరు లేకపోవడంపై జిల్లా వ్యాప్తంగా టీడీపీ నేతల్లో ప్రధానమైన చర్చ జరుగుతోంది. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ త్వరలో టీడీపీలో చేరుతారంటూ విస్తృత ప్రచారం జరుగుతోంది. కృష్ణ ప్రసాద్ కూడా మైలవరం సీటు ఆశించడంతో ఉమా సీటుపై ఉత్కంఠ నెలకొంది. మైలవరం లేదా పెనమలూరు నియోజకవర్గంలో దేవినేనికి ఏదో ఒకటి ఇస్తారంటూ జిల్లావ్యాప్తంగా ప్రచారం జరుగుతోంది.



## వేళ్ళచింతలగూడెంలో
# 144 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ
## హోమ్‌మంత్రి తానేటి వనిత

గోపాలవురం, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తోందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర హోం శాఖ మంత్రి తానేటి వనిత తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా గోపాలవురం మండలం వేళ్లచింతలగూడెం వాసులకు ఆదివారం హోంమంత్రి ఇళ్ల పట్టాలను అందజేశారు. 144 కుటుంబాలకు పట్టాలు పంపిణీ చేశారు. అర్హులై ఉన్న ఎవరైనా మిగిలి ఉన్నా అందరికీ పంపిణీ చేస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని హోంమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతుందని, జగనన్న కాలనీల నిర్మాణంతో ఊళ్లకు ఊళ్లు ఏర్పడుతున్నాయన్నారు. ఇళ్లు లేని పేదలు ఎవరూ ఉండకూడదని ఇప్పటికే 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 25 లక్షల మందికి ఇళ్లు ఇస్తామని చెప్పినప్పటికీ మ్యానిఫెస్టోలో చెప్పిన దానికంటే మిన్నగా అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలు పరిష్కారం కావాలి

- న్యాయవాదులు దీనిపై దృష్టి సారించాలి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. నరసింహ సూచన
- న్యాయవ్యవస్థపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు
- న్యాయమూర్తులు తీర్పుల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఉండాలి
- రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్
- రూ.99.20 కోట్లతో కోర్టు భవనాల నిర్మాణం
- జిల్లా కోర్టు కాంప్లెక్స్ భవన సముదాయానికి శంకుస్థాపన చేసిన న్యాయమూర్తులు



విజయనగరం, సూర్య బ్యూరో ప్రతినిధి : వివాదాల పరిష్కారం కోసం న్యాయ స్థానాలను ఆశ్రయించిన వారు సంవత్సరాల తరబడి న్యాయం కోసం వేచిచూడాల్సిన అవసరం లేకుండా మధ్యవర్తిత్వం ద్వారా వాటిని పరిష్కరించేందుకు న్యాయవాదులు ప్రయత్నించాల్సి వుందని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం నరసింహ అన్నారు. మారుతున్న పరిస్థితుల్లో మనదేశం ప్రపంచ లీడర్గా రూపొందుతోందని, దీనిని దృష్టిలో వుంచుకొని న్యాయవ్యవస్థలోనూ మార్పులు రావలసి వుందన్నారు. న్యాయం కోసం సుదీర్ఘకాలం పాటు వేచిచూడాల్సిన పరిస్థితుల్లో మార్పు రావాలన్నారు. మధ్యవర్తిత్వంపై దృష్టిపెట్టి వివాదాల పరిష్కారంలో మెళకువలను న్యాయవాదులు తెలుసుకోవాలన్నారు. అన్నదమ్ముల మధ్య ఏర్పడిన ఆస్తి వివాదం పరిష్కారం కావాలన్నా, భార్యాభర్తల మధ్య స్పర్థలు ఏర్పడితే వారు విడిపోవాలనుకున్నా అటువంటి సమస్యల పరిష్కారం కూడా 20 ఏళ్లు అవసరమా అనేది ఆలోచించాల్సి ఉందన్నారు. పాత జిల్లా కోర్టు ఆవరణలో నిర్మించనున్న జిల్లా కోర్టు కాంప్లెక్స్ నూతన భవన సముదాయానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ ఆదివారం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్తో కలసి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కోర్టు నూతన భవనాల నిర్మాణానికి రూ.99.20 కోట్లను మంజూరు చేసింది. 6.58 ఎకరాల విస్తీర్ణంలో సెల్లార్ కాకుండా ఆరు అంతస్థుల్లో ఆధునిక వసతులతో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో యీ భవనాలను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనరసింహ మాట్లాడుతూ కొత్తగా న్యాయవాద వృత్తిలోకి ప్రవేశిస్తున్న యువతీయువకులు జిల్లా కోర్టుల్లో తమ వృత్తిని ప్రారంభించేలా సీనియర్ న్యాయవాదులు వారిని ప్రోత్సహించాల్సి వుందన్నారు. విజయనగరంలో నూతన కోర్టు భవనాల ద్వారా మంచి వసతులు సమకూరనున్నాయని, వీటిని వినియోగించుకొని న్యాయవాదులు తమ వృత్తిలో సంతోషాన్ని పొందుతూ సమాజానికి సేవలు అందించాలన్నారు.

ఈ ప్రాంతాన్ని గతంలో పరిపాలించిన వారు వేసిన విద్యా పునాదుల కారణంగా ఇక్కడి నుంచి ఎందరో కవులు, రచయితలు, విద్యావేత్తలు ఉద్భవించారని పేర్కొన్నారు. తీర్పులు నిష్పక్షపాతంగా ఉండాలి : రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజలు న్యాయవ్యవస్థపై ఎన్నో ఆశలు కలిగి ఉన్నారని, వారి ఆశలు ఆకాంక్షలు నెరవేర్చేలా న్యాయమూర్తులు నిష్పక్షపాతంగా, స్వచ్ఛంగా, పారదర్శకంగా న్యాయవ్యవస్థను నిలపాల్సి వుందన్నారు. న్యాయస్థానంకు శంకుస్థాపన అంటే సాదాసీదా భవనానికి శంకుస్థాపన కాదని, న్యాయానికి ఒక కోవెల వంటిదని పేర్కొన్నారు. ఇక్కడ చేపడుతున్న కోర్టు భవనాల నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపడతామని చెప్పారు. రాష్ట్రంలోని కోర్టుల్లో మౌళిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం రూ.186 కోట్లు కేటాయించి ఇందులో తొలివిడతగా రూ.45 కోట్లు విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటుగా రూ.30 అందజేసిందని, మొత్తం రూ.75 కోట్లలో రూ.50 కోట్ల మేరకు పాత పనులకు బిల్లులు చెల్లించామన్నారు. మిగిలిన రూ.20 కోట్లను మార్చి నెలాఖరులోగా ఖర్చు చేయాల్సి వుందన్నారు. విజయనగరం ప్రాంత చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించేలా ఇక్కడి న్యాయస్థానాల భవనాలకు ఆకృతులను రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేక శ్రద్ధతో రూపొందించారని రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు చెప్పారు. ఈ భవనాల నిర్మాణానికి నిధుల మంజూరుకోసం రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఎస్.శ్రీరాం సహా పలువురు న్యాయమూర్తులు తోడ్పాటు అందించారని చెప్పారు.

భవనాల నిర్మాణం పూర్తయ్యేలా పూర్తి సహకారం : రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ ఎస్.శ్రీరాం మాట్లాడుతూ ఈ భవనాల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లా పోర్టుఫోలియో జడ్జి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జిల్లా జడ్జి బి.సాయికళ్యాణ్ చక్రవర్తి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి.ఎన్.తమ్మన్నశెట్టి, రాష్ట్ర బార్ కౌన్సిల్ అధ్యక్షుడు గంటా రామారావు తదితరులు మాట్లాడారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దీపిక పాటిల్ మాట్లాడుతూ న్యాయాధికారుల సహకారంతో చిన్నపిల్లలపై అత్యాచారాలకు సంబంధించిన పోక్సో కేసులు త్వరితంగా పరిష్కరించి నిందితులకు శిక్ష పడేలా చేయగలుగుతున్నట్టు చెప్పారు. జిల్లా కోర్టు భవనాలను రెండేళ్ల వ్యవధిలో నిర్మాణం పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం ద్వారా సహకారం అందిస్తామని జిల్లాకలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చెప్పారు.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహ దంపతులను, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, హైకోర్టు న్యాయమూర్తులను జిల్లా కోర్టు న్యాయవాదులు, న్యాయాధికారులు, కోర్టు సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, రోడ్లు భవనాలశాఖ పర్యవేక్షక ఇంజనీర్ విజయరత్నం, ఇ.పి.డి.సి.ఎల్. ఎస్.ఇ. లక్ష్మణరావు, రోడ్లు భవనాలశాఖ ఇ.ఇ. వెంకటరమణ, డి.ఇ. శ్రీనివాస్, ఇ.పి.డి.సి.ఎల్. ఇ.ఇ. హరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మా మద్దతు టిడిపికే

- మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నేతలు
- పజలను చేసిన మోసాలను ఎండగడుతూ జగ్గూ భాయ్ తిరస్కార పత్రం పేరున శీర్షిక ఆవిష్కరణ
- రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటన
- రాష్ట్ర అధ్యక్షులుగా మళ్లీ ఫారూఖ్ షిబ్లీ ఏకగ్రీవంగా ఎన్నిక
- రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో యం.హెచ్.పి.యస్. ఏకగ్రీవ తీర్మానం



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : గద్దెనెక్కడం కోసం రాష్ట్రంలోని యస్సీ, యస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు ప్రతి వర్గాన్ని తప్పుడు హామీలు, వైసిపి ప్రభుత్వ అన్యాయాలను, దౌర్జన్యాలను ప్రశ్నించినవారిపై భౌతిక దాడులకు పాల్పడుతూ సంక్షేమంమాటున రాష్ట్రాన్ని సంక్షోభంలోకి వైసిపి ప్రభుత్వం నెట్టివేసింది. వైసిపి చేపట్టిన ఈ దమనకాండపై రాష్ట్ర వ్యాప్తంగా అనునిత్యం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి పోరాటాలను సాగిస్తూ బాధితులకు అండగా నిలుస్తోంది. ఇందులో భాగంగా ప్రధానంగా దుల్హన్ పథకం, విదేశీ విద్య, వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటు అంశాలపై గౌరవ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను దాఖలు చేసి, వీటి విజయంతో జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టుగా మారాయి. అలాగే కర్నూలు హాజిరా అత్యాచారం, నంద్యాల అబ్దుల్, మిస్బాల ఆత్మహత్యా ఉదంతాల విషయంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి పోరాట పటిమ, సమితి సభ్యుల స్ఫూర్తి మనందరికీ విదితమే. వైసిపి ప్రభుత్వ పదవీ కాలం ముగుస్తున్న తరుణంలో రానున్న ఎన్నికల్లో మళ్ళీ యస్సీ, యస్టీ, బీసీ మైనారిటీలతో పాటు ప్రతి సామాజిక వర్గాలను మోసం చేసేందుకు సన్నద్ధం అవుతోంది. ఈ నేపథ్యంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి పోరాటాలను సాగించడానికి, రాష్ట్రంలోని ప్రతి వర్గానికి న్యాయం చేయాలనే సంకల్పంతో రాజకీయ అండగా రానున్న ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు తెలుగుదేశం పార్టీకి ప్రకటించడాన్ని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సమితి గౌరవ సలహాదారులు నాజర్ బాషా తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అనంతం సమితి అధికారిక జెండాను గౌరవ అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి ఇంతియాజ్ అహ్మద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర రాజకీయ చరిత్రలో సంక్షేమం మాటున ఏనాడూ జరగని తీవ్ర అన్యాయం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అధఃపాతాళానికి వెళ్ళిపోవడం, తీవ్రస్థాయిలో నిరుద్యోగ సమస్యలు, ప్రశ్నించినవారిపై భౌతిక దాడులు ఎక్కువయ్యాయని ధ్వజమెత్తారు. ఈ దాడులను ప్రతిఘటిస్తూ యం.హెచ్.పి.యస్. తమ పోరాటాలను సాగిస్తోంది, అలాగే ప్రభుత్వం ఏదైనా అన్యాయంపై తమ పోరాటాలను సాగిస్తూనే ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నేడు తమ ప్రయాణాన్ని ఓ రాజకీయ పార్టీతో కొనసాగించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సలహా మేరకు రానున్న ఎన్నికల్లో తమ పూర్తి మద్దతును తెలుగుదేశం పార్టీకి తెలుపుతున్నామని ప్రకటించారు. అలాగే సమితి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపకులు ఫారూఖ్ షిబ్లిని అధ్యక్షులుగా కొనసాగిస్తూ సమితి కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తమ సమ్మతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఫారూఖ్ షిబ్లి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, బిజెపితో గతంలో అధికారికంగా పొత్తులో ఉన్నా కూడా రాష్ట్రంలో ఏనాడు ముస్లిం మైనార్టీలపై ఎటువంటి దాడులు, అసంతృప్తి రాగాలు లేకుండా రాష్ట్రం సుభిక్షంగా ఉండేది.

# స్వతంత్ర అభ్యర్థిగా కలవపూడి శివ పోటీ?

- టీడీపీకి రాజీనామా చేసే యోచనలో ఉండి మాజీ ఎమ్మెల్యే కలువపూడి శివ..?
- సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజుకే టీడీపీ సీటు కన్ఫర్మ్ అవడంతో ఉండి నియోజకవర్గంలో ఆగ్రహ జ్వాలలు



పశ్చిమ గోదావరి: టీడీపీకి కంచుకోట ఉండి నియోజకవర్గం లో ఆగ్రహజ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. శివరామరాజు అలియాస్ కలవపూడి శివను కదని రామరాజుకు సీటు కేటాయించడంతో శివరామరాజు వర్గం భగ్గుమంది.టిడిపి వద్దు శివరామరాజు ముద్దంటు శివరామరాజు ఉంటేనే టిడిపి వెంట లేదంటే మీ వెంటే అంటు కేడర్ నిరసన వ్యక్తం చేస్తుంది...నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటు రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన శివరామరాజును పక్కన పెట్టి రామరాజుకు టిక్కెట్ ఇవ్వడంపై ఉండి నియెజిక వర్గం శివరామరాజు వర్గం నివ్వురుగప్పిన నిప్పుల రగిలిపోతుంది..అవసరమైతే ఇండిపెండెంట్ గా గెలిపించుకుంటామంటు రెబల్ అభ్యర్థిగా బరిలో దిగాలంటు కేడర్ ఒత్తిడి తెస్తుంది....పక్క పార్టీలు ఎన్ని ఆశలు పెట్టిన, పదవులు ఆశ చూపిన, పార్టీ జెండా మోస్తు ప్రజా సేవకుడిగా నియెజిక వర్గాలు ప్రజలకు ఆత్మయుడు ఉన్న శివరామరాజుకు ఎంపీ అయిన కేటాయించాలని శివరామరాజుకు న్యాయం చెయ్యకుంటే మూకుమ్మడిగా రాజీనామ చేస్తామంటు కేడర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.టిడిపి పార్టీ ఆత్మగౌరవ పార్టీ గౌరవం లేకుండా చేసిందంటున్న ఉండి జనం అంటున్నారు. తన నిర్ణయం కొద్ది రోజుల్లో ప్రకటిస్తానని కలవపూడి శివ తెలిపినట్లు సమాచారం...చంద్రబాబు నమ్మించి మోసం చేస్తాడనుకోలేదంటూ కేడర్ ఇప్పటికే మండితున్నారు. 2019లో చంద్రబాబు మాట ప్రకారం ఉండి నుండి నర్సపురం ఎంపీగా పోటీ చేసి స్వల్ప ఆదిక్యంలో ఓటమిపాలైయ్యారు శివరామరాజు. 2005 లో శివ స్వచ్ఛంద్ద సంస్థ ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలు చేశారు. 2009,2014లో ఉండి నియోజక వర్గంలో విజయడంకా మోగించారు శివరామరాజు.. ఈ సారి మరల ఉండి నియోజక వర్గంలో టిడిపి జెండా రెపరెపలాడించేందుకు సిద్ధం అయిన పార్టీ అన్యాయం చేసేందనే బాదలో ఉండిపోయారు...అయితే ఇండిపెండెంట్గా పోటీ చేసి.. గెలిచే సత్తా ఉన్న శివరామరాజు నిర్ణయం ఏ విదంగా ఉంటుందనేది ఉత్కంఠగా మారింది.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం




విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : రవాణా శాఖలో అత్యంత కీలకమైన సాంకేతిక అధికారుల సంఘం ఎన్నికలు బెంజ్ సర్కిల్ సమీపంలో ఒక హోటల్లో ఆదివారం జరిగాయి. ఎన్నికల అధికారిగా ఎన్జీవో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎండి ఇక్బాల్ వ్యవహరించారు. రాష్ట్ర సంఘానికి నూతన కార్యవర్గంలో 27 పదవులకు 26 మంది ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఒక్క ప్రధాన కార్యదర్శి పదవికి మాత్రం ఎన్నిక జరిగింది. ఈ పోటీలో 56 ఓట్ల ఆధిక్యతతో ఆర్. ప్రవీణ్ కార్యనిర్వహక కార్యదర్శిగా గెలుపొందగా, అధ్యక్షులుగా టి. దుర్గాప్రసాద్ రెడ్డి, సహాధ్యక్షులుగా వై. పూర్ణచంద్రరావు, వై. ప్రసాద్, టీవీఎన్ సుబ్బారావు, జి. సత్యం నాయుడు, ఉపాధ్యక్షులుగా జి. తిమ్మరుసు నాయుడు, జి. భాస్కరరావు, జి. నాగ మురళి, ఆర్. సుధీర్ కార్యనిర్వాహక కార్యదర్శితో సహా ఐదుగురు సంయుక్త కార్యదర్శులు, కోశాధికారిగా సిహెచ్ రాంబాబు సహా ఇతర కార్యవర్గ సభ్యులు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఏపీ జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావు, కార్యదర్శి కె.వి. శివారెడ్డి ఎన్జీవో సంఘం రాష్ట్ర కోశాధికారి రంగారావు తో పాటు సంఘంలోని వివిధ జేఏసీల నాయకులు అభినందించారు. నూతన కార్యవర్గం ఉద్యోగుల సమస్యల పట్ల వేగంగా స్పందించాలన్నారు. నూతనంగా పదవులు పొందిన నాయకులు మరింత బాధ్యతాయుతంగా పదవులు నిర్వహించి కార్యవర్గానికి మంచి పేరు తెచ్చేలా ఉండాలన్నారు.

# వైద్య రంగానికి పెద్ద పీట

- రుయా ఆస్పత్రి అనుబంధంగా రూ. 23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌కు వర్చువల్ గా ప్రధాన మంత్రి శంఖు స్థాపన
- ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి



తిరుపతి, సూర్య బ్యూరో ప్రతినిధి : భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన 5 నూతన ఎయిమ్స్ వైద్య కళాశాలలను జాతికి అంకితం చేయడం, ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం కింద దేశంలోని పలు క్రిటికల్ కేర్ బ్లాక్ (సీసీబి) లకు వర్చువల్ విధానంలో శంఖు స్థాపన గుజరాత్ రాజకోట్ నుండి నిర్వహించగా అందులో తిరుపతి జిల్లా లోని ఎస్వీ మెడికల్ కళాశాల అనుబంధ రుయా ఆస్పత్రి ప్రాంగణంలో రూ. 23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ కు శంఖు స్థాపన శిలా ఫలకం ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , జిల్లా ఇంచార్జి మంత్రి కే. నారాయణ స్వామి, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, జెసి శుభం బన్సల్, స్విమ్స్ డైరెక్టర్ కం విసి ఆర్ వి కుమార్, డిఎంహెచ్ఓ శ్రీహరి, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్ర శేఖరన్, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు తదితర సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఎస్వీ మెడికల్ కళాశాల భువన విజయం ఆడిటోరియం నందు ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ విక్సిత్ భారత్ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్, ప్రత్యక్ష ప్రసారం వీక్షించే ఏర్పాటు చేయగా పిఎం వర్చువల్ విధానంలో ఎస్వీ మెడికల్ కళాశాల అనుబంధంగా రుయా సర్వజన ఆస్పత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ కు శంఖు స్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందు కోసం వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటుతో వీక్షించే ఏర్పాటు చేయగా పలువురు ప్రముఖులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు. గుజరాత్ రాష్ట్రం రాజకోట్ రేస్ గ్రౌండ్స్ నుండి ప్రధానమంత్రి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కేర్ ప్రాజెక్టు కింద నేడు దేశంలోని ఐదు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ కళాశాలలను జాతికి అంకితం చేయడం, 200 కు పైగా హెల్త్ క్రిటికల్ కేర్ బ్లాక్ లు సుమారు రూ.11700 కోట్ల పై చిలుకు తో 23 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మెడికల్ సర్వీస్ లు అందించేందుకు పలు ఆసుపత్రులను బలోపేతం చేయడం కొరకు వర్చువల్ గా ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భారత ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా అనేక చర్యలు చేపట్టి దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
విజయవాడ
సోమవారం
26 ఫిబ్రవరి 2024
8



# ఈ నగరానికి ఏమవుతోంది

## కాలుష్య నగరంగా శరవేగం
## దేశంలో రెండో నగరంగా భాగ్యనగరం
## నిలువరించే ప్రయత్నాలు మాత్రం శూన్యం

**రాజధాని హైదరాబాద్ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. చాలా విషయాల్లో దేశంలోని ఇతర నగరాల కంటే భాగ్యనగరం ముందంజలో ఉంది. అందుకే ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి చాలా మంది ప్రజలు హైదరాబాద్‌కు వలస వస్తున్నారు. అయితే నంబర్ వన్ సిటీగా నిలవాలని అనుకుంటున్న మన నగరానికి తీవ్ర ప్రమాదం పొంచి ఉంది. హైదరాబాద్‌లో డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. నగరంలో పెరుగుతున్న వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. సౌతిండియాలోని మెట్రో సిటీస్‌లో అత్యధిక కాలుష్యం ఉన్న నగరంగా హైదరాబాద్ ఫస్ట్ ప్లేస్‌లో నిలిచింది. ఈ విషయం గ్రీన్ పీస్ ఇండియా అధ్యయనంలో వెల్లడైంది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

ఏటేటా పొల్యూషన్ పెరిగిపోతుంది.. జనాల్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఏడాదిలో 300 రోజులు కాలుష్యంతో బతకాల్సిన దుస్థితిలోకి నెట్టివేసింది. దక్షిణ భారత్లోని మెట్రోపాలిటన్ సిటీల్లో చూస్తే హైదరాబాద్ లోనే అత్యధి కాలుష్యం వెలువడుతున్నట్లు 4 నెలల కిందట గ్రీన్పీస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ చేసిన స్టడీలో స్పష్టమైంది. బెంగళూరు, చెన్నై, కొచ్చి సిటీలతో పోలిస్తే హైదరాబాద్లో పీఎం (పార్టిక్యులేట్ మ్యాటర్) 2.5, పీఎం10 కాలుష్య కారకాల స్థాయిలు అధికంగా ఉన్నట్టు తేలింది. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, కొచ్చి లాంటి సౌతిండియన్ మెట్రో సిటీస్లో వాయు కాలుష్యం స్థాయులు తెలుసుకునేందుకు గ్రీన్ పీస్ ఇండియా ఓ సర్వే చేపట్టింది. ఇందులో ఇతర నగరాల కంటే భాగ్యనగరంలోనే వాయు కాలుష్యం ఎక్కువగా ఉన్నట్లు తేలింది. బెంగళరు, కొచ్చి, చెన్నైతో కంపేర్ చేస్తే హైదరాబాద్లో 2.5 పీఎం కాలుష్య కారకాలు అధికంగా ఉన్నాయని బయటపడింది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్వో) పేర్కొన్న ప్రమాణాల కంటే 14 రెట్లు ఎక్కువగా మన సిటీలో కాలుష్యం విడుదల అవుతోంది. వరల్డ్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్లోనూ కాలుష్య నగరాల లిస్టులో భాగ్యనగరం చేరడం అందర్నీ ఆందోళనకు గురిచేస్తోంది. హైదరాబాద్లో వాయు కాలుష్యం అధికంగా ఉన్న ప్రాంతాల జాబితాలో బంజారాహిల్స్, కేపీహెచ్బీ ముందున్నాయి.

బంజారాహిల్స్లో 127 ఏక్యూఐ, కేపీహెచ్బీలో 124, జూపార్కు ఏరియాలో 144, సైదాబాద్లో 100 ఏక్యూఐకి వాయు కాలుష్యం చేరింది. ఇండస్ట్రీలు ఎక్కువగా ఉన్న మల్లాపూర్, నాచారం, బాలానగర్, పటాన్చెరు, పాశమైలారం ఏరియాల్లో కూడా ఎయిర్ పొల్యూషన్ అనూహ్యంగా పెరిగింది. దేశవ్యాప్తంగా చూసుకుంటే వాయు కాలుష్యం ఎక్కువగా ఉన్న నగరాల జాబితాలో న్యూఢిల్లీ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత కోల్కతా, హైదరాబాద్ ఉన్నాయి. ఆర్థిక రాజధాని ముంబై కంటే భాగ్యనగరంలో ఎయిర్ పొల్యూషన్ ఎక్కువగా ఉండటం గమనార్హం.

### రోజుకు 7 వేల మెట్రిక్ టన్నుల చెత్త విడుదల

హైదరాబాద్ నగర శివార్లలో డంపింగ్ యార్డ్ నుంచి తీవ్ర దుర్గంధం వెలువడుతోంది. నాలుగు వైపులా శరవేగంగా విస్తరిస్తున్న సిటీలో జనాభాతో పాటు వెహికిల్స్ సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. ఇప్పటికే మన సిటీలో 70 లక్షలకు పైగా వాహనాలు ఉన్నాయి. వీటి నుంచి ఉత్పత్తి అయ్యే పొగ కాలుష్యం పెరగడానికి కారణం అవుతోంది. రోడ్లు, భవన నిర్మాణాలు కూడా వాయు కాలుష్యం ఈ స్థాయికి చేరడానికి ఒక కారణమని ఎక్స్పర్ట్స్ అంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఐదేళ్లలో నగరంలో కాలుష్యం మరింత పెరిగి చివరికి ముక్కు మూసుకొని జీవనం గడిపే సిచ్యువేషన్ రావొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు .

ఈ ఏడాది మార్చిలోనూ ఐక్యూ ఎయిర్ రిలీజ్ చేసిన వరల్డ్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్లోనూ హైదరాబాద్లో పొల్యూషన్ తీవ్రంగా ఉన్నట్టు వెల్లడైంది. రెండు నివేదికల్లోనూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రమాణాల కన్నా కాలుష్యకారకాలు ఎక్కువగానే ఉంటున్నాయని పేర్కొంది. ఏడాదిలో 300 రోజుల పాటు అత్యంత హానికరమైన పీఎం 2.5 కాలుష్యకారకాలు అధికంగా విడుదలవుతున్నాయి. ఒక్క క్యూ బిక్ మీటర్ గాలిలో 40.91 మైక్రో గ్రాముల మేర పీఎం 2.5 కాలుష్య కారకాలుంటున్నాయి.

### టన్నుల కొద్దీ చెత్త

కోటిన్నరకు పైగా జనాభా ఉన్న హైదరాబాద్ ప్రతిరోజు 7 వేల మెట్రిక్ టన్నుల డొమెస్టిక్ వేస్టేజీ, జీవ వ్యర్థాలను విడుదచేస్తుంది. అందతా సిటీ శివారులో పెద్ద డంపింగ్ యార్డుగా తయారైంది. ఘన వ్యర్థాల నుంచి వేరు చేసి, విద్యుత్ ఉత్పత్తి చేస్తామన్న ప్రభుత్వ నేతల ప్రణాళికలు కూడా కలగానే మిగిలిపోయాయి. వేల టన్నుల్లో ఉత్పత్తయ్యే సాలిడ్ వేస్ట్.. సిటీకి డేంజర్ గా తయారైంది. గుట్టలుగా కనిపించే డంపింగ్ యార్డులు.. జనాలను రోగాల బారిన పడేస్తున్నా యి. సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ లో బల్దియా నిర్లక్ష్యం సిటీవాసుల పాలిట శాపంగా మారింది. నీరు, గాలిలో కలుస్తున్న పారిశ్రామిక వ్యర్థాలపై నియంత్రణ లేకపోవడంతో కాలుష్యం నడుమ బతకాల్సి వస్తుంది. సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ లో బెస్ట్ అని చెప్పుకుం టున్నా.. క్షేత్రస్థాయిలో భిన్నమైన పరిస్థితులు ఉండగా ఇబ్బందులు తప్పడంలేదు. చెత్తను తరలించేందుకు ఇంకో ప్రాంతం లేక సమీప పరిసరాల్లో ఉండే స్థానికులకు నిత్యం నరకంలా మారింది. ఇప్పటికే యార్డులో 14 మిలియన్ టన్నులకుపైగా చెత్త పేరుకుపోయింది. దీని నుంచి వెలువడే కుళ్లిన, కెమికల్ వాసనలు పది కిలోమీటర్ల దూరం వస్తుంది. సిటీ అవసరాలను దృష్టిలో పెట్టుకుని జీహెచ్ఎంసీ కొత్త డంపింగ్ యార్డులకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. మరో మూడు చోట్ల అందుబాటులోకి వచ్చి ఉంటే సమస్య తలెత్తేది కాదు. మరో రెండు ప్రాంతాల్లో డంపింగ్యార్డులను ఏర్పాటు చేస్తామని మంత్రి కేటీఆర్ రెండేళ్ల కిందటే చెప్పారు. సంగారెడ్డి జిల్లాలోని లక్డారం(దుందిగల్ సమీపంలో), మెదక్ జిల్లా ప్యారేనగర్(జిన్నారం)లో స్థలాలను ఎంపిక చేసినట్లు చెప్పినప్పటికీ ఇంకా డంపింగ్ యార్డులు ప్రారంభించలేదు.

### పరిశ్రమలు ఔటర్ బయటకు పోలే..

సిటీలోని పరిశ్రమలు, ఫార్మా కంపెనీలను ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలిస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నోసార్లు ప్రకటించింది. ముఖ్యంగా జీడిమెట్ల, పటాన్ చెరు, పాశ మైలారం, బాచుపల్లి, ఐడీఏ బొల్లారం, కాజుపల్లి, మియాపూర్ ఏరియాల్లోని ఫార్మా కంపెనీల నుంచి వెలువడే కెమికల్ గ్యాస్ తో సిటీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది. అలాగే ఫార్మా

### డబ్ల్యూ హెచ్ ఓ రిపోర్ట్ చూస్తే..

సిటీలో కాలుష్యం డబ్ల్యూహెచ్వో (వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) ప్రమాణాల కన్నా 8.2 రెట్లు అధికం. సంస్థ లెక్కల ప్రకారం క్యూబిక్ మీటర్ గాలిలో 5 మైక్రోగ్రాముల వరకే పీఎం 2.5 ఉంటేనే ఆ వాతావరణం సేఫ్. సిటీలో క్యూబిక్ మీటర్ గాలిలో 57.84 గ్రాముల మేర కాలుష్య కారకాలుంటున్నట్టు తేలింది. డబ్ల్యూహెచ్వో నిర్దేశించిన 15 మైక్రోగ్రాముల కన్నా ఇవి 3.9 రెట్లు ఎక్కువ. గాలిలో నైట్రోజన్ డై ఆక్సై డ్ స్థాయిలు డబ్ల్యూహెచ్ వో నిర్దేశించిన10 మైక్రోగ్రాముల కన్నా1.7 రెట్లు ఎక్కువగా.. అంటే 17.06 మైక్రోగ్రాముల మేర నైట్రోజన్డై ఆక్సైడ్ గాలిలో ఉంది. ఇలా సిటీలో ఎప్పుడు చూసినా కాలుష్యం ఎక్కువగానే ఉంటుంది.



కంపెనీల్లో ఉత్పత్తయిన లింక్విడ్ వేస్టేజ్ను పీసీబీ రూల్స్ ప్రకారం సెంట్రల్ కెమికల్ ట్రీట్మెంట్ ప్లాంట్లకు తరలించి శుద్ధి చేయాలి. కానీ ఇండస్ట్రీలు ఖర్చు భారం అనుకుని వీటిని శుద్ధి చేయకుండానే గుట్టు చప్పుడు కాకుండా నాలాలు, చెరువులు, కుంటల్లో పోస్తున్నాయి. దీంతో భూగర్భ జలాలు, జలవనరులు నాశనం అవుతున్నాయని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం జీరో ఎమిషన్ వేస్టేజ్ రూల్ను పక్కాగా అమలు చేయాల్సి ఉన్నా.. వేస్టేజ్ పరిమాణాన్ని తక్కువ చేసి చూపిస్తాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇక అనుమతుల్లేని కంపెనీలు ద్రవ వ్యర్థాలను నేరుగా నాలాల్లోనే వదిలేస్తున్నాయి. కొన్ని కంపెనీలు బోర్లు వేసి అందులో వదిలేస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. హుస్సేన్ సాగర్, మూసీల్లో కలిసే పారిశ్రామిక వ్యర్థాలతోః పరిసరాల్లో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి.

### వచ్చే పదేళ్లలో తీవ్ర ఎఫెక్ట్

సిటీలో70 లక్షలు దాటిన వాహనాలు, రూల్స్ పాటించని పరిశ్రమలతో కాలుష్యం ఎక్కువైపోతుందని పలు సంస్థల సర్వేలు తేల్చాయి. 2018లో చేసిన స్టడీలో భాగంగా 2030 నాటికి కాలుష్య తీవ్రత అంచనా వేసింది. ఇందులో ఏటా దుమ్ము, ధూళి కణాల(పీఎం2.5) 34వేల టన్నులు గాల్లో కలుస్తుందని, కర్బన వాయువులు 4.5లక్షల టన్నులు, సల్ఫర్ 4,850 టన్నులు వాతావరణంలోకి చేరుతుందని పేర్కొంది. అయితే 2030 నాటికి ఎక్కువగా పరిశ్రమల నుంచి 31శాతం, రవాణా ఎమిషన్ 27శాతం, రోడ్ అండ్ బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ నుంచి 26 శాతం ఉంటుందని, వచ్చే పదేళ్లలో తీవ్రత మూడింతలు పెరుగుతుంది. అయితే కాలుష్య నియంత్రణ చర్యలేవి బల్దియా, పీసీబీ చేపట్టకపోవడంతో సిటీ జనాలు రోగాల బారిన పడుతుండగా.. ముఖ్యంగా శ్వాసకోశ వ్యాధులు పెరిగే ప్రమాదం ఉందని వివరించింది. డబ్ల్యూహెచ్ఓ, సీపీసీబీ నివేదించిన పొల్యూషన్ రిపోర్ట్ ల ఆధారంగా నంబో అనే సంస్థ చేసిన సర్వే నివేదికలో జల, వాయు, పర్యావరణ కాలుష్య తీవ్రతలోనూ 78శాతంతో సిటీ 64 స్థానంలో ఉందని పేర్కొంది.

### వారాంతాలలో ఆందోళన కరం

హైదరాబాద్‌లో అందునా వారాంతాల్లో కాలుష్య మరింత ప్రమాదస్థాయికి చేరుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా నగరంలో తిరిగే లక్షలాది వాహనాల కారణంగానే కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంటోందని తెలుస్తోంది. పెరుగుతున్న చలి కూడా ఇందుకు తోడవడంతో మరింత ప్రభావం చూపిస్తోంది. దీంతో చలి తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరిగేవారు శ్వాససంబంధిత వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. తృప్తి దిమ్రి బోల్డ్ ఫొటోస్ వైరల్ హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మలక్‌పేట, జూపార్క్, సనత్‌నగర్, సోమాజిగూడ, తదితర ప్రాంతాల్లో గాలి నాణ్యత పడిపోయింది. అత్యధిక గాలి కాలుష్యం మలక్‌పేట, సనత్‌నగర్‌లో నమోదైంది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్న దృష్ట్యా కాలుష్యం మరింతగా పెరుగుతోందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, మలక్‌పేట, జూపార్క్, సనత్‌నగర్, సోమాజిగూడ, తదితర ప్రాంతాల్లో గాలి నాణ్యత పడిపోయింది. అత్యధిక గాలి కాలుష్యం మలక్‌పేట, సనత్‌నగర్‌లో నమోదైంది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్న దృష్ట్యా కాలుష్యం మరింతగా పెరుగుతోందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు

### చర్యలు ముమ్మరం.. అయినా...

ఈ నేపథ్యంలో నగరంలో వాయు, జల, శబ్ధ, కాలుష్యాన్ని తగ్గించేం దుకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పర్యావరణ, శాస్త్రసాంకేతిక శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ రజత్ కుమార్ ఈ మేరకు వెల్లడించారు. హైదరాబాద్ లో కాలుష్యానికి ముఖ్య కారణాలు, నియంత్రణ చర్యలు.. తదితర అంశాలపై ఐఐటీ కాన్పూర్ సమర్పించిన ప్రాథమిక నివేదికను సచివాలయంలో పరిశీలించారు. ప్రభుత్వం కూడా హైదరాబాద్ నగరంలో కాలుష్య నియంత్రణకు వేగవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది.

– సత్యగోపాల్, హైదరాబాద్



### హైదరాబాద్ నగర శివార్లలో డంపింగ్ యార్డ్

హైదరాబాద్ నగర శివార్లలో డంపింగ్ యార్డ్ నుంచి తీవ్ర దుర్గంధం వెలువడుతోంది. నాలుగు వైపులా శరవేగంగా విస్తరిస్తున్న సిటీలో జనాభాతో పాటు వెహికిల్స్ సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. ఇప్పటికే మన సిటీలో 70 లక్షలకు పైగా వాహనాలు ఉన్నాయి. వీటి నుంచి ఉత్పత్తి అయ్యే పొగ కాలుష్యం పెరగడానికి కారణం అవుతోంది. రోడ్లు, భవన నిర్మాణాలు కూడా వాయు కాలుష్యం ఈ స్థాయికి చేరడానికి ఒక కారణమని ఎక్స్పర్ట్స్ అంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఐదేళ్లలో నగరంలో కాలుష్యం మరింత పెరిగి చివరికి ముక్కు మూసుకొని జీవనం గడిపే సిచ్యువేషన్ రావొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు ఈ ఏడాది మార్చిలోనూ ఐక్యూ ఎయిర్ రిలీజ్ చేసిన వరల్డ్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్లోనూ హైదరాబాద్లో పొల్యూషన్ తీవ్రంగా ఉన్నట్టు వెల్లడైంది. రెండు నివేదికల్లోనూ ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రమాణాల కన్నా కాలుష్యకారకాలు ఎక్కువగానే ఉంటున్నాయని పేర్కొంది. ఏడాదిలో 300 రోజుల పాటు అత్యంత హానికరమైన పీఎం 2.5 కాలుష్యకారకాలు అధికంగా విడుదలవుతున్నాయి. ఒక్క క్యూ బిక్ మీటర్ గాలిలో 40.91 మైక్రో గ్రాముల మేర పీఎం 2.5 కాలుష్య కారకాలుంటున్నాయి.



## ధ్రువ్ జురెల్ సెల్యూట్ సెలబ్రేషన్స్‌కు కారణమేంటో తెలుసా?



టీమిండియా యువ వికెట్కీపర్ తన కెరీర్లో నిలిచిపోయే గొప్ప ఇన్నింగ్స్ ఆడాడు. 90 పరుగుల వద్ద ఔటై సెంచరీ చేజార్చుకున్నప్పటికీ విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. రాంచీ వేదికగా ఇంగ్లండ్తో జరుగుతున్న నాలుగో టెస్టులో భారత జట్టును ధ్రువ్ జురెల్ ఆదుకున్నాడు. 177 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిన టీమిండియాను 307 పరుగుల స్కోరుకు తీసుకువచ్చాడు.టెయిలెండర్లతో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. కుల్దీప్ యాదవ్ (28; 131 బంతుల్లో)తో కలిసి ధ్రువ్ జురెల్ ఎనిమిదో వికెట్కు 76 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. కుల్దీప్ ఔటైన అనంతరం అరంగేట్ర ప్లేయర్ ఆకాశ్ దీప్ (9; 29 బంతుల్లో)తో కలిసి తొమ్మిదో వికెట్కు 40 పరుగులు జోడించాడు. 149 బంతులు ఎదుర్కొన్న ధ్రువ్ 90 పరుగులు సాధించాడు. ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు. అయితే హాఫ్ సెంచరీ సాధించిన తర్వాత ధ్రువ్ జురెల్ సెల్యూట్ చేస్తూ సెలబ్రేషన్స్ చేసుకున్నాడు. దానికో ప్రత్యేక కారణం ఉంది. దేశం కోసం ధ్రువ్ జురెల్ మైదానంలో పోరాడుతుంటే తన తండ్రి నేమ్ సింగ్ జురెల్ సరిహద్దుల్లో పోరాడారు. నేమ్ సింగ్ ఆర్మీలో పనిచేసేవారు. ఆయన కార్గిల్ యుద్ధంలో పోరాడారు. సైనిక కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ధ్రువ్.. దానికి గుర్తుగా, అలాగే తన తండ్రికి అంకితంగా అర్ధశతకం అనంతరం ఇలా సెల్యూట్తో సంబరాలు చేశాడు. అయితే ధ్రువ్ జురెల్ ప్రయాణం అంత సాఫీగా సాగలేదు. తన తండ్రిని కష్టపడి ఒప్పించాడు. క్రికెట్ కెరీర్ కోసం తన తల్లి బంగారాన్ని అమ్మి ముందుకు సాగాడు. పట్టుదలతో పోరాడుతూ 2020 అండర్ 19 ప్రపంచకప్లో టీమిండియాకు ఎంపికయ్యాడు.అనంతరం గతేడాది ఐపీఎల్లో రాజస్థాన్ రాయల్స్ తరఫున బరిలోకి దిగిన ధ్రువ్ జురెల్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. ఇంపాక్ట్ ప్లేయర్గా బరిలోకి దిగి ఫినిషర్ పాత్రను సమర్థవంతంగా పోషించాడు.

# ఇంగ్లండ్‌కు అశ్విన్ గట్టిషాక్



రాంచీ వేదికగా జరుగుతున్న భారత్-ఇంగ్లండ్ నాలుగో టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. మ్యాచ్పై పట్టుబిగించాలని ఇరు జట్ల ఆటగాళ్లు గొప్పగా పోరాడుతున్నారు. 112 పరుగులకే అయిదు వికెట్లు కోల్పోయినా జో రూట్ (122★) సెంచరీతో ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్లో 353 పరుగులకు చేసింది. అనంతరం 177 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయిన టీమిండియాకు 307 పరుగులు సాధించింది. ధ్రువ్ జురెల్ (90) గొప్పపోరాటం సాధించాడు.
219/7 ఓవర్నైట్ స్కోరుతో ఇవాళ ఆటను ప్రారంభించిన టీమిండియా సాధికారికంగానే ఆడింది. కుల్దీప్ యాదవ్ (28; 131 బంతుల్లో)తో కలిసి ధ్రువ్ జురెల్ ఎనిమిదో వికెట్కు 76 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. కుల్దీప్ ఔటైన అనంతరం అరంగేట్ర ప్లేయర్ ఆకాశ్ దీప్ (9; 29 బంతుల్లో)తో కలిసి ధ్రువ్ స్కోరుబోర్డు ముందుకు నడిపించాడు. ఆకాశ్తో కలిసి తొమ్మిదో వికెట్కు 40 పరుగులు జోడించాడు.
ఆకాశ్ దీప్ వెనుదిరిగిన తర్వాత కూడా బౌండరీలతో హోరెత్తించాడు. ఫోర్లు, సిక్సర్లతో సెంచరీకి చేరువయ్యాడు. కానీ హర్ట్లీ వేసిన బంతిని అంచనా వేయడంలో విఫలమై బౌల్డయ్యాడు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ అయిదు వికెట్లు, టామ్ హర్ట్లీ మూడు, అండర్సన్ రెండు వికెట్లు తీశారు.
అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్కు అశ్విన్ గట్టిషాక్ ఇచ్చాడు. తెలివైన బంతులతో వరుసగా రెండు వికెట్లు సాధించాడు. డిఫెన్స్ ఆడతాడని ముందే గ్రహించి డకెట్ (15; 15 బంతుల్లో)కు లెగ్ స్టంప్ వైపు అశ్విన్ బౌలింగ్ చేశాడు. ఆ ఉచ్చులో చిక్కుకున్న డకెట్ డిఫెన్స్ ఆడి.. ఫార్వర్డ్ షార్ట్ లెగ్లో ఉన్న సర్ఫరాజ్ ఖాన్ చేతికి చిక్కాడు. తర్వాత బంతికే ఒలీ పోప్ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. దీంతో ఇంగ్లండ్ అయిదు ఓవర్లలోనే 19 పరుగులకు రెండు వికెట్లు కోల్పోయింది.
కాసేపటికే గత ఇన్నింగ్స్ సెంచరీ హీరో జో రూట్ (11; 34 బంతుల్లో) కూడా అశ్విన్ ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేశాడు. దీంతో ఇంగ్లండ్ కష్టాల్లో పడింది. ప్రస్తుతం 18 ఓవర్లకు ఇంగ్లండ్ 71 పరుగులు చేసి మూడు వికెట్లు కోల్పోయింది. జాక్ క్రాలే (40), జానీ బెయిర్స్టో (1) ఉన్నారు.

## భారత్‌కు మరో ధోనీ దొరికేశాడు



రాంచీ వేదికగా ఇంగ్లండ్తో జరుగుతున్న నాలుగో టెస్టులో టీమిండియా ఆధిపత్యం చెలాయిస్తుంది. గెలువు దిశగా అడుగులు వేస్తుంది. విజయానికి మరో 152 పరుగుల దూరంలో నిలిచింది. ఆదివారం ఆట ముగిసేసరికి టీమిండియా 8 ఓవర్లకు వికెట్ నష్టపోకుండా 40 పరుగులు చేసింది. క్రీజులో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ (24; 27 బంతుల్లో), యశస్వీ జైస్వాల్ (16; 21 బంతుల్లో) ఉన్నారు.అయితే శనివారం ఆటలో తొలి ఇన్నింగ్స్లో ఓ సందర్భంలో భారత్ స్కోరు 177/7 మాత్రమే. కానీ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ (90; 149 బంతుల్లో) అద్భుత పోరాటంతో టీమిండియా 307 పరుగులు చేసింది. కుల్దీప్ యాదవ్ (28; 131 బంతుల్లో)తో కలిసి అతడు ఎనిమిదో వికెట్కు 76 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆ తర్వాత అరంగేట్ర ప్లేయర్ ఆకాశ్ దీప్ (9; 29 బంతుల్లో)తో కలిసి తొమ్మిదో వికెట్కు 40 పరుగులు జోడించాడు. దూకుడుగా ఆడే క్రమంలో సెంచరీని చేజార్చుకున్నాడు. శతకాన్ని కోల్పోయినా ధ్రువ్ జురెల్ మాజీ క్రికెటర్ల నుంచి ప్రశంసలు అందుకుంటున్నాడు. కెరీర్లో నిలిచిపోయే ఇన్నింగ్స్ ఆడాడని కొనియాడుతున్నారు. దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్.. ధ్రువ్ జురెల్ను ధోనీ 2.0తో పోల్చాడు. టీమిండియాకు మరో మహేంద్ర సింగ్ ధోనీ తయారవుతున్నాడని గవాస్కర్ పేర్కొన్నాడు. కామెంటరీ బాక్స్లో ఉన్న గవాస్కర్ 'మైదానంలో ధ్రువ్ జురెల్ ఆట విధానం చూస్తుంటే.. అతడు మరో ధోనీ అవతాడని నాకు అనిపిస్తుంది' అని గవాస్కర్ పేర్కొన్నాడు.మరోవైపు మాజీ క్రికెటర్ వసీమ్ జాఫర్ ధ్రువ్ జురెల్ సెల్యూట్ సెలబ్రేషన్స్ ఫొటో పోస్ట్ చేసి ట్వీట్ చేశాడు. "ఇవాళ నువ్వు చేసిన ప్రదర్శన దేశమంతా సెల్యూట్ చేస్తోంది. వికెట్ కీపింగ్లోనూ, బ్యాటింగ్లోనూ అద్భుత ప్రదర్శన చేశావు. నువ్వు సాధించిన కీలక ఇన్నింగ్స్, కుల్దీప్తో నెలకొల్పిన భాగస్వామ్యం అద్వితీయం. గొప్ప ప్రదర్శన చేశావు" అని జాఫర్ ట్వీట్ చేశాడు.కాగా, ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్లో 53.5 ఓవర్లలో 145 పరుగులకే కుప్పకూలింది. రవిచంద్రన్ అశ్విన్ (5/51), కుల్దీప్ యాదవ్ (4/22) మాయాజాలానికి ఇంగ్లిష్ జట్టు విలవిలలాడింది. జాక్ క్రాలే (60; 91 బంతుల్లో) టాప్ స్కోరర్. బెన్ డకెట్ (15; 15 బంతుల్లో), ఒలీ పోప్ (0; 1 బాల్), జానీ బెయిర్స్టో (30; 42 బంతుల్లో), టామ్ హర్ట్లీ (7; 25 బంతుల్లో), రాబిన్సన్ (0, 3 బంతుల్లో), బెన్ ఫోక్స్ (17;76 బంతుల్లో), జో రూట్ (11), బెన్ స్టోక్స్ (4) పరుగులు చేశారు. తొలి ఇన్నింగ్స్లో ఇంగ్లండ్ 353 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

## మాక్స్‌వెల్ విధ్వంసం.. ఆస్ట్రేలియా విజయం



న్యూజిలాండ్ పర్యటనలో ఆస్ట్రేలియా వరుస విజయాలతో సత్తాచాటుతోంది. ఇప్పటికే టీ20 సిరీస్ను కైవసం చేసుకున్న ఆసీస్ ఆఖరి టీ20లోనూ గెలిచింది. డక్వర్త్ లూయిస్ పద్ధతిలో 27 పరుగుల తేడాతో నెగ్గింది. మూడు టీ20ల సిరీస్ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది.వర్షం కారణంగా మ్యాచ్ పూర్తిగా సాగలేదు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 10.4 ఓవర్ల పాటు మాత్రమే ఇన్నింగ్స్ ఆడింది. నాలుగు వికెట్లకు 118 పరుగులు చేసింది. ఆదిలోనే ఓపెనర్ స్టీవ్ స్మిత్ (4; 3 బంతుల్లో) ఔటయ్యాడు. మరో ఓపెనర్ ట్రేవిస్ హెడ్ (33; 30 బంతుల్లో)తో వన్డౌన్లో వచ్చిన మాథ్యూ షార్ట్ (27; 11 బంతుల్లో) స్కోరుబోర్డును ముందుకు నడిపించాడు. షార్ట్ దూకుడుగా ఆడటంతో పవర్ప్లేలో ఆస్ట్రేలియా 67 పరుగులు చేసింది. షార్ట్ ఔటైనా క్రీజులోకి మాక్స్వెల్ రావడంతో స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. మాక్సీ తొమ్మిది బంతుల్లోనే మూడు ఫోర్లు, ఒక సిక్సర్ బాదాడు. కానీ ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. జోస్ ఇంగ్లిష్ (14★; 8 బంతుల్లో), టిమ్ డేవిడ్ (8★; 3 బంతుల్లో) కుదురుకునే సమయానికి వరుణుడు ఎంట్రీ ఇచ్చాడు. కివీస్ బౌలర్లలో మిల్నే, బెన్ సీర్స్, శాంటర్న్, క్లార్క్సన్ తలో వికెట్ తీశారు.ఆటకు అంతరాయం కలగడంతో అంపైర్లు రెండో ఇన్నింగ్స్ను పది ఓవర్లకు కుదించారు. న్యూజిలాండ్కు పది ఓవర్లలో 126 పరుగుల లక్ష్యంగా నిర్దేశించారు. ఛేదనలో కివీస్ 10 ఓవర్లకు మూడు వికెట్లు కోల్పోయి 98 పరుగులే చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (40; 24 బంతుల్లో) పోరాడాడు. సహచరుల నుంచి సహకారం లభించకపోవడంతో ఫిలిప్స్ పోరాటం వృథాగా మారింది.ఫిన్ అలెన్ (13; 9 బంతుల్లో), విల్ యంగ్ (14; 7 బంతుల్లో), టిమ్ సీఫెర్ట్ (2; 5 బంతుల్లో), మార్క్ ఛాప్మన్ (17★; 15 బంతుల్లో) పరుగులు చేశారు. మాథ్యూ షార్ట్, స్పెన్సర్ జాన్సన్, ఆడమ్ జంపా తలో వికెట్ తీశారు.కాగా, న్యూజిలాండ్ పర్యటనలో ఆస్ట్రేలియా మూడు టీ20లతో పాటు రెండు టెస్టులు ఆడనుంది.

### పొలార్డ్ డబుల్ ఇస్మార్ట్

## ఒంటి చేతితో స్టన్నింగ్ క్యాచ్



పాకిస్థాన్ సూపర్ లీగ్లో కరాచీ కింగ్స్ తరఫున ఆడుతున్న ఆల్రౌండర్ కీరన్ పొలార్డ్ అదరగొడుతున్నాడు. శనివారం లాహోర్ ఖలందర్స్తో జరిగిన మ్యాచ్లో కరాచీ విజయంలో కీలకపాత్ర పోషించాడు. బౌండరీ లైన్లో స్టన్నింగ్ క్యాచ్తో పాటు మెరుపు అర్ధశతకం సాధించాడు. 33 బంతుల్లో 58 పరుగులు చేశాడు. ఒక బౌండరీతో పాటు అయిదు సిక్సర్లు బాదాడు.లాహోర్ ఖలందర్స్ ఇన్నింగ్స్లో మీర్ హంజా బౌలింగ్లో జహందాద్ ఖాన్ సిక్సర్కు ప్రయత్నించాడు. బౌండరీ లైన్లో ఉన్న పొలార్డ్ గాల్లోకి ఎగిరి బంతిని అందుకున్నాడు. కానీ బ్యాలెన్స్ను నియంత్రించుకోలేక బౌండరీ లైన్ను దాటాడు. ఈలోపు గ్రౌండ్లోకి బంతిని గాల్లోకి విసిరి, తిరిగి వచ్చి పొలార్డ్ క్యాచ్ను అందుకున్నాడు. ఈ వికెట్తో లాహోర్ ఒత్తిడిలోకి వెళ్లింది. తొలుత బ్యాటింగ్ చేసిన లాహోర్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లకు 175 పరుగులు చేసింది. ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ (72; 45 బంతుల్లో) టాప్ స్కోరర్. 54 పరుగులకే లాహోర్ మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో బ్యాటింగ్కు వచ్చిన జహందాద్తో కలిసి ఫర్హాన్ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. కానీ పొలార్డ్ కళ్లుచెదిరే క్యాచ్కు జహందాద్ ఔటయ్యాడు. ఆఖర్లో జార్జ్ లిండే (26; 13 బంతుల్లో)తో కలిసి ఫర్హాన్ దూకుడుగా ఆడాడు. అనంతరం ఛేదనలో ఖలందర్స్ ఆఖరి బంతికి విజయం సాధించింది. చివరి రెండు బంతులకు విజయానికి ఒక్క పరుగు అవసరమవ్వగా హసన్ అలీ (9; 5 బంతుల్లో) ఔటయ్యాడు. కానీ ఆఖరి బంతి మీర్ హంజా సింగిల్ తీసి జట్టును గెలిపించాడు.

# ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన టీమిండియా




రాంచీ వేదికగా ఇంగ్లండ్తో జరుగుతున్న నాలుగో టెస్టులో టీమిండియా ఆధిపత్యం చెలాయిస్తుంది. ఆల్రౌండ్ షోతో అదరగొట్టి మూడో రోజు ఆటలో భారత్ పైచేయి సాధించింది. ఆదివారం ఆట ముగిసేసరికి టీమిండియా 8 ఓవర్లకు వికెట్ నష్టపోకుండా 40 పరుగులు చేసింది. విజయానికి మరో 152 పరుగుల దూరంలో ఉంది. ప్రస్తుతం క్రీజులో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ (24; 27 బంతుల్లో), యశస్వీ జైస్వాల్ (16; 21 బంతుల్లో) ఉన్నారు.192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత ఓపెనర్లు సాధికారికంగా బ్యాటింగ్ చేశారు. స్వేచ్ఛగా బౌండరీలు సాధిస్తూ స్కోరుబోర్డు ముందుకు నడిపించారు. రోహిత్ నాలుగు ఫోర్లు, జైస్వాల్ ఓ బౌండరీ బాదాడు. ఈ క్రమంలో రోహిత్ టెస్టుల్లో 4వేల పరుగుల మార్కును అందుకున్నాడు. మరోవైపు వికెట్ కోసం స్టోక్స్ వేసిన వ్యూహాలు ఫలించలేదు. వాటిని ఛేదించిన రోహిత్ అమితానందంతో మూడో రోజు ఆటను ముగించి మైదానాన్ని వీడాడు.
అంతకుముందు ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్లో 53.5 ఓవర్లలో 145 పరుగులకే కుప్పకూలింది. రవిచంద్రన్ అశ్విన్ (5/51), కుల్దీప్ యాదవ్ (4/22) మాయాజాలానికి ఇంగ్లిష్ జట్టు విలవిలలాడింది. జాక్ క్రాలే (60; 91 బంతుల్లో) టాప్ స్కోరర్. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే ఇంగ్లండ్ను అశ్విన్ దెబ్బకొట్టాడు. వరుస బంతుల్లో వరుస బంతుల్లో బెన్ డకెట్ (15; 15 బంతుల్లో), ఒలీ పోప్ (0; 1 బాల్)ను ఔట్ చేశాడు. కాసేపటికే ప్రమాదకర బ్యాటర్ జో రూట్ (11; 34 బంతుల్లో)ను అశ్విన్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. కుల్దీప్ యాదవ్ కూడా చెలరేగడంతో టీ విరామానికి ఇంగ్లండ్ 120/5తో నిలిచింది. అయితే ఆఖరి సెషన్ను జడేజా వికెట్తో ప్రారంభించాడు. కుదుకుకున్న జానీ బెయిర్స్టో (30; 42 బంతుల్లో)ను ఔట్ చేశాడు. ఆ తర్వాత కుల్దీప్ ఒకే ఓవర్లో టామ్ హర్ట్లీ (7; 25 బంతుల్లో), రాబిన్సన్ (0, 3 బంతుల్లో) ఔట్ చేశాడు. అనంతరం ఫోక్స్ (17;76 బంతుల్లో) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడాడు. ఈ దశలో కెప్టెన్ రోహిత్..అశ్విన్కు బంతి అందించడంతో ఇంగ్లండ్ 145 పరుగులకు ఆలౌటైంది. జో రూట్ (11), బెన్ స్టోక్స్ (4) పరుగులు చేశారు. కాగా, 219/7 ఓవర్నైట్ స్కోరుతో ఇవాళ ఆటను ప్రారంభించిన టీమిండియా 103.2 ఓవర్లకు 307 పరుగులకు ఆలౌటైంది. ఇంగ్లండ్ కంటే 46 పరుగుల వెనుకంజతో తొలి ఇన్నింగ్స్ ముగించింది. అయితే వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ (90; 149) గొప్పగా పోరాడాడు. కుల్దీప్ యాదవ్ (28; 131 బంతుల్లో)తో కలిసి ఎనిమిదో వికెట్కు 76 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఆ తర్వాత అరంగేట్ర ప్లేయర్ ఆకాశ్ దీప్ (9; 29 బంతుల్లో)తో కలిసి తొమ్మిదో వికెట్కు 40 పరుగులు జోడించాడు. టీమిండియా బ్యాటర్లలో యశస్వీ జైస్వాల్ (73), రోహిత్ శర్మ (2), శుభ్మన్ గిల్ (38), రజత్ పటిదార్ (17), రవీంద్ర జడేజా (12), సర్ఫరాజ్ ఖాన్ (14), అశ్విన్ (1) పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ అయిదు వికెట్లు, టామ్ హర్ట్లీ మూడు, అండర్సన్ రెండు వికెట్లు తీశారు.

## సర్ఫరాజ్.. హీరో అవ్వాలనుకుంటున్నావా?



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచాడు. మైదానంలో జట్టును గొప్పగా నడిపించే రోహిత్.. ఆటగాళ్లతో చాలా ఫ్రెండ్లీగా ఉంటాడు. కొన్ని సందర్భాల్లో అసభ్య పదాలతో దూషిస్తాడు, మరికొన్నిసార్లు మెచ్చుకుంటాడు. అయితే తాజాగా సర్ఫరాజ్ ఖాన్ను ఉద్దేశించి రోహిత్ చేసిన వ్యాఖ్యలు వైరల్గా మారాయి.రాంచీ వేదికగా ఇంగ్లండ్తో జరుగుతున్న నాలుగో టెస్టులో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్లో 47వ ఓవర్ను కుల్దీప్ బౌలింగ్ చేశాడు. అయితే ఓవర్ మధ్యలో రోహిత్ ఫీల్డింగ్ మార్పులు చేశాడు. సర్ఫరాజ్ను ఫార్వర్డ్ షార్ట్ లెగ్ పొజిషనల్లో ఉండమని సూచించాడు. అది బ్యాటర్కు చాలా దగ్గరగా ఉంటుంది. ఫీల్డర్లకు అది కాస్త ప్రమాదకరమైన ఫీల్డింగ్ స్థానం. అయితే సర్ఫరాజ్ హెల్మెట్ లేకుండానే ఆ స్థానంలో ఫీల్డింగ్ చేయడానికి సిద్ధమయ్యాడు. దీంతో సర్ఫరాజ్పై కెప్టెన్ రోహిత్ సీరియస్ అయ్యాడు. 'నువ్వు ఏమైనా హీరో అవ్వాలనుకుంటున్నవా' అని సర్ఫరాజ్ను మందలించాడు. డగౌట్ నుంచి కేఎస్ భరత్ హెల్మెట్ తీసుకుని రావడంతో.. సర్ఫరాజ్ హెల్మెట్ ధరించి ఫీల్డింగ్ కొనసాగించాడు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్గా మారింది. ప్లేయర్లపై కేరింగ్ను రోహిత్ ఇలా ఇండైరెక్ట్గా చూపిస్తాడని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# సినిమాల్లో కులం కంపు

ఏ కులమూ నీదంటే గోకులము నవ్వింది.. మాధవుడు, మానవుడు నాకులేలెమ్మంది.. ఓ మహాకవి రాసిన అద్భుత వ్యాక్యం ఇది. ఏ కులం నీదని అడిగితే గోకులము నవ్వింది.. దీనిలో నిగూఢార్ధం కూడా ఉంది. గోకులం అంటే కృాఎష్ణుని ఊరు మాత్రమే కాదు గో అంటే ఆవు (పశువు) కులం నవ్వింది.. అంటే కులం అడిగితే పశుకులం కూడా నవ్వి.. దేవుడు, మానవుడు (మనిషి) మా కులమే అని అర్థం. ఇప్పుడు ఇదంతా ఎందుకంటే సినిమాల్లో కులాల ప్రస్తావన కీలకమవుతుంది. కులాల చుట్టే కథను నడిపిస్తున్నారు. సినిమాల్లో కులాల కథలు ఇప్పడేమీ మొదలు కాలేదు. బ్లాక్ అండ్ వైట్ తెరపైనే నుంచి ఉన్నాయి. 1938లో 'మాల పిల్ల' సినిమాకు గూడవల్లి రామబ్రహ్మం దర్శకత్వం వహించారు, ఈ చిత్రం నీటి వినియోగం మరియు ఆలయ ప్రవేశంపై బ్రాహ్మణులు మరియు దళితుల మధ్య గ్రామంలో ఉద్రిక్తతలతో వ్యవహరిస్తుంది. అయితే, తర్వాత ప్రధాన పాత్రధారుల మధ్య సంబంధం, ఒక మాల స్త్రీ మరియు ఒక బ్రాహ్మణ వురుషుడు ఇద్దరూ కలిసి పారిపోయారు, ఇది వర్గాల మధ్య ఉద్రిక్తతను సృష్టిస్తుంది. అయితే, చివరికి, దళితులు ప్రధాన వూజారి భార్యను అగ్ని ప్రమాదం నుండి రక్షించడంతో శాంతి భావం ఏర్పడుతుంది. దీని తరువాత ప్రధాన వూజారి తన హృదయాన్ని మార్చుకున్నాడు మరియు మాల (షెడ్యూల్డ్ కులం) మహిళతో తన కొడుకు వివాహాన్ని ఆమోదించాడు మరియు వారి గ్రామ దేవాలయంలోకి దళితుల ప్రవేశంతో చిత్రం ముగుస్తుంది.



ఆ తర్వాత వచ్చిన సినిమా సప్తపది. సమాజంలో కట్టుబాట్లు, ఛాంధస భావాలు బలంగా ఉన్న ఆరోజుల్లోనే కళాతపస్వి కె.విశ్వనాథ్ తెగించి తీసిన కళాఖండం సప్తపది. ఈ సినిమా ద్వారా సమాజంలో ఉన్న అసమానతల్ని ఎత్తిచూపారు విశ్వనాథ్. కేవలం కులాల ప్రస్తావన మాత్రమే కాకుండా అప్పటికే పెళ్లయిన యువతికి మరో పెళ్లి చేయాలనే హేతువాద ఆలోచన కూడా ఈ సినిమాలో ఉంది. ఇది 51ఏళ్ల నాటి సినిమా అంటే ఇప్పటికీ నమ్మలేరు ప్రజలు. ఇప్పుడున్న జనరేషన్లో సామాజీక అంశంతో వస్తున్న సినిమాలు ఎంతగానో వ్యతిరేకత మూటగట్టుకుంటుండగా.. ఈ కథను ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా విశ్వనాథ్ నడిపిన తీరు అద్భుతమే.

## కథ లేని కథ

మన దగ్గర కథలు లేవు అని గట్టిగా ఆలోచిస్తే.. నవలలు కథలు అవుతాయి.. ఆ తరహా కథలే సినిమాలకు మూలం అవుతాయి. కానీ ఇక్కడి సినిమాకు రాజ్య హింస నేపథ్యం తొణికిసలాడుతున్నది. దళితుల సమస్యలన్నీ రాజ్య హింస నుంచి వచ్చాయి.. కొన్ని కులాల తప్పిదాల కారణంగా వచ్చిన వెనుకబాటు నుంచి వచ్చాయి. అగ్ర వర్ణాలు తాము దిద్దుకోలేని తప్పులు చేయడం వలనే వచ్చాయి. కానీ, కొన్ని సినిమాలను వూర్తిగా సామాజిక అంతరాలు కాకుండా పేద ధనిక అనే ఆర్థిక అంతరాలతో కూడా తెరకెక్కిస్తున్నారు.

నిజానికి, కుల వివక్షపై సినిమాలు తీస్తున్న దర్శకులు నేటి సమాజంలోని వివక్షను చూపించకుండా దశాబ్దాల కిందటి కాలం ఎందుకు ఎంచుకుంటున్నారు? ఉదాహరణగా కర్ణన్, అసురన్, పలాస, ఉప్పెన. కాంటెంపరరీ వివక్ష కథలే, ఇందులో ఒక వర్గాన్ని చెప్పకుండానే.. చూపించకుండానే చిన్నగా చూపిస్తున్నారు. అంతేకాదు.. 'దొరసాని' అనేది 2019 తెలుగు రొమాంటిక్ డ్రామా చిత్రం. కేవీఆర్మహేంద్ర నుంచి వచ్చిన ఈ సినిమాలో దొర రాజా రెడ్డి కుమార్తె దొరసాని దేవకి కథను చెబుతుంది, అతను తక్కువ కులానికి చెందిన పెయింటర్ కొడుకు రాజుతో ప్రేమలో పడతాడు. చివరకు కులాన్ని ఒప్పుకోలేక ఇద్దరినీ కాల్చేస్తారు. ఇక, 2017లో వచ్చిన అర్జున్ రెడ్డి కూడా ఒక విధంగా కులాల మధ్య అంతరాలనే చూపిస్తుంది.

నిజానికి, ఇప్పుడు రాజకీయ పార్టీలు కుల ఆధారిత ఓటు బ్యాంకు రాజకీయాలలో మునిగి తేలుతున్నందున భారతదేశ రాజకీయాలలో పెద్ద వివాదంగా మారింది. కానీ, భారతీయ సినిమాలో అనేక



సినిమాలు సంస్కరణవాద సూత్రాలతో వచ్చాయి. అయితే, కుల ఆధారిత పేర్లతో రూపొందించబడిన కొన్ని భారతీయ తెలుగు చలనచిత్రాలు కులాలను కించపర్చే విధంగానే ఉంటున్నాయి.

తాజాగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందిని చిత్రం 'పెద్ద కావు', ఈ పేరు చూస్తేనే సగం సినిమా అర్థమవుతుంది.

ఇక, సాయి పల్లవి మరియు నాగ చైతన్య నటించిన శేఖర్ కమ్ముల లవ్ స్టోరీ , బాక్సాఫీస్ వద్ద ఆకట్టుకున్నా.. ఇది కుల మరియు లింగ వివక్ష యొక్క సామాజిక సమస్యల చుట్టూ తిరిగే తెలుగు చిత్రం. ఈ చిత్రంలో నాగ చైతన్య దళిత క్రిస్టియన్ అయిన రేవంత్ పాత్రలో, సాయి పల్లవి అగ్ర కులానికి చెందిన మౌనిక పాత్రలో నటించారు. సానుభూతి, ఆదరించే వర్ణనలతో విసిగిపోయిన దళితులు.. అలాగే తెరపై కుల హింసకు సంబంధించిన దోపిడీ చిత్రణలు ఆవిష్కరించారు.

ఇలాగే రంగస్థలం (2018), ఉప్పెన (2021)లో దళితుడు కథానాయకుడిగా నటించిన చిత్రాలు వచ్చాయి. సినిమా నిర్మాతలు ప్రేక్షకుల నుండి సానుభూతిని రేకెత్తించడానికి ఇటువంటి ప్రయోగాలు చేస్తున్నారు. దళిత పాత్రలను స్పష్టంగా చూపిస్తూనే ఉంటారు. అంతేకాదు.. ఉప్పెనలో వైష్ణవ్ తేజ్ దళిత వ్యక్తిగా నత్తిగా నటించాడు. రంగస్థలంలో రామ్ చరణ్ తేజ వినికిడి లోపం ఉన్న దళిత వ్యక్తిగా నటించాడు. ఇక, 2020లో వచ్చిన కలర్ ఫోటోలో కూడా ఒక దళిత హీరో కూడా తన స్కిన్ టోన్ కోసం ఎగతాళి చేయబడినట్లు చూపించారు. ఇలా దొరసాని, ఎవరికి చెప్పొద్దు, అర్జున్ రెడ్డి, రుదవీణ, సప్తపది, సీతకోక చిలుక, ఉప్పెన, కంచె వంటి కులాంతర సంబంధాలను చిత్రీకరించిన సినిమాలో ఇవన్నీ.





## సినిమాను నిషేధించాలని...!

1938లో లవ్ స్టోరీగా విడుదలైన మాల పిల్ల సినిమాను నిషేధించేందుకు కొంతమంది పెద్ద వివాదమే చేశారు. కాకినాడ, విజయవాడలోని సంప్రదాయవాద బ్రాహ్మణులు దీనిని నిషేధించాలని పెద్ద వివాదాన్ని సృాఎష్టించారు. కాంగ్రెస్ అనుకూల రాజకీయ ప్రచారం, గాంధీయిజం మరియు కుల వ్యతిరేక చిహ్నమైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను చూపించక చూపించినట్టే అని విమర్శించినప్పటికీ మాల పిల్ల చిత్రం అప్పుడే ఆకట్టుకున్నది.

ఇక, దర్శకుడు తేజ 2003లో తీసిన జయం చిత్రంలో కథనాయకుల సంబం ధానికి కులం అడ్డుగా ఉన్నప్పటికీ, అది ధనిక అమ్మాయి మరియు పేద అబ్బాయి అనే వర్గ సమస్యగా చూపించారు. కానీ, ఇందులో సదా అగ్రవర్ణ నేపథ్యం నుంచి వచ్చిన మహిళగా కనిపిస్తే, నితిన్ నిరుపేద కుర్రాడిగా చూపించారు. ఇలా ఇటీవల వచ్చిన కేరాఫ్ కంచరపాలెం (2018), దొరసాని (2019), కలర్ ఫోటో (2020), ఉప్పెన (2021) మరియు లవ్ స్టోరీ (2021) వంటి వాటిలో కొన్ని సమస్యాత్మక రాజకీయాలు ఉన్నప్పటికీ సినిమాలు మాత్రం కులం గురించి మాట్లాడాయి. ఉప్పెనలో రాయణం (విజయ్ సేతుపతి పోషించిన పాత్ర) తన కూతురితో లైంగిక సంబంధం పెట్టుకున్నందుకు వైష్ణవ్ తేజ్ పోషించిన వురుషుడి జననాంగాలను తొలిగించాడు. కానీ, హీరో అతన్ని క్షమించాడు. దొరసానిలో అగ్రవర్ణానికి చెందిన కథానాయికను దేవదూతగా చూపించి, ఆమె తనపై పడిపోతున్నందుకు హీరో కృాఎతజ్ఞతను చూపించారు.



## కారంచేడు ఘటన గుర్తుందా

దళితుల ఊచకోతకు నిదర్శనం కారంచేడు ఘటన. కారంచేడు సంఘటన తరువాత నటుడు వెంకటేష్ తీసిన సినిమా జయం మనదేరా (2000) విడుదలైంది. ఈ చిత్రంలో దళితులపై కుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా స్పష్టంగా తీశారు.

## కులాధిపత్య పేర్లు కూడా

ఇండస్ట్రీలో విచిత్రమేమిటంటే కులం గురించి మాట్లాడేందుకు ఇష్టపడని ఇండస్ట్రీ.. కుల ఆధిపత్యాన్ని చూపిస్తూనే.. కుల ఆధిపత్యం గురించి, అది కూడా టైటిల్స్ లో కులం పేర్లతో ఎన్నో సినిమాలు చేసింది. ఇలాంటి సినిమాల్లో 1982లో విడుదలైన జస్టిస్ చౌదరి. బహుశా టైటిల్లో కులం పేరు ఉన్న మొదటి సినిమా. ఈ చిత్రం కుటుంబ కథా చిత్రం అయినప్పటికీ, ఇది ఒక వ్యక్తికి సంబంధించినది కాదు, కమ్మలు దీనిని కుల చిత్రంగా భావించారు. ఇటీవల తీసిన అర్జున్ రెడ్డిలో కూడా హీరో తన కులం పేరును బయటపెట్టి వ్యంగ్యంగా కులాంతర ప్రేమపై ప్రసంగాలు చేస్తాడు. నిజానికి, అనేక పౌరాణిక మరియు భక్తి వినోదాలలో బ్రాహ్మణ కులాల ప్రస్తావనలను చూపించారు. అక్కినేని నాగేశ్వర్రావు, నాగార్జునల భక్తిరస చిత్రాలు, మరియు కే విశ్వనాథ్ సినిమాలు కూడా బ్రాహ్మణ సమాజం మరియు వారి సంస్కృాఎతి నేపథ్యంలోనే చూపించబడ్డాయి. అయితే, కొన్ని సినిమాలు కుల వ్యవస్థ మరియు నిర్దిష్ట కులాల ఆధిపత్యాన్ని ప్రశ్నించాయి. 'సీతకోక చిలుక', 'సప్తపది', 'దేవాలయం' వంటి సినిమాలే ఉదాహరణ. 'గుండమ్మ కథ'లో సూర్యకాంతం 'మేము కావులం' అన్నప్పుడు 'మేము పెద కావులం' అని ఎన్టీఆర్ బదులిస్తే 'మిస్సమ్మ'లోనూ అదే కుల ప్రస్తావన కనిపించింది. 'జస్టిస్ చౌదరి', 'రాయలసీమ రామన్న చౌదరి', 'నరసింహా నాయుడు' తదితర సినిమాల్లో కమ్మ కులానికి సంబంధించిన ప్రస్తావనలు సినిమా టైటిల్స్ ద్వారా గానీ, సినిమాల్లోని కీలక పాత్రధారుల ఇంటిపేర్ల ద్వారా గానీ ఉన్నాయి. 'ఇంద్ర', 'సమరసింహారెడ్డి', 'ఆది' వంటి చిత్రాలలో రెడ్డి సామాజికవర్గానికి సంబంధించిన ప్రస్తావనలు తీసుకువచ్చారు. శ్రీ కృాఎష్ణ భగవానుడి జీవితానికి సంబంధించిన చాలా సినిమాల్లో 'యాదవ' కులాల ప్రస్తావనలు ఉన్నాయి. 'స్వయంకృాఎషి'లో చిరంజీవిని మాదిగ సామాజికవర్గానికి చెందిన చెప్పులు కుట్టేవాడిగా చూపించారు.

## స్వేచ్ఛ హద్దు దాటకూడదు మిత్రమా

కానీ, చివరకు చెప్పేదేమిటంటే.. సినిమాల్లో వివిధ కులాల నేపథ్యాలను, ఆధిపత్యాలను, కించపర్చడం, చంపడం వంటి వివాదాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. వాటిని చూపించారు కూడా. ఇలా కులాల చిచ్చు, కుల, మతాల లొల్లిని చూపించేందుకు చిత్ర దర్శకులు, నిర్మాతలకు వారి స్వంత స్వేచ్ఛ ఉంటుంది. అయితే, ఈ స్వేచ్ఛతో ఎవరూ బాధపడకుండా చూసుకోవాలి. కానీ, ఇప్పుడు ఏదో ఒక కులం మాత్రం బాధపడుతుందని గుర్తించాలి.



# ముత్యంలా ప్రగ్యా

కంచె సినిమా తో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కి జోడీగా నటించిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. ఈ అమ్మడు తెలుగులో నటించిన సినిమాలు కొన్నే అయినా కూడా మంచి గుర్తింపు దక్కించుకుంది. సోషల్ మీడియాలో అందాల ఫోటో షూట్స్‌ను షేర్ చేయడం ద్వారా మంచి ఫాలోయింగ్ ను సొంతం చేసుకుంది. ప్రగ్యా జైస్వాల్ స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకోలేక పోయింది. అయినా కూడా ఆ స్థాయిలోనే నెట్టింట ఎప్పటికప్పుడు వైరల్ అవుతూనే ఉంది. తాజాగా మరోసారి సోషల్ మీడియాలో ఈ అమ్మడు అందాల ఫోటోలను షేర్ చేసి ఆకట్టుకుంది. ముత్యాలను అల్లినట్టు ఈ అమ్మడి డ్రెస్ ఉంది. క్లీవేజ్ షో తో పాటు నడుము అందం చూపిస్తూ ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. బాడీ గోల్డెన్ కలర్‌కు తగ్గట్లుగా డ్రెస్ కూడా ఆకట్టుకునే విధంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నడుము నాభి అందాలతో ప్రతి సారి కూడా కవ్విస్తూ ఉండే ఈ అమ్మడు మళ్లీ ఈ ఫోటోలో కూడా నడుము అందం తో చూవు తిప్పుకోనివ్వడం లేదు. ప్రగ్యా ఇంత అందంగా ఉన్నా కూడా అదృష్టం కలిసి రాకపోవడంతో పాపం ఇండస్ట్రీలో ఎక్కువ ఆఫర్లు రాలేదు. ముందు ముందు అయినా ఈ అమ్మడు సినిమాలతో బిజీ అవ్వాలని ఫ్యాన్స్ మరియు ప్రేక్షకులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు పెద్దగా లేవు. అయితే వెబ్ సిరీస్‌లో ఈ అమ్మడికి ఆఫర్లు వస్తున్నట్లుగా సమాచారం అందుతోంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.